## "సేవలతోపాటు ఒకరికొకరు సహయోగులుగా అయ్యి తీవ్ర పురుషార్థపు అలను వ్యాప్తి చెయ్యండి, మన్‌జీతులుగా అయ్యి ఆత్మలకు మనసా సేవను చెయ్యండి"

ఈరోజు విశేషంగా స్నేహ దివసము. నలువైపుల ఉన్న పిల్లలు స్నేహ స్వరూపంతో మిలనము జరుపుకుంటున్నారు. మీరందరూ కూడా స్నేహ స్వరూపంలో మగ్నమై ఉన్నారు. ఈరోజు అమృతవేళనుండి నలువైపుల ఉన్న పిల్లలు అమృతవేళ కన్నా ముందే స్నేహరూపంలో హృదయ ముత్యాల మాలలను తీసుకుని చేరుకున్నారు. అనేక ప్రకారాల భిన్న భిన్న మనో భావాలను బాబా ఎదుట వర్ణిస్తూ ఉన్నారు. పిల్లల స్నేహము ఎంత ప్రియమైనదో మీకు తెలుసు కదా. భిన్న భిన్న భాషలలో, భిన్న భిన్న భావాలతో బాప్‌దాదా ఎదుట తమ మనసులోని మాటలను చెప్తున్నారు. నయనాలతో, నోటితో తమ భావాలను స్పష్టం చేస్తున్నారు. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల స్నేహ భావాలను చూసి అందరి స్నేహములో మునిగిపోయారు మరియు మనస్ఫూర్తిగా వాహ్ పిల్లలూ! వాహ్ అని కూడా అంటున్నారు. అలాగే పిల్లల నోటి నుండి వాహ్ బాబా వాహ్! అన్న పాట వినబడుతూ ఉంది. బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ చూస్తూ పిల్లల ప్రేమలో లీనమై ఉన్నారు మరియు పిల్లలు బాబా ప్రేమలో లీనమై ఉన్నారు.

బాబా తన పిల్లలను బాలక్ సో మాలికులుగా తయారుచేసే దృష్టితో చూస్తున్న రోజు ఇది. పిల్లలకు రాజ్య తిలకాన్ని దిద్దే రోజు ఇది. ఈరోజు బాప్‌దాదా స్వయంగా ఫరిశ్తా రూపంలో ఉండి పిల్లలను విశ్వ సేవకు నిమిత్తం చేసిన రోజు. స్వయం వెన్నుముకగా అయ్యి, పిల్లలను విశ్వమనే స్టేజ్‌పై ప్రత్యక్షం చేసారు. బాప్‌దాదా ఇప్పుడు పిల్లల సేవను చూసి, ఏ బాధ్యతనైతే ఇచ్చారో దాని రిజల్టును చూసి పిల్లలపై చాలా చాలా సంతోషంగా ఉన్నారు మరియు హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నారు. అభినందనలు, అభినందనలు.

బాప్‌దాదా ఏమి చూసారంటే ఇప్పటివరకు కూడా బాబా ద్వారా ఇవ్వబడిన విశ్వ సేవాధారి అన్న వరదానాన్ని పిల్లలు ప్రతి ఒక్కరూ అతి స్నేహంతో మరియు మనస్ఫూర్తిగా పూర్తి చేసారు మరియు చేస్తున్నారు. రిజల్టును కూడా బాప్‌దాదా చూసారు, పిల్లలందరి మనసులో "నా బాబా" అన్న తపన ఉంది మరియు బాబా హృదయంలో కూడా "వాహ్! నా పిల్లలు" అని పిల్లలపై స్నేహము ఉంది. ఇప్పుడు అతి త్వరగా నలువైపులా బాబాను ప్రత్యక్షం చెయ్యవలసిందే అని వర్తమాన సమయంలో మెజారిటీ చిన్న-పెద్ద సెంటరు నివాసులు, పిల్లలు అందరిలో ఉత్సాహం ఉంది. కావున బాప్‌దాదా స్నేహ దివసమైన ఈరోజున నలువైపుల ఉన్న దేశవిదేశాలలోని పిల్లలందరికీ తమ దృష్టితో, మనసుతో స్నేహము మరియు సేవకు రిటర్నుగా హృదయపూర్వక స్నేహమును, ప్రియస్మృతులను పదమారెట్లను ఇస్తున్నారు.

ఇప్పుడు సమయానుసారంగా బాబాను ప్రత్యక్షం చెయ్యాలన్న ఉత్సాహం ఏదైతే ఉందో అది నెమ్మది నెమ్మదిగా ఇతర ఆత్మలలో కూడా రావడం ప్రారంభమయింది. బ్రహ్మకుమారీలు ఏదో పొందారు అని భావిస్తున్నారు. వారి భావనలో పరివర్తన వచ్చింది. "ఏమో, ఏమి చేస్తున్నారో" అనే భావన నుండి "మంచి కార్యమును చేస్తున్నారు, మేము చెయ్యలేనిది వీరు తమ సంగఠనలో ఉంటూ సఫలతను పొంది చూపించారు" అని అనుకునేంత పరివర్తన వచ్చింది. అందుకే బాప్‌దాదా ఈరోజు ఎదురుగా కూర్చుని ఉన్న పిల్లలకు, నలువైపులనుండి వింటున్న, చూస్తున్న పిల్లలందరికీ విశేషంగా హృదయపూర్వక స్నేహము మరియు హృదయపూర్వక ప్రేమను అందిస్తున్నారు. ఇప్పుడిక ఏమి చెయ్యాలి? సేవ కోసం అభినందనలనైతే బాప్‌దాదా ఇచ్చేసారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారంటే పిల్లలు ప్రతి ఒక్కరూ, 'ఇప్పుడు బాబా సమానంగా ఫరిశ్తాగా అవ్వవలసిందే' అన్న ఉల్లాస-ఉత్సాహాలను ఉంచి, దృఢ నిశ్చయము, తీవ్ర పురుషార్థము చెయ్యవలసిందే ఎందుకంటే ఇప్పుడు అందరూ బాబాతోపాటు రిటర్న్ జర్నీ (తిరుగు ప్రయాణం) చెయ్యవలసిందే. ఫరిశ్తా సమానంగా అవ్వవలసిందే ఎందుకంటే కలిసి వస్తాము, కలిసి రాజ్యం చేస్తాము అని మీరందరూ ప్రతిజ్ఞ చేసారు కదా. మరి బ్రహ్మబాబా కూడా ఫరిశ్తాగా అయ్యారు, మరి కలిసి ఎలా వెళ్తారు? బ్రహ్మబాబా అయితే జీవిస్తూనే ఫరిశ్తా స్వరూపాన్ని చూపించారు. ఎంత బాధ్యత ఉండింది! అందరినీ యోగ్యులుగా చెయ్యవలసిందే కానీ ఇంతటి బాధ్యత ఉన్నప్పటికీ ఎంత అతీతంగా మరియు ప్రియంగా ఉండేవారో మీరందరూ చూసారు. సదా నిశ్చింత చక్రవర్తిగా ఉన్నారు, చింత కాదు, నిశ్చింత చక్రవర్తి. అలాగే పిల్లలైన మీరు కూడా ఇప్పుడు బాబా సమానంగా నిశ్చింత చక్రవర్తిగా, ఫరిశ్తాగా అవ్వవలసిందే. అవ్వవలసిందే అన్న దృఢ సంకల్పం ఉందా లేక అవుతాములే అని అనుకుంటున్నారా!

ఇప్పుడు బాప్‌దాదా ఏమి చూసారంటే సమయానుసారంగా ఎంతైతే సేవపై ఉల్లాస ఉత్సాహాలు ప్రాక్టికల్‌గా ఉన్నాయో అంతే ఉత్సాహము తీవ్ర పురుషార్థీలుగా అవ్వడంలో మరియు తయారు చెయ్యడంలో, సంపన్నంగా అవ్వడంలో మరియు తయారుచెయ్యడంలో ఉండాలి. వాయుమండలంలో కూడా ఉల్లాస-ఉత్సాహాలను నింపాలి. ఒకరికొకరు సహయోగులుగా అయ్యి ఇప్పుడు వాయుమండలంలో తీవ్ర పురుషార్థపు అలను వ్యాప్తి చెయ్యండి. ఎలా అయితే ఒకరికొకరు పరస్పరంలో సేవా ఉత్సాహాన్ని వాయుమండలంలో వ్యాప్తి చేసారో అలాగే ఇప్పుడు తీవ్ర పురుషార్థపు అల వాయుమండలంలో వ్యాప్తి చెయ్యాలి అని బాప్‌దాదా ఇప్పుడు పిల్లలపై శుభ ఆశను పెట్టుకున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఇప్పటికీ పురుషార్థము ఉంది, కానీ తీవ్ర పురుషార్థము

చెయ్యాలి. బాప్‌దాదా ఆశ ఏమిటంటే ఇప్పుడు పిల్లలు ప్రతి ఒక్కరిలో, పిల్లలందరూ బాప్‌దాదా ఆశా సితారలు కదా! కదా? మేము బాబా ఆశల సితారలుగా అయ్యి ఉల్లాస ఉత్సాహాలను వాయుమండలంలో వ్యాప్తి చేస్తాము అని భావించేవారు చేతులెత్తండి. అచ్ఛా. చేతులైతే చాలా బాగా ఎత్తుతారు. బాప్‌దాదా చేతులను చూసి సంతోషిస్తారు. మెజారిటీ చేతులెత్తారు. వెనుకవారిది కనిపించలేదు కానీ ముందువారిది కనిపించింది. వెనుకవారు ఇప్పుడు ఎత్తుతున్నారు. అభినందనలు, అభినందనలు. అచ్ఛా. బాప్‌దాదా ఏమి చూసారంటే విశేషంగా మనసులో ఏదైనా విషయంపై ఉల్లాస-ఉత్సాహాలు ఉంటే ఆ కార్యము మంచిగా సాకారమవుతుంది. కావున బాప్‌దాదా ఈసారి ఈ స్నేహ దివసమున ఈ హోమ్‌వర్కును ఇస్తున్నారు - పిల్లలు ప్రతి ఒక్కరూ మనసు కారణంగా వ్యర్థంగా పోతున్న సంకల్పము మరియు సమయమును సమాప్తం చెయ్యండి. ఒకవేళ ఎప్పుడైనా వ్యర్థ సంకల్పం వస్తే అందులో ఎంత సమయం వృథా అవుతుందో అందరికీ అనుభవం ఉంది. శక్తి కూడా చాలా వృథా అవుతుంది. కావున బాప్‌దాదా ఏ హోమ్‌వర్కును ఇవ్వాలనుకుంటున్నారంటే ఈ రెండు నెలలు పిల్లలు ప్రతి ఒక్కరూ మనసులోని వ్యర్థ సంకల్పము మరియు వ్యర్థ సమయమును సమాప్తం చెయ్యాలి. ఇందుకోసం స్వయం కోసం ఒక విధిని తయారుచేసుకోండి. ఈ రెండు నెలలు ప్రతి ఒక్కరూ తమ చార్టును పెట్టుకోండి. వ్యర్థ సమయము, వ్యర్థ సంకల్పాలను ఎంత కంట్రోల్ చేసాను? ఎందుకంటే ఇప్పుడు సమయానుసారంగా మీరందరూ మీ మనసాశక్తితో ఆత్మలకు మనసాసేవను చేసే సమయమిది. ఇందుకోసం సదా మనసుపై అటెన్షన్‌ను ఉంచడం అవసరము. మన్‌జీత్ జగత్‌జీత్ అని కూడా చెప్పబడి ఉంది. కనుక మన్మనాభవ అనే వాయుమండలంలో మనసులోని వ్యర్థాన్ని సమాప్తం చెయ్యండి. చెయ్యగలరా? చేస్తారా? వారు చేతులెత్తండి. బాప్‌దాదా బహుమతిని ఇస్తారు. మీ రిజల్టును మీరే చూసుకోండి. మనసు సంతోషంగా ఉంటే మనసులోని సంతోషాన్ని పంచగలరు. ఈ పురుషార్థంలో అందరూ మొదటి నంబరును తీసుకోండి. ఇందులో అటెన్షన్‌ను ఉంచండి. వ్యర్థము సమాప్తము. సమయము మరియు సంకల్పాలు రెండింటిలోనూ వ్యర్థము సమాప్తము మరియు సమర్థ సంకల్పాలు, సమర్థ సమయము రాబోవు సమయంలో వాయుమండలంలో వ్యాపిస్తాయి.

బాప్‌దాదా ఒక విషయంలో పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. అది ఏ విషయము? పిల్లలందరూ సేవనైతే చేసారు కానీ దానితోపాటు 'డబుల్ రాజు'గా అవ్వమని బాప్‌దాదా ఇచ్చిన సూచన గురించి తెలుసు కదా! ఒకటి స్వరాజ్య అధికారి, రెండు భవిష్య రాజ్య అధికారి. స్వరాజ్య అధికారి. తన ప్రతి పిల్లవాడు స్వరాజ్య అధికారిగా అయిన తండ్రి బాబా తప్ప మరెవ్వరూ లేరు అన్నది బాబాకున్న నషా. మీరందరూ స్వరాజ్య అధికారులు కదా! స్వ పై ఆత్మ రాజ్యం చేస్తుంది. కర్మేంద్రియాలకు వశమవ్వదు, రాజ్య అధికారి. పిల్లలు ప్రతి ఒక్కరూ స్వరాజ్య అధికారిగా సదా ఉండాలి, అప్పుడప్పుడూ కాదు అన్నది బాప్‌దాదా ఆశ. అవ్వగలరా? మీకిచ్చిన ఈ రెండు నెలలలో, స్వరాజ్య అధికారిగా ఉన్నానా? లేక కర్మేంద్రియాలకు వశమయ్యానా? అన్న విషయాన్ని నోట్ చేసుకోండి. ఇప్పుడు కర్మాతీతులుగా అవ్వాలి, సమయము సమీపిస్తుంది. మరి ఏమి చెయ్యాలి? నడుస్తూ-తిరుగుతూ స్వరాజ్య అధికారిగా అవ్వవలసిందే. ఈ సంస్కారము బ్రాహ్మణ పిల్లలైన మీదే. డబుల్ రాజ్యము, స్వరాజ్యము మరియు భవిష్యత్తులో విశ్వ రాజ్యము. బాప్‌దాదా అంతటా తిరుగుతూ పిల్లల రిజల్టును నోట్ చేసుకుంటూ ఉంటారు. కావున సదా స్వరాజ్య అధికారి అన్న విషయంలో అటెన్షన్ అవసరము. బాప్‌దాదా రెండు కార్యాలను చెయ్యమని ఇచ్చారు. ఒకటి, ఈ రెండు నెలలు స్వరాజ్య అధికారిగా ఎంత ఉన్నాను? ఈ రిజల్టును చూసుకోవాలి. దీనితోపాటు మనసు యొక్క కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ ద్వారా వ్యర్థాన్ని సమాప్తం చెయ్యాలి. ఇందులో ఎవరు నంబరును తీసుకుంటారో వారికి బాప్‌దాదా బహుమతిని ఇస్తారు. ఇష్టమేనా? చెయ్యాలి కదా! చేస్తారా? చేస్తారు కదా? తల ఊపండి. అచ్ఛా.

ఈరోజు పిల్లలందరి స్నేహాన్ని బాప్‌దాదా స్వీకరించారు. అమృతవేళలో అయితే వతనంలో చాలామంది పిల్లలు ఉన్నారు. అడ్వాన్స్ పార్టీవారు కూడా వతనంలో ఈరోజు తమ హృదయపూర్వక ప్రేమను అందించడానికి, తీసుకోవడానికి వచ్చారు. 'మా ఈ పాత్ర ఇంకా ఎంత కాలం' అని వారు బాబాను అడుగుతున్నారు. ఏమని జవాబు ఇవ్వమంటారు? ఏమన్నారు? (మేము రెడీగా ఉన్నాము అని దాదీ జానకి అన్నారు) మీరు ఒంటరిగానే వెళ్ళిపోతారా? (అందరమూ వెళ్తాము) మీకు అందరిపై ప్రేమ ఉంది కదా, అలా వదిలేసి రాజ్యం చెయ్యడానికి వెళ్తారా. (అడ్వాన్స్ పార్టీవారు మమ్మల్ని విడిచి ఎందుకు వెళ్ళిపోయారు) వారి పాత్ర అలా ఉంది కదా. వారు వెళ్ళవలసిందే. ఇప్పుడు త్వరత్వరగా సంగఠనను తయారుచేసేందుకు మీరు ప్రయత్నం చెయ్యండి. రెండు నెలల హోమ్‌వర్కు ఏదైతే ఇచ్చామో, ఒకవేళ మీరు ఇది అందరితో చేయించగలిగితే, రిజల్టు వస్తే త్వరగా అయిపోతుంది. (బాబా స్నేహంలో చేసేస్తారు) స్నేహమైతే ఉంది, స్నేహంలో కూడా పాస్ అయ్యారు. అందరికీ స్నేహము ఉండటాన్ని బాప్‌దాదా కూడా చూసారు. కానీ స్నేహముతో పాటు శక్తి కూడా కావాలి. ఇందుకోసం అమృతవేళను పవర్‌ఫుల్‌గా చేసుకోండి. కూర్చుంటున్నారు, కూర్చుంటున్నందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు కానీ కూర్చున్న వాయుమండలం శక్తిశాలిగా ఉండాలి. ఒకరు ఒకలా కూర్చుంటారు, ఇంకొకరు ఇంకోలా కూర్చుంటారు. ఒకవేళ ఫోటో తీస్తే ఇంకేదో ఉండాలి అని మీకే అనిపిస్తుంది. బాప్‌దాదా చెప్పిన జ్వాలాముఖియోగంపై ఇప్పుడు మరింత అటెన్షన్ ఇవ్వండి. అందరూ పురుషార్థం చేస్తున్నారు కానీ పురుషార్థం ముందు 'తీవ్ర' అన్న పదాన్ని జోడించండి. ఇప్పుడు పిల్లలందరికీ రెండు నెలల సమయాన్ని ఇచ్చారు. ఇందులో ఎంత అటెన్షన్‌ను ఇస్తారో అటెన్షన్‌తోపాటు బాప్‌దాదాకూడా ఎక్స్‌ట్రా సహాయాన్నికూడా అందిస్తారు. మనసుకు యజమానులు మీరు, మీ పాదాలను, చేతులను సునాయాసంగా నడిపించినంతగా మీ మనసును నడిపించాలి. మీ శరీరంతో ఏది కావాలంటే అది చేస్తారు కదా. ఇది

ఇక్కడ కాక అక్కడ పెట్టాలి అని అనుకుంటే పెట్టగలరు కదా. అలాగే మైండ్ కంట్రోల్, ఏది అవసరమో అదే సంకల్పం చెయ్యండి. రోజూ రాత్రి రిజల్టును చూసుకోండి. ఈరోజు మనసు యొక్క రూలింగ్ పవర్, కంట్రోలింగ్ పవర్ ఎంత ఉంది? ఇప్పుడు వ్యర్థాన్ని త్వరత్వరగా సమాప్తం చెయ్యాలి. ఇప్పుడు సమర్థులుగా అయ్యి వాయుమండలంలో సమర్థ శక్తిని వ్యాపింపజేయండి. బాప్‌దాదా అయితే పిల్లల దుఃఖాన్ని, మొరను విని పిల్లల ద్వారా ఇప్పుడు త్వరగా సమాప్తి చేయాలని ఆశిస్తున్నారు. వినిపించాము కదా, పురుషార్థము అందరూ చేస్తున్నారు కానీ ఇప్పుడు 'తీవ్రత'ను యాడ్ చెయ్యండి. చెయ్యవలసిందే. చేస్తాములే చూద్దాములే... ఈ లే, లే... ఇప్పుడు సరిపోదు.

స్నేహ దృశ్యాన్ని కూడా ఈరోజు చూసాము. ప్రతి ఒక్కరి మనసులో ఎంత ప్రేమ ఉంది! కానీ ఎంత ప్రేమ ఉందో, దానితోపాటు అంతే శక్తి కూడా కావాలి. ఇప్పుడు శక్తిని నింపుకోండి. ఎప్పుడూ ఏ సోదరి కూడా తమను తాము కేవలం శక్తిగా కాక శివ శక్తిగా భావించండి. శివశక్తి, బాబా తోడుగా ఉన్నారు. పాండవులతో పాండవపతి తోడుగా ఉన్నారు. మరి ఇప్పుడు ఏమి చేస్తారు? పురుషార్థము అన్న పదం ముందు తీవ్ర అని పెట్టండి. వాయుమండలాన్ని తయారు చెయ్యండి. ఒకరికొకరు సహయోగులుగా అయ్యి, ప్రతి ఒక్కరూ తమ తమ స్థానాలలో ఉంటారు, స్థానాన్ని శక్తిశాలిగా చెయ్యండి. తమ తోటివారిని శక్తిశాలిగా చెయ్యండి. మరి ఇప్పుడు ఏమి చేస్తారు? నవీనత చేస్తారు కదా? 'నా బాబా' అని అంటున్నప్పుడు 'నా' సమానంగా అవ్వాలి కదా. ప్రతి ఒక్కరూ తమ మనసులో దృఢ సంకల్పం చెయ్యండి. సంకల్పాలు మంచి మంచిగా చేస్తారు. ఇది చేస్తాము, ఇది చేస్తాము, ఇది చేస్తాము అంటూ అమృతవేళ ఎంతో మంచి సంకల్పాలను చేస్తారు కానీ కర్మయోగిగా అయినప్పుడు, సంబంధ-సంపర్కంలోకి వచ్చినప్పుడు అక్కడ తేడా కనిపిస్తుంది. కర్మయోగి స్థితిలో అటెన్షన్ ఎక్కువ అవసరము. అచ్ఛా.

అందరూ సంతోషంగా ఉన్నారు కదా! సంతోషంగా ఉన్నారా? చూడండి, క్రొత్త క్రొత్తవారు కూడా ఎంతమంది వస్తున్నారో! క్రొత్తవారు, మొదటిసారిగా వచ్చినవారు చేతులెత్తండి. చూడండి, ఎంతమంది ఉన్నారో! సగం క్లాసు క్రొత్తవారే. వచ్చిన క్రొత్తవారిని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు.ఎందుకంటే అంతిమ సమాప్తి సమయంకన్నా ముందుగానే వచ్చి చేరుకున్నారు. కానీ ఎంత లేట్‌గా వచ్చారో అంతగా తీవ్ర పురుషార్థం చెయ్యవలసి ఉంటుంది ఎందుకంటే ఈ కొద్ది సమయంలోనే మీరు పూర్తిగా 21 జన్మలకు తమ భవిష్యత్తును తయారుచేసుకోవాలి. ఇంతటి అటెన్షన్‌ను ఉంచవలసి ఉంటుంది. సమయాన్ని కాపాడండి, సెకండు కూడా వ్యర్థంగా పోకూడదు. తీవ్ర పురుషార్థీగా ఉండండి. సాధారణ పురుషార్థంతో చేరుకోవడం కష్టము. అయినప్పటికీ వచ్చిన క్రొత్త పిల్లలకు బాప్‌దాదా హృదయపూర్వక అభినందనలను తెలుపుతున్నారు. అచ్ఛా.

**సేవ టర్న్ ఇండోర్ జోన్ వారిది, 7 వేల మంది వచ్చారు:-** అచ్ఛా. ఇండోర్ జోన్ టీచర్లు చేతులెత్తండి. బాప్‌దాదా టీచర్లకు అభినందనలు తెలుపుతున్నారు. బాప్‌దాదా టీచర్లందరికీ ఎందుకు అభినందనలు తెలుపుతున్నారు? ఎందుకంటే బాప్‌దాదా ఏమి చూసారంటే ఇండోర్ సేవలో ఎవరైతే నిమిత్తమయ్యారో వారు మంచి సేవా రిజల్టును చూపించారు. ఆ స్థానానికి విశేషంగా ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారికి బయటవారితో మంచి పరిచయాలు ఉన్నాయి. సందేశాన్ని మంచిగా ఇచ్చారు. ఇప్పుడిక ఏమి చెయ్యాలి? ఇందులో మంచిగా ఉన్నారు, ఇందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. కానీ ఎంతగా సంబంధ-సంపర్కాలు ఉన్నాయో, వారిని ఇప్పుడు వారసులుగా చెయ్యండి. సంపర్కంలో ఉన్నారు కానీ వారసత్వ క్వాలిటీవారిని బాబా ఎదుటకు తీసుకురండి. తీసుకురాగలరు, మంచి పరిచయాలు ఉన్నాయి. (దగ్గు వస్తుంది)

ఈరోజు రథం యొక్క ఆరోగ్యం మంచిగా లేదు. అయినప్పటికీ బాప్‌దాదా కలవడానికి వచ్చారు. బాప్‌దాదాకు పిల్లలను చూసి సంతోషంగా ఉంటుంది, వాహ్! పిల్లలూ వాహ్! అనే హృదయంనుండి వెలువడుతుంది. మీరు ఎంత మనస్ఫూర్తిగా వాహ్! బాబా వాహ్! అని అంటారో అంతకంటే ఎక్కువగా బాబా, వాహ్! పిల్లలూ వాహ్! అని అంటారు. కావున ఇప్పుడు ఇండోర్ వారు తమ పరిచయంలో ఉన్నవారిని మరింత సమీపంగా తీసుకురండి. తీసుకురాగలరు. ఆశావాదులు. ఆశావాదులను ఎదురుగా తీసుకురండి. అచ్ఛా. సేవకోసం వచ్చారు. ఒక్కొక్క జోన్‌కు ఇలా చాలా మంచి ఛాన్సు లభించడం చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఎక్కువ సంఖ్యను తీసుకు వచ్చేందుకు అవకాశం లభిస్తుంది. కావున ఈ ప్రోగ్రాము మంచిగా తయారైంది. ప్రతి జోన్‌కు అవకాశం లభిస్తుంది కానీ అవకాశం తీసుకుని తిరిగి అందుకు రిజల్టును కూడా చూపాలి, బాప్‌దాదా ఎదుటకు తీసుకురావాలి. అచ్ఛా.

**డబుల్ విదేశీయులు 400 మంది వచ్చారు:-** చాలా మంచిది. డబుల్ విదేశీయులు యజ్ఞానికి అలంకారము. ఎప్పుడు వచ్చినాకానీ యజ్ఞానికి అలంకారంగా నిలుస్తారు. అందరూ ఎంతో సంతోషిస్తారు ఎందుకంటే మీలో ఒక విశేషత మంచిగా ఉంది. ఏది చెయ్యాలనుకుంటే దానిని వెంటనే చేసేస్తారు, పొడిగించరు. ఉల్లాస-ఉత్సాహాలు పెరుగుతూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. డబుల్ విదేశీయులు ఉండని టర్న్ ఏదీ ఉండదు. బాప్‌దాదా డబుల్ విదేశీయులకు డబుల్ పురుషార్థీలు అని టైటిల్ ఇస్తారు. ఇప్పుడు చేసి చూపించండి. డబుల్ పురుషార్థీలుగా అయ్యి రిజల్టును చూపించండి. సేవ పెరుగుతూ ఉందని బాప్‌దాదాకు తెలుసు. సమాచారము వస్తూ ఉంటుంది. సేవ కూడా మంచిగా జరుగుతూ ఉంది. ఇప్పుడు కేవలం ఈరోజు ఏదైతే చెప్పామో, పురుషార్థం ముందు 'తీవ్ర' అని జోడించండి. తీవ్ర పురుషార్థీ పిల్లలు సదా బాబాను తమ హృదయంలో పెట్టుకుంటారు మరియు బాప్‌దాదా

పిల్లలు ప్రతి ఒక్కరినీ తమ హృదయంలో పెట్టుకుంటారు. అందరి హృదయాలలో బాప్‌దాదా ఉన్నారు కదా! చేతులెత్తండి. మీ హృదయంలో ఎవరున్నారు? బాప్‌దాదా. మరియు బాప్‌దాదా హృదయంలో పిల్లలైన మీరు ఉన్నారు. ఏ పిల్లలైతే విశేషంగా ప్రియస్మృతులను పంపారో వారికి ప్రత్యేకంగా బాప్‌దాదా ప్రియస్మృతులను తెలుపుతున్నారు. జయంతి బిడ్డ కూడా ఎంతో ప్రేమగా ప్రియస్మృతులను పంపారు. గాయత్రి బిడ్డ కూడా పంపారు. ఇంకా ఇలా ఎవరైతే పంపారో, వారికి బాబా కూడా విశేషమైన ప్రియస్మృతులను ఇచ్చారు. ఒకవేళ ఎవరికైనా ఏమైనా ఆశ ఉంటే ఆ ఆశను పూర్తి చేస్తూ వారిని ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. వీరి ఆశలు పాడు చేసేవి కాదు, మంచివే. సేవా ఉల్లాసము కూడా మంచిగా ఉంది. ఎవరైతే విశేషంగా స్మృతిని పంపారో వారికి బాప్‌దాదా పదమారెట్ల ప్రియస్మృతులను తెలియజేస్తున్నారు. మంచి ఆల్‌రౌండ్ సేవాధారులు. ఇతరులు బాబాకు గుర్తులేరు అని అనకండి, అందరూ గుర్తున్నారు కానీ వారు విశేషంగా పంపారు కావున విశేషంగా తెలపడం జరిగింది. అద్భుతం, ఏ జోన్ టర్న్‌లో కూడా విదేశీయులు మిస్ అవ్వరు. (మజీహా ఎంతో ప్రేమగా స్మృతి చేస్తూ పత్రాన్ని పంపారు) వారు మంచిగా గుర్తుంటారు. తన అనారోగ్యం ఎంతోమంది సేవను చేసింది. ఎంత అనారోగ్యం ఉన్నా అంత అనారోగ్యం ఉన్నట్లుగా కనిపించరు అని డాక్టర్లు కూడా వీరిని చూసి సంతోషిస్తారు. సంతోషంగా ఉంటారు. అనారోగ్యంపై విజయమును సాధించడము అని దీనిని అంటారు. అనారోగ్యం తన పని చేసుకుంటుంది, వీరు తమ స్మృతి అనే పనిలో బిజీగా ఉన్నారు. ఇది కూడా డబుల్ విదేశీయుల ఉదాహరణ. డబుల్ విదేశీయులకు బాప్‌దాదా హృదయపూర్వక ప్రియస్మృతులను తెలుపుతున్నారు. మధువనానికి ప్రత్యేకమైన అలంకరణగా అయ్యి వస్తున్నందుకు విశేషంగా అభినందనలు కూడా తెలుపుతున్నారు. మీకు మంచిగా అనిపిస్తుంది కదా? పిల్లలందరికీ కూడా మీ రాక ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. అందరి మనసుల నుండి వాహ్!వాహ్! అని వస్తుంది. ఇప్పుడు అద్భుతమైతే చేసారు, ప్రతి స్థానంలో సందేశాన్ని ఇచ్చారు కానీ ఇప్పుడు వారస క్వాలిటీని తయారు చెయ్యండి. విదేశాలనుండి వారసులను తయారుచేసి తీసుకురండి. చెయ్యగలరు ఎందుకంటే అందరికంటే ఫాస్ట్‌గా వెళ్ళేవారు కదా.

**టీచర్ అక్కయ్యలు చాలామంది వచ్చారు:-** టీచర్లను చూసైతే బాప్‌దాదా చాలా సంతోషిస్తారు ఎందుకంటే నిమిత్తమైన టీచర్లుగా ఎవరైతే అయ్యారో వారు బాప్‌దాదాను ప్రత్యక్షం చేసేందుకు నిమిత్తులు. ఎవరైనా టీచర్‌ను చూడగానే సంతోషిస్తారు ఎందుకంటే టీచర్లు అంటేనే వారి ఫీచర్ల ద్వారా ఫ్యూచర్ (భవిష్యత్తు)ను చూపించేవారు. మీ ఫ్యూచర్ ఏమిటి? సదా మనసుతో సంతోషంగా ఉండటము, సదా అధికారిగా ఉంటూ అధీనులుగా ఉండకుండా ఉండటమే మీ ఫ్యూచర్. మరి టీచర్ల ఫీచర్లు దీనిని సాక్షాత్కారం చేయిస్తాయి. ప్రతి టీచరు ఏమనుకోవాలంటే, ఎక్కడన్నా మాట్లాడినా మాట్లాడకపోయినా కానీ మీ ఫీచర్లు వర్తమాన సమయ ప్రాప్తిని మరియు భవిష్య ప్రాప్తిని మీ ముఖంలో చూపాలి. నా ముఖము సదా ఈ ప్రాప్తులను సాక్షాత్కారం చేసేదిగా ఉందా అని పరిశీలించుకోండి. ఎవరైనా టీచర్ ఎదుటకు వస్తే, టీచరును చూడగానే ఒకటి, సంతోషంగా అవ్వాలి, సంతోషం వారి జీవితంలో కనిపించాలి. ఇటువంటి సంతోషమైన మనసుతో, సంతోషమును అదృష్టముగా కలిగి ఉండండి. ప్రతి టీచర్ లక్ష్యము మంచిగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. చెయ్యవలసిందే. అవ్వవలసిందే. ఇదే కదా మీ లక్ష్యము? లక్ష్యమేమిటి? ఇదే లక్ష్యము కదా! ఈ లక్ష్యము లక్షణాలలో కనిపిస్తుంది కూడా, మరింత కనిపించాలి. ఎవరు వచ్చినాకానీ సంతోషాన్ని తప్పకుండా తీసుకువెళ్ళాలి ఎందుకంటే సంతోషము ప్రతి మనిషికి అవసరము. కోరుకుంటారు కానీ అవ్వలేకపోతున్నారు. మరి టీచర్లు అనగా తమ ఫీచర్ల ద్వారా కూడా సేవ చేసేవారు. వీరు ఎంత గొప్పగా అయ్యారు అని అనుభవం అవ్వాలి. ఇక రాబోవు సమయంలో మీ ముఖము మరియు నడవడిక ఎక్కువ సేవను చేస్తాయి ఎందుకంటే ఎలా అయితే సున్నితమైన సమయము వస్తుందో అంతగా సమయము తక్కువగా లభిస్తుంది కానీ ఏదో లభించాలి, ఏదో లభించాలి అన్న కోరిక ఎక్కువ అవుతుంది. ఇందుకోసం టీచర్లు సదా ఎంతగా ఎవరెడీగా ఉండాలంటే ఎవరు వచ్చినాకానీ వారు ఏదో ఒకటి తీసుకు వెళ్ళగలగాలి. ముఖము మరియు నడవడిక ద్వారా కూడా ఏదో ఒకటి తీసుకువెళ్ళాలి. దాత పిల్లలు కదా! బాప్‌దాదా అయితే టీచర్లను చూసి చాలా సంతోషిస్తారు. మనసులో వాహ్ టీచర్లు వాహ్! అని పాట పాడుతూ ఉంటారు ఎందుకంటే ప్రతి టీచరు సేవనైతే చేస్తారు కానీ తమ రిజల్టును రాత్రి కూడా చూసుకుంటారు. ఈరోజు ఏ సేవ అయింది అని చూసుకుంటారు. తమ చార్టును తామే చూసుకుంటారు. సేవ కోసం పెట్టుకున్న లక్ష్యమైతే పూర్తయింది. ఒకవేళ కొన్ని కారణాల వల్ల పూర్తి అవ్వకపోతే దానిని డబుల్ చెయ్యండి. ఖాళీగా వదలకండి ఎందుకంటే టీచర్లు అంటే నిమిత్త దాతకు పిల్లలు, దాతలు. చిన్న సెంటరు వారైనా కానీ పెద్ద సెంటరు వారైనా కానీ బాప్‌దాదా అయితే సంతోషిస్తున్నారు కానీ త్యాగం చేసి సేవాస్థానానికి రావడము కూడా ధైర్యంతో కూడుకున్న విషయమే. బాప్‌దాదా మీ ధైర్యానికి సంతోషిస్తున్నారు. ఇప్పుడు మరింతమందిని తయారు చెయ్యండి. ఇంకా టీచర్లను తయారు చెయ్యండి ఎందుకంటే సేవ పెరగవలసిందే. ఇప్పుడు కొంత హంగామా జరుగుతుంది, అందరూ ఎంతో ఉత్కంఠతో మీ వద్దకు వస్తారు. సేవ పెరిగేదే ఉంది, తగ్గేది లేదు. మంచిది, ఒక జోన్ నుండి ఎక్కువ మంది టీచర్లు , వేరే స్థానంనుండి తక్కువ మంది ఉండి ఉండవచ్చు. (2000 మంది టీచర్లు వచ్చారు). టీచర్లకు అభినందనలు.

**కలకత్తావారు ఎంతో చక్కగా అలంకరించారు:-** కలకత్తావారు ఈ సేవను ఎంతో మనస్ఫూర్తిగా స్వీకరించారు. అలంకరణ ఎలా ఉన్నాకానీ మనస్ఫూర్తిగా చెయ్యడాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా ఇందులో మనసును చూస్తారు, అలంకరణను చూడరు. అదైతే నడుస్తూ - తిరుగుతూ ఉంటేనే కనిపిస్తుంది కానీ మనస్ఫూర్తిగా చేస్తున్నందుకు అభినందనలు, అభినందనలు.

బాగుంది. కలకత్తా బ్రహ్మాబాబా యొక్క దివ్య జన్మభూమి. బాగుంది. మీ ఇన్‌ఛార్జ్ దాదీ కూడా అద్భుతమైన పాత్రను వహిస్తున్నారు. ఇప్పుడు అన్ని జోన్ల వారికి బాప్‌దాదా ఏమని చెప్తున్నారంటే ఇప్పుడు సేవ చేసి వారస క్వాలిటీని తీసుకురండి, ఇందులో నంబరును తీసుకోండి. సేవాస్థానాలను పెంచారు, బాబా పిల్లలను కూడా పెంచారు ఇందుకు అభినందనలు కానీ ఇప్పుడు ప్రతి జోన్‌వారు వారస క్వాలిటీని పెంచాలి అన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. మైకులు కూడా కావాలి, వారసులు కూడా కావాలి, ఇటువంటి క్వాలిటీని పెంచండి అని బాప్‌దాదా ఎప్పుడూ చెప్తూ ఉంటారు. ఎవరు చెప్తే, ఒక్కరు చెప్తే అనేకులు ప్రభావితులైతే దానిని క్వాలిటీ అని అంటారు. అచ్ఛా.

నలువైపుల ఉన్న అతి స్నేహి, సహయోగి, సేవాధారి పిల్లలకు బాప్‌దాదా స్నేహ దివసమున స్నేహము నిండిన ప్రియస్మృతులను ఇస్తున్నారు. దీనితోపాటు బాప్‌దాదా ప్రతి స్నేహి పిల్లలకు ఈ విషయమును చెప్తున్నారు – ఇప్పుడు పిల్లలు ప్రతి ఒక్కరూ తీవ్ర పురుషార్థములో నంబరు వన్‌ను తీసుకోవాలన్న లక్ష్యాన్ని ఉంచండి. అవ్వవలసిందే, డ్రామా తయారుచెయ్యవలసిందే. నలువైపుల ఎక్కడ కూర్చున్నాకానీ, ఎంత ఉల్లాస ఉత్సాహాలతో వింటున్నారు, చూస్తున్నారు అన్నది బాప్‌దాదా అందరినీ చూస్తున్నారు. పిల్లలందరికీ స్నేహపూర్వక ప్రియస్మృతులు మరియు అభినందనలు, అభినందనలు.

**దాదీలతో:–** అచ్ఛా, చూడండి. నిమిత్తమైన దాదీలందరూ చాలా ప్రియమైనవారు. (దాదీ గుల్జార్ చాలా మంచివారు) మీరు లేకపోతే ఏమి చేసేవారు! దాదీలందరూ ప్రియమైనవారు, అతీతమైనవారు. (బాబా ఆశీర్వాదాలు చాలా ఉన్నాయి)

**మోహిని అక్కయ్యతో:–** వీరు ధైర్యవంతురాలు, మంచిగా అయిపోతారు. బాప్‌దాదా నడిపిస్తున్నారు కదా. వీరు నడుస్తున్నారు. బాప్‌దాదా నడిపిస్తున్నారు. లెక్కాచారాలను సమాప్తం చేసుకుని నడుస్తున్నారు. చాలా మంచిది.

బాప్‌దాదాకు పిల్లలు ప్రతి ఒక్కరూ ఎంత ప్రియమంటే, దాదీలు ముందుకు వస్తారు మీరు రాకపోయినా కానీ బాప్‌దాదాకు పిల్లలందరిపై ఎంతో ప్రేమ ఉంది. మేమైతే దూరంనుండి చూసేవారము అని అనుకోకండి. మీరు హృదయంలో ఉండేవారు. అచ్ఛా.

**పర్‌దాదీతో:–** మీ జోన్ వచ్చింది, చూడండి ఎంత మంచిగా వచ్చారో! అచ్ఛా.

(ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు) మీ త్రిమూర్తి చాలా బాగుంది.

(రమేష్ అన్నయ్య గాడ్లీవుడ్ స్టూడియో ఫోటో బాబాకు చూపించారు. 26 జనవరి దీని ప్రారంభోత్సవం అని చెప్పారు.) చాలా మంచిది, ఇప్పుడు బాగా నడిపించండి. బాగా శక్తితో నడిపించండి. క్రొత్త క్రొత్త విషయాలను చెయ్యండి, జరుగుతుంది. సేవ అంటే మేవా తినడమే. సేవను చెయ్యడం లేదంటే మేవాను తింటున్నారని అర్థం. (ఉషా సోదరికి సేవపై ఎంతో ఉత్సాహము ఉండేది) వారి భావన పని చేస్తుంది. సేవపై ఉన్న భావన, సేవ జరగాలి, సేవ జరగాలి అని వారి మనసులో ఉన్న సంకల్పం పని చేస్తుంది. సేవా ఉల్లాసము ఉండేది అందుకే కదా పరివారానికీ మరియు బాబాకు కూడా ప్రియంగా ఉన్నారు. (రమేష్ అన్నయ్యతో) మీ ఆరోగ్యం మంచిగా ఉందా? నడిపించండి.

**భూపాల్ అన్నయ్యతో:–** ఇప్పుడు ఆఫీసర్ మంచిగా అయిపోయారు. ఇప్పుడిక ఏదో ఒకటి చేస్తూ ఉంటాడు. వారిని యోగంతో మంచిగా చేసి వెళ్ళి కొంత సేవను చెయ్యండి. మీరెంత శుభ చింతకులు అని అప్పుడు వారికి అర్థమవుతుంది. ఈ అనుభవాన్ని తప్పక చెయ్యాలి. తప్పకుండా మంచిగా అయిపోతారు. అచ్ఛా.

**గోలక్ అన్నయ్యతో:–** (చాలా కృషి చేస్తారు) కృషికి ఫలితం వీరికి ఆంతరికంగా లభిస్తుంది. కృషి ఎప్పుడూ వ్యర్థంగా పోదు. అందరినుండి పొందే ప్రేమయే వీరికి లభిస్తున్న ప్రేమ. ఏదైనా విషయం జరగడం అది మరో విషయం, కానీ హృదయపూర్వక ప్రేమ ఉంది. అచ్ఛా.

**నారాయణ్ దాదా మరియు మనోజ్‌తో:–** ఇద్దరూ వచ్చారు, చాలా మంచిది. వచ్చారు. మంచిది. ప్రతి టర్న్‌లోనూ మీరు రావాలి. ఒకప్పుడు వచ్చేవారు, ఇప్పుడేమో అప్పుడప్పుడూ వస్తున్నారు. అప్పుడప్పుడూ అంటే బాబాకు నచ్చదు. రావాలి ఎందుకంటే ప్రతి ఆత్మ ఎంతో ముందుకు వెళ్ళాలి అని బాబా కోరుకుంటున్నారు. రావడమ, వెళ్ళడము, కలవడము దీనితో సంతోషము కలుగుతుంది. ముఖము సంతోషమయంగా అవుతుంది, దుఃఖము సమాప్తమైపోతుంది. విచారిస్తూ ఉంటారు కదా! సంతోషంగా కూడా ఉంటారు ఎందుకంటే జ్ఞానమైతే ఉంది కదా. వీరు కూడా సంతోషంగా ఉన్నారు. మీరిద్దరూ ఎంత సంతోషంగా ఉండాలంటే, ఇంత సంతోషం మీకెక్కడ దొరికింది అని అందరూ అడగాలి! సంతోషంగా ఉండాలి. బాగుంది. సంతోషంగా ఉంటే అన్ని సమస్యలు తొలగిపోతాయి, ఇది గ్యారంటీ. ఆలోచిస్తారు కదా, సంతోషంగా ఉండండి. ఎంత సంతోషంగా ఉంటారో అంతగా ఆరోగ్యం కూడా మంచిగా ఉంటుంది మరియు అందరూ కూడా మిమ్మల్ని చూసి సంతోషిస్తారు. అయినా ఈ పరివారంతో సంబంధం ఉంది కదా, ఇక్కడికి సంబంధీకులే కదా మీరు. ఎక్కడున్నాకానీ మీ ముఖముతో సేవను చెయ్యండి. ఎవరు చూసినా కానీ వీరెవరు, ఎక్కడినుండి వచ్చారు అని అనుకోవాలి. పాలన అయితే తీసుకున్నారు కదా.

## "ఇప్పుడు స్మృతి స్వరూపులుగా అయ్యి అనుభవం యొక్క అథారిటీలుగా అవ్వండి. జ్వాలాముఖి యోగం ద్వారా అందరికీ లైట్ మైట్ కిరణాల సహాయోగాన్ని ఇవ్వండి."

ఈ రోజు బాప్‌దాదా తమ ఎదురుగా మరియు నలు వైపుల ఉన్న తమ చిన్నని ప్రపంచాన్ని చూసి హర్షితులవుతున్నారు ఎందుకంటే ఈ ప్రపంచం చిన్నదే అయినాకానీ ఈ ప్రపంచంలోని ఒక్కొక్క ఆత్మ శ్రేష్ఠ ఆత్మ. కోట్లలో కొద్దిమందిగా ఉన్న ఆత్మలు. బాబా వారసత్వానికి అధికారులు. బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు ఎందుకంటే పిల్లలు ఒక్కొక్కరూ రాజా పిల్లలు. బాప్‌దాదా పిల్లలందరినీ స్వరాజ్యాధికారులుగా మరియు విశ్వ రాజ్యాధికారులుగా చేసారు. ఈ సమయంలో అందరూ స్వరాజ్య అధికారులుగా ఉన్నారు అనగా మనసు, బుద్ధి, సంస్కారాలు, కర్మేంద్రియాలకు రాజు. కర్మేంద్రియాలకు వశం కాదు. మనసుకు కూడా యజమానులు. మరి మీరు స్వయాన్ని ఈ విధంగా మనసుకు యజమానులుగా, సంస్కారాలకు కూడా యజమానులుగా భావిస్తున్నారా? ఒకసారి మనసు యజమానిగా, మరోసారి మీరు మనసుకు యజమానిగా అయితే లేరు కదా? ఎందుకంటే చెప్పడం కూడా 'నా మనసు' అనే అంటారు కానీ 'నేను మనసును' అని అనరు కదా! మరి 'నాది' అన్నదానికి మీరే యజమానులు కదా. ఒక్కోసారి మనసు యజమానిగా అయిపోవడం లేదు కదా అని పరిశీలించుకోండి. ఎందుకంటే ఈ సమయంలో బాప్‌దాదా పిల్లలందరినీ స్వరాజ్య అధికారి అనే సీట్‌పై కూర్చోబెట్టారు. వర్తమానంలో స్వరాజ్య అధికారులు మరియు భవిష్యత్తులో రాజ్యం అయితే మీదే. డబుల్ రాజ్య అధికారులు. పిల్లలు స్వరాజ్య అధికారులుగా ఉండటంతో పాటుగా స్వమానధారులుగా కూడా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. 'నేను స్వమానధారి ఆత్మను' అన్న స్మృతిలో కూర్చుంటే స్వమానాల లిస్టు ఎంత పెద్దది మీ ముందుకు వస్తుందో చూడండి. అనేక స్వమానాల మాల మీ ముందుకు వస్తుంది కదా!

బాప్‌దాదా అయితే పిల్లలందరి మెడలో స్వమానాల మాలను వేసారు. స్వమానము అని వినగానే మీ ఎదురుగా మీకున్న స్వమానాలు గుర్తుకు వచ్చాయి కదా! గుర్తు తెచ్చుకోండి, అనాది స్వరూపంలో మీ స్వమానము ఎంత పెద్దది! అనాది స్వరూపంలోకి వెళ్ళిపోయారా? ప్రతి ఒక్కరి స్వమానము, ఒకటి, బాబాతోపాటు నేను మెరుస్తూ ఉన్న ఆత్మను. రెండు, బాబాతో ఉన్న కారణంగా విశేషంగా మెరుస్తూ ఉన్నట్లుగా కనిపిస్తున్నాను! చూస్తున్నారా? ఇక్కడ ఆకాశంలో ఎలా అయితే కొన్ని కొన్ని నక్షత్రాలు విశేషంగా మెరుస్తూ ఉంటాయో అలాగే అక్కడ బాబాతో ఉన్న కారణంగా విశేషంగా మెరుస్తూ ఉన్నారు. మీ అనాది స్వరూపం గుర్తుకు వచ్చిందా? సెకెండులో మీ అనాది స్వరూపంలో స్థితి అవ్వగలరా? ఇప్పుడు ఒక్క క్షణంలో ఆ అనాది స్వరూపంలో స్థితులవ్వండి. ఎంత నషా పెరుగుతుంది! ముందుకు పదండి! ఈ సృష్టి చక్ర ఆది సమయంలోకి వచ్చేసారా! ఈ డ్రిల్ చెయ్యండి, సత్యయుగ ఆది సమయంలోని తమ స్వరూపాన్ని చూసుకోండి. ఎంతటి శ్రేష్ఠమైన, సుఖ స్వరూపము! ఎంతటి సర్వ ప్రాప్తి స్వరూపము! దుఃఖము నామమాత్రానికి కూడా లేదు. ప్రకృతి ఎంత సుందరంగా సతోగుణిగా ఉంది! మీ దేవతా స్వరూపాన్ని అనుభవం చెయ్యండి. మీ స్వరూపాన్ని చూసుకుంటున్నారా? ఏ రాజులనైనా, మహాత్ములనైనా, నేతలనైనా ఇంతటి సర్వ ప్రాప్తి స్వరూపులుగా చూసారా? ఇప్పుడు ఒక్క సెకండు కోసం మీ దేవతా స్వరూపంలో స్థితులవ్వండి. స్వమానంలో ఉంటే మజా వస్తుంది కదా! హమ్ సో దేవతా... బాప్‌దాదా ఈ డ్రిల్‌ను చేయిస్తున్నారు. ఇప్పుడు క్రిందకు రండి, ఏ యుగము వచ్చింది? ద్వాపరంలో కూడా మీ స్వమానము పూజ్యనీయమైనది. పూజ్య స్వరూపము. మీ పూజ్య స్వరూపాన్ని చూసుకుంటున్నారా? అందరూ ఎంత భావనతో నియమానుసారంగా పూజలు చేస్తున్నారు! ఇంతటి నియమబద్ధమైన పూజ మరెవ్వరికీ జరుగదు. మరి ఇప్పుడు మీ స్వమానాన్ని చూసుకున్నారా, అనుభవం చేసుకున్నారా? ఇప్పుడు సంగమంలోకి రండి. అందరూ చక్రంలో తిరుగుతున్నారా? వెనుక ఉన్నవారు తిరుగుతున్నారా? చేతులెత్తండి. మీ స్వమానాన్ని చూసుకోండి, ఎందుకంటే స్వరాజ్య అధికారులు కదా. సంగమ యుగంలో స్వయంగా భగవంతుడు, యజమాని అయిన భగవంతుడు పిల్లలైన మీలో పవిత్రతా విశేషతను నింపారు. ఈ పవిత్రత సర్వ అవినాశి సుఖాలకు గని. మరి అలా తయారు చేసేది ఎవరు? స్వయంగా భగవంతుడు. ఇప్పుడు కూడా ప్రత్యక్ష ప్రమాణంగా పవిత్రత అనే ఆస్తి మీకు వారసత్వంగా లభించింది. ఇప్పుడు పరిశీలించుకోండి – పవిత్రత సర్వ ప్రాప్తులకు ఆధారము. పవిత్రతతో మీరందరూ మాస్టర్ సర్వశక్తిమంతులుగా అయ్యారు. సర్వ శక్తులు ప్రాప్తి అయ్యాయా అని మరి పరిశీలించుకోండి. కొంతమంది పిల్లలు ఏమంటారంటే బాబా అయితే సర్వ శక్తులూ ఇచ్చారు కానీ ఒక్కోసారి ఏ శక్తి యొక్క అవసరముంటుందో అది కొంత ఆలస్యంగా వస్తుంది, ఆ విషయము పూర్తయ్యిపోయాక శక్తి వస్తుంది అని అంటారు. దీనికి కారణం ఏమిటి? వరదానంగా బాబా అయితే ఇచ్చారు కానీ అది సమయానికి రావడం లేదు అంటే అందుకు కారణం ఏమిటి? మాస్టర్ సర్వశక్తిమాన్ అన్న మీ సీట్‌పై సెట్ అయ్యి

ఉండరు. ఎవరైనా ఎవరి ఆర్డర్‌ను వింటారు, సీట్‌పై ఉన్నవారి ఆర్డర్‌ను వింటారు కదా! ఎప్పుడైనా మీరు ఏదైనా శక్తిని ఆర్డర్ చేసినప్పుడు ముందుగా, 'నేను స్మృతి సీట్‌పై ఉన్నానా' అని చూసుకోండి. స్వమానము అనే సీట్‌పై ఉన్నారా? స్మృతి అనే సీట్‌పై సెట్ అయినట్లయితే సర్వ శక్తులు మీ వద్ద సమయానికి రావడానికి బంధింపబడి ఉంటాయి. ఎందుకంటే సర్వశక్తిమంతుడైన బాబా మిమ్మల్ని మాస్టర్ సర్వశక్తిమంతులుగా చేసారు. మరి ఇంతటి పవర్‌ఫుల్ స్వమానధారులుగా అయ్యి నడుచుకుంటున్నారా? మీ స్వమానాలను చూసుకున్నారా? సంగమం తర్వాత ఎక్కడకు వెళ్తారు? రిటర్న్ జర్నీ(తిరుగు ప్రయాణం) చెయ్యాలి కదా. అందుకే, ప్రతి ఒక్కరూ రోజంతటిలో ఈ ఎక్సర్‌సైజ్‌ను చేస్తూ ఉండాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. సమయాన్ని కేటాయించండి. పదే పదే ఈ స్వమానాల మాలను వేసుకున్నప్పుడు, బాప్‌దాదా మనకు ఇచ్చిన స్వరాజ్య అధికారాన్ని అనుభవం చేసినప్పుడు స్వమానాలు మీ ఆర్డర్ అనుసారంగా నడుచుకోకపోవడమన్నది జరుగని విషయము. కేవలం సీట్ పై సెట్ అయ్యి ఉండండి.

బాప్‌దాదా ఏమి చూసారంటే అందరూ అటెన్షన్ అయితే పెడ్తున్నారు. కానీ నియమిత రూపంలో మీ దినచర్యను సెట్ చేసుకోండి. మధ్య మధ్యలో ఈ స్వమానాల స్మృతి స్వరూపంలో స్థితులవ్వండి. ఎలా అయితే ట్రాఫిక్ కంట్రోల్ చేస్తారో అలాగే, ఆది కాలంనుండి రిటర్న్ జర్నీ వరకు ఉన్న స్వమానాలను స్మృతి చేసుకోవడానికి సమయాన్ని ఫిక్స్ చేసుకోండి. నడుస్తూ తిరుగుతూ కూడా ఇది చెయ్యవచ్చు ఎందుకంటే మనసును సీట్‌పై కూర్చోపెట్టాలి. బాప్‌దాదా చూసారు, ముందుకూడా చెప్పి ఉన్నారు, యోగము అందరూ చేస్తున్నారుకానీ ఇప్పుడు దేని అవసరముంది? సమయపు పరిస్థితులను చూస్తూ ఇప్పుడు జ్వాలాముఖి యోగము అవసరమని ముందు కూడా చెప్పి ఉన్నాము. దీనితో డబుల్ పనులు జరుగుతాయి. ఒకటి, మీలోని పాత సంస్కారాల సంస్కారము జరుగుతుంది. సంస్కారాలను చంపుతున్నారు కానీ కాల్చేయడం లేదు. చంపేసిన తర్వాత కూడా అవి అప్పుడప్పుడూ లేస్తున్నాయి. ఎలా అయితే రావణుడ్ని కేవలం చంపడం కాక కల్చి వేస్తారో అలాగే మీరు కూడా మీ పాత సంస్కారాలను, మీ తీవ్ర పురుషార్థంలో లోటును తీసుకువచ్చే ఈ పాత సంస్కారాలను కాల్చి వేయడానికి జ్వాలాముఖి యోగము అవసరము. ఒకటి, స్వయంకోసం మరియు రెండు, జ్వాలాముఖి యోగం ద్వారా ఇతరులకు కూడా లైట్ మైట్ మీరున్న కారణంగా వారికి కూడా మీ కిరణాల ద్వారా సహయోగాన్ని ఇవ్వగలరు. మరి ఇప్పుడు అందరూ యోగాన్ని జ్వాలాముఖి యోగంలోకి పరివర్తన చేసారా? సమయానుసారంగా ఇప్పుడు ఆత్మలకు మీ సహయోగము చాలా అవసరము. బాప్‌దాదా అయితే అమృతవేళలో పిల్లలందరికీ స్నేహాన్ని ఇస్తూనే ఉంటారు.

బాప్‌దాదా ఏమి చూసారంటే, లక్ష్యమును చాలా బాగా పెట్టుకుంటున్నారు, ధైర్యమును కూడా పెడ్తున్నారు కానీ రోజంతా అమృతవేళలో ఉన్నట్లుగా స్థితి ఉండటానికి ఏ అటెన్షన్ అయితే అవసరమో అది తక్కువగా ఉంటుంది. కారణం ఏమిటి? కర్మల్లో పడ్డాక, కర్మయోగిగా అయ్యి కార్యాలను చెయ్యడంలో తేడా కనిపిస్తుంది. మీరు కేవలం యోగం చేసేవారు కాదు, యోగీ జీవితాన్ని గడిపేవారు. జీవితమన్నది సదా ఉంటుంది, అప్పుడప్పుడూ కాదు. మరి ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? ప్రేమలో అయితే చాలామంది పాస్ అయ్యారు. ప్రేమ యొక్క సబ్జెక్టులో మెజారిటీమంది బాబాతో 'నా బాబా, నా బాబా' అని అనడంలో ప్రేమను అనుభవం చేస్తున్నారు. ప్రేమలో అయితే మెజారిటీ పాస్ అయ్యారు. ఇప్పుడు ఎందులో పాస్ అవ్వాలి? బాబా సమానంగా అవ్వడంలో. అందరూ ఏమి కోరుకుంటున్నారు? బాబా సమానంగా అవ్వాలా లేక బాబా, బాబాగానే, మీరు పిల్లలుగానే ఉంటారా! బాబా సమానంగా అయితే అవ్వాలి కదా? ప్రేమ అంటే ఏమిటి? ఎవరి మీద ప్రేమ ఉంటుందో వారు చెప్పింది చెయ్యాల్సిందే. మరి అందరూ బాబాకు ప్రియులు, బాబా ప్రేమ మీతో ఉంది. ఇందులో చేతులెత్తండి. ప్రేమ ఉన్నదా? అయితే బాప్‌దాదా ఇప్పుడు ఏమి కోరుకుంటున్నారంటే ప్రేమ ఉన్నట్లుగానే, 'ఇప్పుడు నేను బాబా సమానంగా అవ్వాల్సిందే' అన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. నిశ్చయముంది, చేతులైతే చాలా బాగా ఎత్తుతారు. బాప్‌దాదా చూస్తున్నారు.

బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే పిల్లలందరూ తమ ముఖము మరియు నడవడికతో సంతోష వదనం కలిగిన వారిగా, అదృష్టవంతులుగా కనిపించాలి. ఎందుకంటే ఇప్పుడు సమయానుసారంగా మీ ముఖము ఎంతో సేవ చేసేది ఉంది. ఆ అవసరము వస్తుంది. ఇందుకు ఇప్పటి నుండే లక్ష్యాన్ని పెట్టుకోమని బాప్‌దాదా చెప్తున్నారు. ఎలా అయితే 75 సంవత్సరాల సందర్భంగా అందరికీ సేవ యొక్క ఉల్లాసం ఉన్నట్లుగా మీ ముఖముతో మీరు సేవను చెయ్యాలి అన్న లక్ష్యం పెట్టుకోండి. ఎందుకంటే రోజురోజుకీ సమయం సున్నితంగా మారుతూ ఉంది. అటువంటి సమయంలో మీ ముఖము ఆత్మలను సంతోషంగా చేస్తుంది.

బాప్‌దాదా ఈరోజు అమృతవేళ అంతటా తిరిగారు. మరి ఏమి చూసారు? అందరూ తమ స్వ శ్రద్ధతోటే కూర్చుంటారు కానీ అన్నిటికన్నా పెద్ద అథారిటీ అనుభవము. కూర్చోవడాన్ని చూస్తున్నాము కానీ అనుభవం యొక్క

అథారిటీ? స్మృతిలో కూర్చుంటున్నారు కానీ స్మృతి స్వరూపం అనుభవం అవ్వాలి. అనుభవం యొక్క అథారిటీలోని ఆనందము ఆ కొద్ది సమయంలోనే ఉంటుంది. 'నేను బాప్‌దాదా హృదయ సింహాసనాధికారిని' అని ఆలోచిస్తూ ఉంటారు కానీ స్మృతి స్వరూపంలో, అనుభవి మూర్తిగా అయ్యి అనుభవంలో మునిగిపోవడంలో ఇంకా ముందుకు వెళ్ళాలి ఎందుకంటే అనుభవం యొక్క అథారిటీ అన్నిటికన్నా పెద్దది. స్మృతి స్వరూపంలో ఉండటాన్ని అనుభవం అని అంటారు. అనుభవంలో మునిగిపోవడం, స్వరూప స్మృతిలో ఉండటం, ఆ స్వరూప అనుభూతిలో ఉండటం ఇప్పుడు అవసరము ఎందుకంటే అనుభవాన్ని ఎప్పుడూ మర్చిపోలేరు. ఎవరికైనా మీరు ఎవరి అనుభవాన్నయినా వినిపిస్తారు ఎందుకంటే అనుభవం యొక్క ప్రభావం ఉంటుంది. కావున స్వయాన్ని ఏ స్మృతి స్వరూపంలో అయితే ఉంచుకుంటున్నారో ఆ స్వరూప అనుభూతిలో మునిగిపోండి. అనుభవం మీ పురుషార్థంలో కూడా చాలా సహాయపడుతుంది. అనుభవం యొక్క అథారిటీలో అందరూ నంబరువారీగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. కావున ఇప్పుడు ఈ అనుభవం యొక్క అభ్యాసంతో చేసే అభ్యాసంపై అటెన్షన్ మరింత పెట్టండి. అనుభవ స్వరూప స్థితి సదా ఇమిడి ఉంటుంది. వారి ముఖము, నడవడిక సేవను చేస్తుంది.

ఈరోజు బాప్‌దాదా పిల్లల రికార్డును చూస్తున్నారు. ఒకటి, జ్వాలాముఖి యోగంపై మరింత అటెన్షన్‌ను ఉంచండి దీనితో స్వభావ సంస్కారాల పరివర్తనలో సహయోగము లభిస్తుంది. సంస్కారాలు, నేచర్ అని మీరు వేటినైతే అంటారో అవి ఇప్పటికీ మధ్య మధ్య వాటి పనిని చేస్తున్నాయి. ఇకపోతే బాప్‌దాదా సంతోషంగా ఉన్నారు, ఏ విషయంలో? బాప్‌దాదా ఏ విషయంలో సంతోషంగా ఉన్నారో తెలుసా? ఈమధ్య మురళీలను వింటూ తమ దినచర్యపై అటెన్షన్ పిల్లలకు రావడాన్ని బాప్‌దాదా చూసారు. అటెన్షన్ పెరిగితే టెన్షన్ సంస్కారాలు తగ్గిపోతాయి. బాప్‌దాదా ముందు కూడా చెప్పి ఉన్నారు, టెన్షన్ వచ్చినప్పుడు, దాని ముందు 'ఎ' (ఆంగ్ల భాషలోని మొదటి పదం) పెట్టండి, అది అటెన్షన్ అయిపోతుంది. అందరూ నడవవలసిందే. ఇది పక్కా ప్రతిజ్ఞ. కలిసి వెళ్తాము, కలిసి రాజ్యం చేస్తాము. మరి అందరూ సంతోషంగా ఉన్నారా? లేక అప్పుడప్పుడూ సంతోషంగా ఉంటున్నారా? మేము సదా సంతోషంగా ఉంటున్నాము అనేవారు చేతులెత్తండి. చూడండి, ఆలోచించి చేతులెత్తండి. చేతులుకూడా ఆలోచించి ఎత్తుతున్నారు. సంతోషము మీ వస్తువు కదా. మీ వస్తువు ఎందుకు వెళ్ళాలి మీ నుండి? మరిప్పుడు ఏమి చేస్తారు? ముందుకు వెళ్ళవలసిందే. ఇప్పుడిక ఏమి చేస్తారు?

ప్రతి సెంటరు నిర్విఘ్నంగా, వ్యర్థ సంకల్పాల రహితంగా ఉందా? వీలవుతుందా? లేక దీనికోసం సమయం కావాలా? మా సెంటరు నిర్విఘ్నంగా ఉంది అని ఇప్పటివరకూ ఎవ్వరూ బాప్‌దాదాకు రిపోర్టును ఇవ్వలేదు. తోటివారు కూడా. కేవలం స్వయం కాదు, తోటివారు కూడా నిర్విఘ్నంగా అవ్వాలి. ఆ సమయం కూడా రానుంది. జరిగిపోతుంది ఎందుకంటే అవ్వవలసింది పిల్లలే కదా. కొంతమంది ఉదాహరణ రూపంగా వెనుక వచ్చినాకానీ తీవ్ర పురుషార్థం చేసి ముందుకు వెళ్తారు కానీ మెజారిటీ అయితే మీరే ముందుకు వెళ్ళాలి కదా. మెజారిటీమందికి మురళిపై ప్రేమ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాబా చెప్పింది చెయ్యవలసిందే అన్నది జగదాంబ ప్రత్యక్షంగా తమ జీవితంలో చేసి చూపించారు. లక్ష్యం పెట్టుకున్నారు మరియు పురుషార్థం వైపు అటెన్షన్ ఇచ్చారు. మీ దీదీ, దాదీలు ఎవరైతే అడ్వాన్స్ పార్టీలో ఉన్నారో వారు కూడా అటెన్షన్ ఉంచారు. ఇప్పుడు మీకోసం వేచి ఉన్నారు. వారెప్పుడు సమాప్తి ద్వారాలు తెరుస్తారు అని అడ్వాన్స్ పార్టీవారు అడుగుతున్నారు. ఒకరిద్దరు తెరవలేరు కదా! ఇప్పుడు సమయాన్ని, ద్వారాలను తెరిచే సమయాన్ని సమీపంగా తీసుకురండి. సంపన్నంగా అవ్వడము అంటే సమీపంగా అవ్వడము అని అర్థము.

అచ్ఛా. నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా హృదయపూర్వక స్నేహాన్ని ఇస్తున్నారు. బాప్‌దాదా ఇచ్చిన రెండు నెలల హోమ్‌వర్కును కూడా గుర్తు చేస్తున్నారు, ఎందుకని? చాలావరకు ఈ వ్యర్థ సంకల్పాలే పురుషార్థాన్ని తీవ్రంగా కాక సాధారణంగా చేసేస్తున్నాయి. అందుకే నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులను ఇవ్వడమే కాక సంగమ సమయము ఎంత శ్రేష్ఠమైనది, సుందరమైనదో గుర్తుకు తెప్పిస్తున్నారు. ఈ సంగమ సమయంలోనే సర్వ ఖజానాలు బాబాద్వారా ప్రాప్తి అవుతున్నాయి. సంగమంలోని ఒక్కొక్క క్షణము ఎంతో గొప్పది అందుకే సంగమ సమయ విలువను సదా మీ బుద్ధిలో పెట్టుకోండి. సంగమంలోని ఒక్క క్షణం ఎంత ప్రాప్తిని చేయిస్తుంది? మీకు ఏమి లభించింది అని ఎవరైనా మిమ్మల్ని అడిగితే మీరేమంటారు? 'బ్రాహ్మణులైన మా మనసులలో అప్రాప్తి అనేదే లేదు. పొందాల్సినదంతా పొందేసాము.' ఇప్పుడు దీనిని కార్యంలో పెడ్తూ తీవ్ర పురుషార్థీలుగా అయ్యి సమయాన్ని సమీపంగా తీసుకురండి. అచ్ఛా. అందరికీ ఉల్లాసం రావడం బాప్‌దాదా చూసారు. ఈ ఉల్లాసాన్ని సదా పెంచుతూ ఉండండి. అచ్ఛా.

సేవ టర్న్ పంజాబ్ వారిది:- సగం హాలు పంజాబ్‌వారే ఉన్నారు. మంచిది. పంజాబ్‌వారు పంజాబ్‌లో సేవ అవకాశాన్ని తీసుకుని సేవాస్థానాలను, విద్యార్థులను మంచిగా తయారు చేసారు. పంజాబ్‌లోని ఒక విశేషత ఏమిటంటే

అందరికీ సందేశాన్ని అందించడంలో చాలా పురుషార్థాన్ని చేసారు మరియు పంజాబ్‌లోని వి.ఐ.పీలను కూడా సంబంధ సంపర్కంలోకి తీసుకువచ్చారు. అందుకే బాప్‌దాదా పంజాబ్ సేవాధారులను చూసి సంతోషిస్తున్నారు. ధైర్యము, టీచర్లు కూడా ధైర్యవంతులే. టీచర్ల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. చెయ్యగలరు. ఇప్పుడు నంబరును తీసేసుకోండి. ముందుగా పంజాబ్‌వారు వారసులను తీసుకురండి, అందరూ చూస్తారు. ఇప్పుడింకా సీజన్ ఉంది, రాబోవు రోజుల్లో ఎటువంటి వారిని తీసుకురావాలంటే పంజాబ్ నంబర్ వన్ అయిపోవాలి. ఇదేమీ పెద్ద విషయము కాదు, కేవలం సంకల్పం చెయ్యాలి. మంచిగా ఉన్నారు, విద్యార్థులు కూడా మంచివారే. వారు కూడా మంచి ఉల్లాస ఉత్సాహాలను కలిగి ఉండటం బాప్‌దాదా చూసారు. ఎక్కడ ఉల్లాస ఉత్సాహాలు ఉంటాయో అక్కడ సఫలత తప్పక ఉండనే ఉంటుంది. బాప్‌దాదా పంజాబ్ పులి అంటారు కదా. మరి పంజాబ్ పులి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పంజాబ్ వారసులను తీసుకురావడంలో నంబరు వన్ తీసుకోండి. ఇప్పుడు ఈ మార్జిన్ అయితే ఉంది. బాగుంది. ఇప్పుడు లభించిన ఈ అవకాశంతో శక్తి కూడా నిండుతుంది. ఒక్కటే జోన్ ఆల్‌రౌండ్ సేవ చెయ్యడానికి నిమిత్తమయినందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అవకాశమూ లభిస్తుంది మరియు భాగ్యము కూడా తయారవుతుంది. ఇప్పటివరకు ఏ జోన్లు అయితే చేసాయో, మెజారిటీ అందరూ సంతుష్టంగానే తిరిగి వెళ్ళారు కదా? అవునా? రిపోర్టు సక్రమంగా ఇస్తున్నాముకదా? అచ్ఛా. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా.

**నాలుగు వింగ్స్ మీటింగ్ ఉంది:-** (స్పార్క్, మీడియా, స్పోర్ట్స్, ధార్మిక) అచ్ఛా, ఈ నాలుగు వింగ్స్ కూడా సేవకు ఎంతగానో సహయోగము చేస్తున్నాయి, ఇకముందు కూడా చేస్తూనే ఉంటాయి ఎందుకంటే నాలుగు వింగ్స్ అనేకులను కనెక్షనెలోకి తీసుకురాగలవు. మీడియా అయితే ఇప్పుడు ఇంటింటికి సందేశాన్ని అందించే ప్లాన్ మంచిగా చేస్తుంది. ఒకరికొకరు సహయోగులుగా అయ్యి ముందుకు వెళ్ళారు, వెళ్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఇప్పుడు సమయానుసారంగా ప్రతి ఆత్మకు తన తండ్రినుండి వారసత్వాన్ని తీసుకోవాలన్న ప్రేరణ కలగాలి. వింటారు చాలామంది, కానీ ఎంతమంది వారసులుగా అయ్యారు? మీడియా ద్వారా ఎంతమంది వారసులుగా అయ్యారు? ఆ లిస్టు రావాలి. పభావం మంచిగా ఉంది అని బాప్‌దాదా విన్నారు. విద్యార్థులు కూడా పెరుగుతున్నారు కానీ లిస్టును వ్రాయండి. ప్రతి సెంటరులో, ప్రతి జోన్‌లో మీడియా సేవ ద్వారా ఎంతమంది వెలువడ్డారు అని లిస్టు తీయండి. అలాగే మిగతా వర్గాలవారు కూడా లిస్టును తయారు చెయ్యండి. కొంతమంది ఈరోజు లిస్టును కూడా ఇచ్చారు. కనెక్షన్‌లోకి వచ్చేవారు, వి.ఐ.పీల లిస్టును ఇచ్చారు. ఇప్పుడు వారి సంగతన చేసి వారికి ఉల్లాస ఉత్సాహాలను ఇచ్చి ముందుకు పంపండి. కనెక్షన్‌లో అయితే వస్తున్నారు కానీ భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమం చెయ్యాలంటే ఆ సంపర్కంలో ఉన్నవారికి కూడా వారు ఏమి చెయ్యాలో అర్థం కావాలి. విన్నారా? కానీ ముందుకు వెళ్ళాలి అన్న స్పష్టీకరణ వినిపించండి. ఈ వర్గంలో ఎంతమంది యాడ్ అవుతున్నారో వ్రాయండి. ఉంటారు, కానీ ఎంతమంది అని తెలియదు. ఇకపోతే బాప్‌దాదా అన్ని వింగ్స్‌వారికి అభినందనలు తెలుపుతున్నారు. సేవా వృద్ధి కోసం వింగ్స్ ప్రయత్నం కూడా చాలా చక్కగా ఉంది. వృద్ధికోసం ప్లాన్‌ను కూడా తయారు చేసారు. నాలుగు వర్గాలవారు సేవను మంచిగా చేస్తున్నారు ఎందుకంటే మాకూ బాధ్యత ఉంది అని వింగ్స్‌వారు భావిస్తున్నారు. మంచి ప్రయత్నం చేస్తారు. అందుకే వింగ్స్‌ను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. వింగ్స్ సేవలను ఎంతో అటెన్షన్ ఇచ్చి చేస్తున్నారు. ఇంకా కూడా ఇలా చెయ్యండి. బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ముందుకు వెళ్తున్నారు, వెళ్తూనే ఉంటారు. నాలుగు వింగ్స్ వారికి బాప్‌దాదా చెప్తున్నారు. ఏ వింగ్‌కూడా బలహీనంగా లేదు. తమ శక్తి అనుసారంగా ముందుకు వెళ్తున్నాయి. ఇకపోతే బాప్‌దాదా ఇచ్చిన పని గుర్తుండే ఉంటుంది. ప్రతి వర్గంనుండి ఒక మంచి, తెలివైన వి.ఐ.పిని ఎంచుకుని వారిని తయారు చెయ్యండి. ఇటువంటి తెలివైన వి.ఐ.పిల గ్రూపును తయారు చెయ్యండి. ఇటువంటి భిన్న భిన్న వర్గాల వారందరూ కలిసి ఒక్కొక్క విషయాన్ని స్పష్టం చెయ్యాలి. ఈ కార్యం తప్పకుండా చెయ్యండి. ఈ పని ముందున్న వారు చెయ్యగలరు, ధైర్యాన్ని ఇవ్వగలరు. ఇప్పుడు ప్రాక్టికల్‌గా బ్రహ్మకుమారీలు ఏమి కోరుకుంటున్నారు అన్న సందేశం అందరికీ అందాలి. ఈసారి 75 సంవత్సరాల సేవల ద్వారా అందరికీ బ్రహ్మకుమారీల మహత్వము తెలిసింది. 'అవసరము, చెయ్యగలరు' అని అనేంత వరకు వచ్చారు. అన్ని వర్గాల వారి సహయోగము ఉంది. కానీ పరమాత్మ వచ్చారు అని అర్థం కావాలి. ఇప్పుడింకా బ్రహ్మకుమారీల వరకే చేరుకున్నారు. పరమాత్మ వచ్చారు అని కూడా వింటారు కానీ వింటున్నంత సేపూ నషా ఉంటుంది కానీ మైదానంలో దిగే ధైర్యము ఇప్పుడింకా వస్తూ ఉంది. వస్తుంది. రావలసిందే. ఇప్పుడు బ్రహ్మకుమారీల వద్దకు వచ్చేంత ధైర్యము వచ్చింది. ఏ ప్రోగ్రామ్ అయినా డల్‌గా జరగడం లేదు. సక్సెస్ ఉంది. మొదట్లో అయితే పేరు వింటూనే పారిపోయేవారు. ఇప్పుడేమో బ్రహ్మకుమారీలు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు, విధి పూర్వకంగా చేస్తున్నారు అనేంత వరకు వచ్చింది. ఇంతటి అటెన్షన్ అయితే వచ్చింది. బాప్‌దాదా నాలుగు వింగ్స్ ఇచ్చిన పేర్లను కూడా

చూసారు. కనెక్షన్‌లో అయితే మంచిగా ఉన్నారు కానీ వారిని కొంత ముందుకు తీసుకురండి. వారి ప్రోగ్రామ్ చెయ్యండి. మనం ఏమి చెయ్యవచ్చు అని వారికి ప్లాన్ ఇవ్వండి. భూమి తయారయ్యింది ఇప్పుడు ఫలాలు రావాలి అందుకే బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కృషి చేస్తున్నందుకు సంతోషిస్తున్నారు. నాలుగు వింగ్స్‌కు అభినందనలు, అభినందనలు, అభినందనలు. మంచి పురుషార్థాన్ని చేస్తున్నారు. అచ్ఛా.

**డబుల్ విదేశీ ముఖ్య సోదరసోదరీలు వచ్చారు:–** డబుల్ విదేశీయులకు మధుబన అలంకరణ అని పేరు ఇవ్వడం జరిగింది. మధుబనంలో ఎంతో శోభను తెస్తారు. బాప్‌దాదా పిల్లల పురుషార్థము మరియు పరివర్తనను చూసి సంతోషిస్తున్నారు. మొదట్లో వై, వై (ఎందుకు, ఎందుకు) అని అనేవారు, ఇప్పుడు వాహ్! వాహ్ అని అంటున్నారు. మంచి ఛేంజ్ వచ్చింది. ఇప్పుడు ఏ విషయంలోనూ కష్టం అనిపించదు. ఏ విషయమైనా, నియమము, బాప్‌దాదా మురళిలో ఇచ్చే డైరెక్షన్లను పాటించడంలో ఎవరెడీగా ఉంటారు మరియు సహయోగం కూడా మంచిగా ఉంది. స్నేహము ఉంది కానీ దానితోపాటు సహయోగము కూడా మంచిగా ఉంది. బాప్‌దాదా రికార్డును చూసినప్పుడు అందులో గుప్త సహయోగాన్ని కూడా ఇస్తున్నారు. మనసు కూడా పెద్దదే. చిన్న మనసున్న వారు కాదు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. నలువైపుల సేవ కూడా చాలా బాగా జరుగుతుంది. బాప్‌దాదాకు రెండు కావాలి, ఒకటి, సేవలో వృద్ధి. రెండు, నిర్విఘ్నంగా ఉండాలి. ఈ రెండు విషయాలలోనూ ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. నిమిత్తమయిన వారందరూ కలిస్తే బాప్‌దాదాకు చాలా సంతోషంగా ఉంటుంది. ఒకటి, మధువనానికి అలంకారము, రెండు, వచ్చిన పరివర్తన గురించిన వివరాలు తెలుసుకోవచ్చు, అనుభవాలను కూడా వింటూ ఉంటారు. దీని వలన కూడా ప్రభావం పడటమే కాక, 'విదేశీయులే చేస్తున్నప్పుడు నేనెందుకు చెయ్యలేను' అని సంకల్పం వస్తుంది. ఉత్సాహం కలుగుతుంది. జ్వాలాముఖి యోగంలో ఇప్పుడు విదేశీయులు నంబర్‌వన్ తీసుకోండి. ఎందుకంటే విదేశీయుల సంస్కారమేమిటంటే పెట్టుకున్న లక్ష్యాన్ని ఖచ్చితంగా పూర్తి చేస్తారు. రెండు విషయాలలో నంబరు తీసుకోండి – ఒకటి, వ్యర్థము సమాప్తము మరియు రెండు, సేవలో నిర్విఘ్నము. ప్రేమ అయితే పరివారంలోని అందరికీ ఉంది. కేవలం బాప్‌దాదా ప్రేమయే కాదు, పూర్తి పరివారం యొక్క ప్రేమ ఉంది. ఇప్పుడు ఈ రెండు విషయాలలోనూ విదేశీయులు ముందుండి చూపించండి. వెళ్తారా! పెద్ద విషయమేమీ కాదు. బాప్‌దాదా విదేశాలను కూడా చుట్టి వస్తారు. ఇప్పుడింకా అనుభవి స్వరూపులుగా అయ్యి కూర్చోవడంలో ఇంకా అటెన్షన్ కావాలి ఎందుకంటే అనుభవం యొక్క అథారిటీ అన్నిటికన్నా పెద్దది. మంచి లక్ష్యంతో కూర్చుంటారు కానీ దాని ప్రభావము ఉదయం చేసే కర్మయోగంపై పడాలి, సెంటర్ వాతావరణంపై పడాలి, ఇది కొంచెం ఎడిషన్ చెయ్యండి. ఇకపోతే బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధైర్యాన్ని విడిచి పెట్టరు. ధైర్యమును ఉంచుతారు మరియు ఒకరికొకరు కూడా ధైర్యాన్ని ఇచ్చుకుంటూ నడుస్తున్నారు మరియు బాబా కూడా సహాయం చేస్తారు. ఇందులో ముందంజ వేయండి. ముందు మేము అవుతాము. మేము ఇందుకు నిమిత్తంగా అయ్యి చూపిస్తాము అని అనండి. మంచిది. బాప్‌దాదా సంతోషంగానూ ఉన్నారు, సంతోషంగా లేరు కూడా.

టీచర్లను చూసి సంతోషిస్తున్నారు. ధైర్యమునుంచి, ధైర్యమును ఇతరులకు ఇచ్చి ముందుకు సాగుతున్నారు. విశేషంగా టీచర్లు ఒకచోట చేరినప్పుడు బాప్‌దాదాకు ఆ దృశ్యం చాలా ఇష్టము. అన్ని విషయాలు స్పష్టమవుతాయి. ఉల్లాస ఉత్సాహాలను నింపుకుని కూడా వెళ్తారు. మిమ్మల్ని చూసి ఉత్సాహము వస్తుంది. మంచిది. ఒక్కొక్క రత్నానికి బాప్‌దాదా విశేషంగా హృదయపూర్వక ప్రేమతో పాటు ఉల్లాస ఉత్సాహాల అల ఇస్తున్నారు. అచ్ఛా.

అందరూ స్వయానికి ప్రియస్మృతులను తీసుకున్నారా లేక ఇది కేవలం వింగ్స్‌వారికి మరియు డబుల్ విదేశీయులకే అనుకుంటున్నారా? అందరినీ బాప్‌దాదా చూస్తున్నారు. అందరిపై దృష్టిని సారిస్తున్నారు మరియు దృష్టితో ప్రియస్మృతులను తెలుపుతున్నారు. అచ్ఛా.

ఈరోజు మొదటి సారిగా వచ్చినవారు లేవండి. మొదటిసారి వచ్చారు కనుక అద్భుతం చేసి చూపించండి. ఏ అద్భుతాన్ని చేస్తారు? లాస్ట్ సో ఫాస్ట్ మరియు ఫస్ట్ వచ్చి చూపించండి. వీలవుతుంది, ఇటువంటి రత్నాలు కూడా వెలువడుతాయి. బాప్‌దాదా సహకారం అందరికీ ఉంటుంది. తీవ్ర పురుషార్థం, రాగానే తీవ్ర పురుషార్థము, సాధారణ పురుషార్థం కాదు. చెయ్యాల్సిందే, అవ్వాల్సిందే. ముందుకు వెళ్ళవలసిందే. ఈ దృఢ సంకల్పాన్ని ఉంచండి మరియు ఉదాహరణగా తయారవ్వాలి. సమయంకంటే ముందే వచ్చినందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. వారసత్వానికి అధికారులుగా అయితే అయ్యారు కదా. అచ్ఛా, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇక్కడకు స్వాగతం కానీ మీ సీజన్ కదా, కనుక అందరికంటే ముందుకు వెళ్ళి చూపించండి. మేము వెనుక వచ్చామే అని ఆలోచించవద్దు, ఇంకా ముందుకు వెళ్ళాలి. బాప్‌దాదా మరియు డ్రామా సహకారం లభిస్తుంది. బాగుంది. చూడండి, ఎంతమంది వచ్చారో! సగం క్లాస్ వీరితోటే ఉంది. బాప్‌దాదానైతే గుర్తు పట్టారు. వారసత్వానికి అధికారులుగా అయ్యారు. అందరికీ బాప్‌దాదా మరియు

పరివారం యొక్క అభినందనలు, అభినందనలు మరియు అభినందనలు.

**మోహిని అక్కయ్యతో:-** సంగఠన ఉంది కదా, ఇందులో ఉత్సాహము కలుగుతుంది. ఉత్సాహం వచ్చినప్పుడు చూసుకోకుండా చేసేస్తారు, అది కొంచెం చెయ్యద్దు. మిమ్మల్ని మీరు సంభాళించుకోండి. సహకారం అయితే ఉంది. మంచిగా అయిపోతారు. మీ ఆరోగ్యాన్ని చూసుకుని అడుగులు వేయండి. నిశ్చింతగా ఉండండి.

**దాదీ జానకితో:-** చాలా మంచిగా అందరినీ రిఫ్రెష్ చేస్తున్నారు. చెయ్యవలసిందే. (చేయించేవారు చేయిస్తున్నారు) వారైతే ఉండనే ఉన్నారు కానీ నేనే చేస్తున్నాను అని రానివ్వకండి. మంచి పాత్రను వహిస్తున్నారు. (హంసా అక్కయ్యతో) మీరు కూడా పాత్రను మంచిగా పోషిస్తున్నారు. అందరూ సంతోషిస్తున్నారు.

**పర్‌దాదీతో:-** మీరు కూడా ఒక ఉదాహరణ. మిమ్మల్ని చూస్తే అందరికీ బ్రహ్మా బాబా గుర్తుకు వస్తారు. కష్టమేమీ లేదు కదా! ఇలాగే ఉండండి. మంచిగా ఉన్నారు, మంచిగా ఉంటారు.

**రమేష్ అన్నయ్యతో:-** మంచిది. కానీ ఆరోగ్యాన్ని కూడా చూసుకోండి. టూ మచ్‌లోకి వెళ్ళకండి. ఎందుకంటే ముమ్ముందు ఎంతో పని చెయ్యాలి. కేవలం స్టూడియో పని కాదు. ఇంకా కూడా మీరు ఎంతో చెయ్యాల్సి ఉంది అందుకు ఆరోగ్యం చూసుకోండి. (సోలార్ సేవ జరుగుతుంది) సోలార్ కోసం, మీరు పత్రిక కోసం తీసుకున్నట్లుగా దీనికీ తీసుకోవడం వీలవ్వదా? పెద్ద పెద్ద ఫర్మ్‌లు ఎక్కడైతే వారు ఎడ్వర్‌టైజ్ కోసం తీసుకుంటారో, అలాగే ఇక్కడ కూడా చాలా కనెక్షన్లకు దీని గురించి తెలియదు. వారి వద్దకువెళ్ళి తీసుకోవచ్చు ఎందుకంటే ఇది సేవ. తిని త్రాగే పని కాదు కదా ఇది. ఎవ్వరూ తాము తినడానికి, ఉండటానికి తీసుకోరు. ఇది సేవ. ఇలా చేసి చూడండి.

**కిచెన్ కూడా తయారవుతుందని నిర్వైర్ అన్నయ్య చెప్పారు:-** అయిపోతుంది.

**ముగ్గురు అన్నయ్యలతో:-** బాధ్యతగా భావించి పరస్పరంలో సలహాను తీసుకోండి. ఒకవేళ ఏదైనా సలహాలో తేడా ఉంటే ఒకరికొకరు స్పష్టం చేసుకుని కలిసి ఒక సలహాకు వచ్చి వీరి (దాదీలు) ముందుంచండి. ఇది బాధ్యతగా భావించండి.

**మీటింగ్‌లో సేవ కోసం ఏ లక్ష్యాన్ని పెట్టాలి:-** సేవలో ఇప్పుడు మార్పు ఏమి రావాలంటే ఇతరులు మీకు ఆహ్వానాన్ని పంపాలి. ఎంతోమందికి మీరు సేవను చేసారు. ఇప్పుడు వారు చెయ్యవచ్చు. స్టేజి ఇస్తే మీరు వెళ్ళి సేవ చేసే విధంగా ఉండాలి. మన స్టేజిపై అయితే చాలా చేసారు, రిజల్టు కూడా బాగుంది. ఇప్పుడు కొద్దిగా ఛేంజ్ చేసి చూడండి.

**(ఇంటింటికీ సందేశాన్ని చేర్చడానికి సాధనము మీడియానేనా)** అది మీడియానే. కొద్దిగా పద్ధతి ప్రకారంగా ఉండాలి. ఇంతగా టి.వీ గురించి తీసుకున్నారు, అందులో ఎంతో చేస్తున్నారు. దాని రిజల్టు ఏమిటి? (సగం మంది క్రొత్తవారు టి.వి చూసే వస్తున్నారు) మంచిది. అది అందరికీ తెలియాలి. లేకపోతే ఏమి జరుగుతుందో అని అనుకుంటారు. దాని సమాచారం కొంత కావాలి. ఆ రిజల్టు అందరికీ తెలియాలి. అప్పుడు ఉల్లాసం వస్తుంది. తెలియకపోతే, జరుగుతుంది, నడుస్తుంది అన్నట్లు ఉంటుంది. **(గీతా భగవంతుడు కోసం బృజ్ మోహన్ అన్నయ్య అడిగారు) -** అదైతే మీకు ఇచ్చాము కదా పని. ముందుగా నలుగురు, ఐదుగురు, ముఖ్యమైనవారిని ఒక చోటకు తీసుకురండి. నలుగురు, ఐదుగురు అయితే వస్తారు. వారిని కొద్దిగా తయారు చేసి వారితో మీటింగ్ చెయ్యండి. వారి అభిప్రాయము ఏమిటో తెలుసుకోండి. మేము అనుకుంటున్నది ఎలా వీలవుతుంది, వారినే నిమిత్తం చెయ్యండి. **(రమేష్ అన్నయ్యతో)** ఆరోగ్యం జాగ్రత్త.

**విదేశీ ముఖ్య సోదరీలతో:-** మంచిది, ఒకరికొకరు ఉత్సాహాన్ని ఇచ్చుకుంటున్నారు. కొద్దిగా వారి పట్ల శ్రద్ధ వహిస్తే మంచిగా అయిపోతారు. తిరగండి, లేక ఎవరినైనా పంపండి. పంపిస్తూ ఉంటే వారికీ ఉత్సాహంగా ఉంటుంది మరియు ముందుకు వెళ్తారు. నిర్విఘ్నంగా ఉన్నామన్న సమాచారము బాగుంది. కలిసి ఉంటే ఇటువంటి శుభవార్తలను అందరికీ వినిపించండి. ఒకచోట 8 సెంటర్లు ఉన్నాయి, అవన్నీ మంచిగా జరుగుతున్నాయి. ధైర్యముంది. ఈ సమాచారాన్ని అందరికీ వినిపించండి.

**గాయత్రి పూలను పంపారు, పూర్తి పరివారము స్మృతిని పంపారు:-** రెండు, నాలుగు పరివారాలు చాలా భాగ్యశాలి. వారి (వజీహా) ఆరోగ్యం బాగాలేదు కదా, కానీ లాస్ట్ వచ్చి ఫాస్ట్ వెళ్ళారు. ఇలా మంచివారు వెలువడ్డారు. బాగుంది. చూడండి, మీరందరూ భారతీయులే. అందరూ భారతవాసులే. హెడ్ అయితే మీరే కదా.

# "ఇంటి గేటును తెరిచేందుకు అనంతమైన వైరాగ్యవృత్తిద్వారా దేహ-అభిమానపు 'నేను' అన్నదానిని త్యాగము చెయ్యండి, బర్త్ డే రోజు దృఢతద్వారా చెప్పటము మరియు చెయ్యటమును ఒక్కటిగా చేసి సఫలతామూర్తులుగా అవ్వండి"

ఈరోజు బాప్‌దాదా నలువైపుల గల పిల్లలను చూసి హర్షితులవుతున్నారు. నలువైపులనుండి వాహ్ బాబా, వాహ్ అన్న హృదయధ్వనియే వస్తూ ఉంది. బాబా హృదయమునుండి కూడా వాహ్ పిల్లలూ, వాహ్ అన్న ధ్వనియే వస్తుంది. ఈరోజు అందరూ చాలా ఉల్లాస-ఉత్సాహాలతో దివ్యజన్మపు సంతోషాన్ని జరుపుకుంటున్నారు, తోడుగా బాబాకూడా పిల్లల సంతోషాన్ని జరుపుతున్నారు. ఈరోజు తండ్రి మరియు పిల్లల ఇరువురి జన్మదినము, ఇది విచిత్ర జయంతి కలిగిన రోజు.కనుక మీరందరుకూడా అభినందనలను ఇస్తున్నారుకూడా మరియు తీసుకుంటున్నారుకూడా ఎందుకంటే బాబా జన్మను తీసుకున్నదే యజ్ఞమును రచించేందు కొరకు. కావున యజ్ఞములో బ్రాహ్మణ పిల్లలుకూడా కావాలి. కావున తండ్రి మరియు పిల్లల జయంతి కలసిన జయంతి ఇది ఒక్క జయంతియే. కావున ఈ శివ జయంతిని వజ్రతుల్య జయంతి అని అంటారు. పిల్లలు ప్రతిఒక్కరూ ఎంత స్నేహముతో అభినందనలను ఇచ్చేందుకు వచ్చారు అన్నదానిని బాబా చూస్తున్నారు మరియు బాబాకూడా అభినందనలను ఇచ్చేందుకు వచ్చారు. ఈ జయంతి అతి స్నేహము గల జయంతి. స్నేహీ పిల్లలు, స్నేహీ తండ్రి మరియు స్నేహ జయంతి.

బాప్‌దాదా వద్దకు నలువైపుల గల దేశ, విదేశములలోని పిల్లలందరి స్నేహము చేరుకుంటూ ఉంది. బాబా ప్రతి ఒక్క స్నేహీ పిల్లలకు పదమాగుణ స్నేహముతో నిండిన అభినందనలను ఇస్తున్నారు. ఈ స్నేహము ప్రతి పిల్లవాడిని సహజ కర్మయోగిగా చేయించేటటువంటిది. ఈ స్నేహము సదా సహజముగా చేయించేటటువంటిది. శక్తిశాలిగా చేసేటటువంటిది. బాప్‌దాదాది ఒంటరి జన్మదినము కాదు ఎందుకంటే బాబా ఎల్లప్పుడూ పిల్లలతోటి ఉండేవారు. తోడుగా ఉంటారు, తోడుగా నడుస్తారు, తోడుగా రాజ్యము చేస్తారు. మీ అందరిదీ ఇదే ప్రతిజ్ఞ కదా! తోడుగా ఉండాలి, తోడుగా ఎగరాలి మరియు తోడుగా రాజ్యము చెయ్యాలి!

బాప్‌దాదాకు ఈరోజు మీ భక్తులుకూడా విశేషంగా గుర్తుకు వస్తున్నారు ఎందుకంటే మీరు దేనిని చేసారో దానిని మీ భక్తులు చాలా మంచిగా కాపీ చేసారు ఎందుకంటే ద్వాపరయుగములో పరంధామమునుండి మొదట-మొదటగా వచ్చారు కనుక జన్మ సదా సతోప్రధానముగా ఉంటుంది కావున వారు కాపీకూడా చాలా మంచిగా చేసారు. కావున ఈరోజు పిల్లలతోపాటు మీ భక్తులుకూడా గుర్తు వస్తున్నారు. వతనములో అయితే ఈరోజు అమృతవేళనుండి చాలామంది పిల్లల ప్రకాశము ఉండింది. నేను బాప్‌దాదాకు నా అభినందనలను ఇస్తాను మరియు బాప్‌దాదాకూడా పిల్లల ప్రతిఒక్కరి అభినందనలను చాలా స్నేహముతో స్వీకరించారు అని ప్రతిఒక్కరూ అర్థం చేసుకున్నారు. కావున ఈరోజు వతనములో ఈ మేళా ఉండింది. ఒకవైపు పిల్లలైన మీరు ఉన్నారు, మరొకవైపు అడ్వాన్స్‌పార్టీలోకి వెళ్ళి ఉన్న మీ సహచరులు వచ్చి ఉన్నారు. దాదీలు మరియు అనన్య సోదరుల లిస్ట్ చాలా పెద్దగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ప్రతి ఒక్క దాదీకూడా బాప్‌దాదాకు అభినందనలను తెలిపారు, దానికి తోడుగా భాగ్యవంత పిల్లలైన మీకుకూడా అభినందనలను తెలిపారు. కావున వతనములో ఈరోజు అభినందనల మేళా ఉండింది. విశేషంగా అడ్వాన్స్‌పార్టీకి చెందిన దాదీలందరు మరియు సోదరులు విశేషంగా నిమిత్తమై తోడుగా ఉండే ఆత్మలందరినీ గుర్తు చేస్తూ చాలా హృదయపూర్వక అభినందనలను ఇస్తూ ఉండినారు. కావున అందరి తరపునుండికూడా బాప్‌దాదా మీకందరికీ అభినందనలను ఇస్తున్నారు. స్వీకరించారా? ఇప్పుడు విశేషంగా అందరు సోదరీ సోదరులకు ఒకటే శబ్దము ఉంది అది - ఇప్పుడు ఇంటి గేటును ఎప్పుడు తెరుస్తారు? విశేషంగా దీదీ, దాదీలు ఇలా చెప్పారు - ఇంటికి వెళ్ళేందుకు ఏ తారీఖును ఫిక్స్ చేసారు అని మా సఖులను, సోదరులను మావైపునుండి అడగండి. అందరూ కలిసే వెళ్తారు కదా! విడి విడిగా అయితే వెళ్ళరు కదా? తలుపును తెరిచేందుకు అందరూ కలిసి హాజరవుతారు. వారు డేట్‌ను అడిగారు. బాప్‌దాదా నవ్వారు ఎందుకంటే ఇప్పుడు గేటును తెరిచేందుకు **పిల్లలందరికీ అనంతమైన వైరాగ్యవృత్తి అవసరము అని తండ్రికూడా కోరుకుంటున్నారు. గేటును తెరిచేందుకు ఇదే తాళపుచెవి**. బాప్‌దాదా అయితే ఎల్లప్పుడూ ఇలా అంటూ ఉంటారు - అనంతమైన వైరాగిగా అయ్యి వ్యర్థ సంకల్పము మరియు వ్యర్థ సమయము, రెండిటినీ కలిపి అతి త్వరగా త్యాగము చెయ్యాలి అనగా అనంతమైన వైరాగిగా అవ్వాలి ఎందుకంటే అన్నింటికన్నా పెద్ద విఘ్నము దేహ-అభిమానము అన్నది బాప్‌దాదా చూసారు.ఈ దేహ-అభిమానమును త్యాగము చెయ్యటము, మరియు నడుస్తూ-తిరుగుతూ దేహీ-అభిమానిగా అవ్వటము, ఇదే అనంతమైన వైరాగ్యము.

నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా అని అయితే అందరూ అంటారు. ఎప్పుడైతే హృదయమునుండి నా అని అంటారో, ఈ దేహ-అభిమానపు "నేను" అన్న రూపములోకి వచ్చే ఈ దేహ-అభిమానము, బాబా ఎల్లప్పుడూ ఇలా అంటుంటారు - ఈ "నేను" అన్న భానము ఏదైతే వచ్చేస్తుందో, నేను ఏదైతే చేస్తానో, నేను ఏదైతే అంటానో అదే కరెక్ట్ అనుకుంటారు. ఒక నేను అన్నది సాధారణమైనది, నేను ఆత్మను మరియు ఇది నా శరీరము. మరొక సూక్ష్మమైన నేను, ఏది వినిపించారో దానిని నేను చేసాను, నేను దీనిని చెయ్యగలను, నేనే కరెక్ట్, ఇటువంటి సూక్ష్మమైన నేను అన్నదానిని సమాప్తము చెయ్యాలి. దేహ-అభిమానము ఈ రూపములో వస్తుంది. కావున ఈరోజు బాప్‌దాదా ఎవరైతే తండ్రి విశేషతలనుకూడా నావిగా భావించి 'నేను' అన్న భానమును ఉంచుతారో, అటువంటి సూక్ష్మమైన నేను అన్నదానిని సమాప్తము చెయ్యాలి అని అంటున్నారు. చూడండి, స్మృతిచిహ్నాలను ఏదైతే తయారుచేస్తారో అందులోకూడా బలిని ఇచ్చేటప్పుడు స్వయాన్ని బలి ఇచ్చుకోరు కానీ దేనిని బలి ఇస్తారు? మేకను. మేకను ఎందుకు అన్వేషించారు? ఎందుకంటే మేక మే మే అనే అంటుంది. భక్తులు చాలా మంచిగా కాపీ చేసారు. మరి ఈరోజు ఈ దేహ-అభిమానపు నేను అన్నదానిని పురుషార్థము చేసి సమాప్తము చెయ్యగలరా? తండ్రి పుట్టినరోజుకు వచ్చారు, కనుక ఏదైనా కానుకనైతే ఇస్తారు కదా! మరి బాబాకు వేరే ఇతర ఏ కానుక అవసరము లేదు, ఈ సూక్ష్మమైన మైపన్(నాది అన్న భావము)ను, ఈ కానుకనే ఈ జన్మదినమునాడు తండ్రికి కానుకగా ఇవ్వండి అని తండ్రి అంటారు. ఇవ్వగలరా? ఇస్తారా? ధైర్యము ఉందా? ధైర్యము ఉందా? చేతులెత్తండి. చేతులెత్తి అయితే సంతోషపరిచారు. చేతులెత్తారు అంటే కానుకను ఇచ్చేసారు కదా! ఇచ్చేసిన కానుకను ఎవరైనా తిరిగి తీసుకుంటారా? బాబా, మేము కోరుకోలేదు కానీ వచ్చేస్తుంది అని చాలామంది పిల్లలు అంటారు. కారణము ఏమిటి? ఒకవేళ కారణమును అడిగినట్లయితే చాలా మంచి సమాధానాన్ని ఇస్తారు. ఇలా అంటారు- తెలుసుకూడా, ఒప్పుకుంటాముకూడా కానీ ఏం చెయ్యాలి? తిరిగి వాపస్ వచ్చేస్తుంది. ఆలోచించండి! ఒకవేళ ఇచ్చేసిన వస్తువు మరల మీవద్దకు వచ్చినట్లయితే దానిని మీవద్ద ఉంచుకుంటారా? ఒకవేళ మీరు హృదయపూర్వకంగా ఇచ్చారు, ఒకవేళ తిరిగి వచ్చిందనుకోండి, దానిని మీవద్ద ఉంచుకుంటారా? కారణము ఏమిటి? తండ్రిపై ప్రేమ ఉంది కదా, ప్రేమ ఉన్న కారణంగా బాబా ఏదైతే చెప్తారో దానిని చెయ్యాలని అనుకుంటారు, ఈ రిజల్టు బాబావద్దకుకూడా వస్తుంది కానీ ఏమిటంటే, దృఢత తక్కువగా ఉంది, దృఢతను ఉపయోగించండి. సంకల్పము చేస్తారు కానీ ఒకటేమో సంకల్పము చెయ్యటము, మరొకటి దృఢ సంకల్పము చెయ్యటము. కావున పదే-పదే చేసిన సంకల్పములో దృఢతను తీసుకురావటము, ఈ అటెన్షన్ తక్కువగా ఉంది. దృఢత సఫలతకు తాళపు చెవి. మరి ఈరోజు ఏం చేస్తారు? సంకల్పము చేస్తారా లేక దృఢ సంకల్పము చేస్తారా? ఒకవేళ మీది దృఢ సంకల్పము అయినట్లయితే దానికి గుర్తు దృఢత సఫలతకు తాళపు చెవి. తాళపు చెవిని ఉపయోగించడంలో లోపము ఉంటుంది కావున సంపూర్ణ సఫలత లభించదు.

ఈరోజు బాప్‌దాదా పిల్లల పుట్టినరోజు, తండ్రి పుట్టినరోజుకూడా. మరి ఇది విశేషమైన రోజు కదా! మొత్తము కల్పమంతటిలో తండ్రి, పిల్లలు ఒకే సమయములో జన్మించటము, ఈ పుట్టినరోజు విశేషత ఇదే. ఈరోజు తండ్రి దీనినే కోరుకుంటున్నారు - పిల్లలు ప్రతిఒక్కరూ ఈరోజు తమ హృదయాలలో దృఢతను తీసుకువచ్చి మేము వ్యర్థ సంకల్పము మరియు వ్యర్థ సమయమునుండి రక్షించుకుంటాము అని ఈ దృఢ సంకల్పమును చెయ్యాలి, ఎందుకంటే మొత్తము దినమును అటెన్షన్‌తో పరిశీలించుకున్నట్లయితే మధ్య-మధ్యలో సమయము మరియు సంకల్పము వ్యర్థముగా పోతాయి. బాప్‌దాదా అయితే అందరి రిజిస్టర్‌ను చూస్తారు కదా! వాటిని రక్షించటము అనగా సమాప్తి సమయమును సమీపముగా తీసుకురావటము. తయారుగా ఉన్నారా? ఇప్పుడు చెప్పినాకూడా వచ్చేస్తుంది, ఏం చెయ్యాలి? వ్యర్థముయొక్క పని రావటము, మరి మీ పని ఏమిటి? కూర్చోపెట్టడమా? కూర్చోపెట్టారు కనుకనే అది కూడా ఇంటిని తయారుచేసుకుంది. దృఢత లేదు అని అదికూడా అర్థం చేసుకుంది కావున ఈ స్నేహపురోజున అందరి హృదయాలలో ఇప్పుడు ఏముంది? అమృతవేళనుండి ఈరోజు అందరి హృదయాలలో పదే-పదే ఏం వస్తుంది? నా బాబా, నా బాబా, నా బాబా. తండ్రి హృదయములోకూడా నా పిల్లలు, నా పిల్లలు, నా పిల్లలు..... మెజారిటీ తండ్రి స్మృతిలో ఉన్నారు, రోజు ప్రభావము ఉంది, బాప్‌దాదా నోట్ చేసారు. స్నేహపురోజు అయిన కారణంగా పదే-పదే అందరికీ నా బాబా, నా బాబా అన్నది చాలా సమయము గుర్తు ఉండింది. అంతేనా! ఇందులో చేతులెత్తండి. నేటి విషయము. నా బాబా గుర్తు ఉందా? మరేదైనా గుర్తు ఉందా? లేదు కదా? అలా అలా చేతులెత్తుతున్నారు, చాలా మంచిది. ప్రతిరోజూ పదే-పదే పరిశీలించుకోండి, సంగమయుగములోని ప్రతిరోజు స్నేహ దివసము. ఈరోజు విశేషదినమైన కారణంగా ఎక్కువగా గుర్తు ఉంది కదా! అలాగే అమృతవేళ దీనిని స్మృతిలో ఉంచుకోండి - సంగమయుగములోని ఒక్కొక్క దినము ఎంత గొప్పది! ఒక్క చిన్నని జన్మలో 21 జన్మల ప్రాప్తి గ్యారంటీ. మరి ఒక్కొక్క రోజుకు ఎంతటి మహత్వము ఉంది! ఎక్కడి 21 జన్మలు మరియు ఎక్కడి ఈ చిన్నని ఒక్క జన్మ.

కనుక బాప్‌దాదా ఈరోజు పిల్లలైన మీవద్దనుండి పుట్టినరోజుకు ఈ కానుకను కోరుకుంటున్నారు. కానుకను ఇస్తారా? ఇస్తారా? చూస్తాము, చేస్తాములే అని కాదు. చెయ్యాల్సిందే. ఏమైనా కానీ త్యాగమంటే త్యాగమే. ఇది త్యాగము కాదు కానీ భాగ్యము. మరి ఒకవేళ సరిగ్గా చేతులెత్తినట్లయితే ఈరోజు మహత్వపూర్ణక దినమైంది కదా! ఇప్పటినుండి మీ ముఖముపై వ్యర్థముయొక్క సమాప్తి మరియు సదా స్మృతి స్వరూపపు ప్రకాశము ముఖము మరియు నడవడికలో రావాలి. మాయ మాటలైన ఏమిటి, ఎందుకు, ఎప్పుడు, ఎలా.... ఇవి సమాప్తమైపోవాలి, అప్పుడే ముఖము మరియు నడవడిక సేవ చేస్తాయి. ఇప్పుడు ఎక్కువ ప్రభావము భాషణలది ఉంది. భాషణలు చాలా మంచిగా చేస్తున్నందుకు బాప్‌దాదాకు సంతోషము ఉంది కానీ దినప్రతిదినము ఏవిధంగా ఇప్పుడు ఈ భాషణలద్వారా, వాణిద్వారా సేవయొక్క ఉల్లాస-ఉత్సాహాలను చాలా మంచిగా ఉంచారు మరియు సఫలతనుకూడా పొందారో, అలాగే ఇప్పుడు సమయప్రమాణంగా ఎక్కువ సేవ మీ ముఖము మరియు నడవడికద్వారా ఉంటుంది. దాని అభ్యాసము, ఏవిధంగా భాషణల అభ్యాసమును చేస్తూ-చేస్తూ చాలా తెలివైనవారుగా అయిపోయారు కదా! అలా ఇప్పుడు ముఖము మరియు నడవడికద్వారా ఎవరికైనాకూడా సంతోషపు వరదానమును ఇవ్వండి, ఈ అభ్యాసమును చెయ్యండి ఎందుకంటే సమయము తక్కువగా లభిస్తుంది కావున సమయము మరియు సంకల్పమునకు మహత్వమును ఉంచుతూ ముందుకు వెళ్తూ ఉండండి. అంతా అకస్మాత్తుగా అయ్యేది ఉంది కావున పుట్టినరోజు అయితే గుర్తు ఉంటుంది కదా! పుట్టినరోజు రావాలి, రావాలి అని ఎంత సమయము గుర్తు వచ్చింది? బాప్‌దాదా రావాలి, రావాలి, కలవాలి, దీనిని ఎంత సమయమునుండి గుర్తు ఉంచుకున్నారు? ఇప్పుడు ఈ సంకల్పమును చెయ్యండి, దృఢతద్వారా వ్యర్థ సమయము మరియు వ్యర్థ సంకల్పములను సమాప్తము చెయ్యాలి. నా బాబా, నా బాబా అనేదానిని మనసులో ఉంచుకుంటూ, చెప్పటము వేరే సంగతి కానీ హృదయములో ఇముడ్చుకోవటము, హృదయానికి చెందిన విషయము ఎప్పుడూ మర్చిపోరు. నోటినుండి వచ్చే విషయము మర్చిపోవచ్చు కానీ హృదయానికి చెందిన విషయము, అది మంచిదైనా, చెడుదైనా రెండింటినీ మర్చిపోరు. మరి ఈరోజు బాప్‌దాదాకు కానుకనైతే ఇచ్చారు కదా! రెండు చేతులెత్తండి. అరే, వాహ్! ఈ ఫోటోను తియ్యండి. బాప్‌దాదా కేవలము చేతులను చూడరు, బాప్‌దాదా మీ హృదయాలను చూస్తున్నారు.

మరి నేటి కానుకను మీకుకూడా ఇచ్చారు మరియు తండ్రికికూడా ఇచ్చారు. ఒకవేళ మీ వ్యర్థ సమయము మరియు సంకల్పములనుండి రక్షింపబడినట్లయితే మీ రోజు ఎలా గడుస్తుంది? సదా అదృష్టవంతులు మరియు ఆనందము కలవారిగా అయిపోతారు. కావున ఇప్పుడు అమృతవేళ బాప్‌దాదాతో మిలనమును జరుపుకున్న తరువాత ఈ సంకల్పమును రోజూ స్మృతిలోకి తీసుకురావాలి మరియు మొత్తము రోజంతటిలో మధ్యమధ్యలో పరిశీలించుకోవాలి. బాప్‌దాదా టైమ్‌ను ఫిక్స్ చెయ్యరు కానీ మీరు మీ టైమ్‌ను ఫిక్స్ చేసుకోండి. మధ్యమధ్యలో పరిశీలించుకోవాలంటే, పుట్టినరోజునాడు బాప్‌దాదా ముందు ఏ ప్రతిజ్ఞనైతే చేసానో ఆ ప్రతిజ్ఞను నిలబెట్టుకుంటున్నానా? దీనిని మీకు మీరే పరిశీలించుకోండి. కోరుకోవటమైతే అందరూ కోరుకుంటారు. బాప్‌దాదా ఈరోజు అందరి ముఖాలలో ఆ, చేస్తాము, చేస్తాము, చేస్తాము అన్నదానిని చూస్తున్నారు కానీ ఈ వ్యర్థము వచ్చేస్తుంది కదా, కనుక తండ్రితో చేసిన ప్రతిజ్ఞనుకూడా మరిపింపజేస్తుంది. కనుక వ్యర్థము సమాప్తము. ఒక్క క్షణము, ఇప్పుడైనా ఒక్క క్షణము శక్తిశాలీ ఆత్మగా అయ్యి వ్యర్థమును సమాప్తము చెయ్యవలసిందే అన్న సంకల్పమును చెయ్యండి. అచ్ఛా!

బాప్‌దాదా ఒక్క పిల్లవాడినికూడా తన సమానంగా తయారుచేయించకుండా ఉండలేరు. ప్రేమ ఉంది కదా! చూడండి, ప్రేమకు గుర్తు ఈరోజు. తండ్రి మరియు పిల్లల జన్మ ఒకేరోజు ఉండటము, మొత్తము కల్పములో తండ్రి మరియు పిల్లల ఇటువంటి రోజు మరొకటి ఉండదు. తండ్రికి తన ప్రతి పిల్లవాని పట్ల హృదయపూర్వక ప్రేమ ఉంది- నా పిల్లలు, పరమాత్మ పిల్లలు, ఏ సంకల్పమును చేస్తారో ఆ సంకల్పము సఫలమైపోవాలి. ఒక్కొక్క సంకల్పములో శక్తి ఉండాలి, చెప్పటము మరియు చెయ్యటము ఒక్కటిగా ఉండాలి. అన్నారు అంటే జరగటమే. శుద్ధ సంకల్పము ఉండాలి. అప్పుడు వ్యర్థము స్వతహాగనే సమాప్తమైపోతుంది ఎందుకంటే అడ్వాన్స్‌పార్టీవారు డేట్‌ను కోరుకుంటున్నారు. మీ పెద్ద-పెద్ద దాదీలు, పెద్ద-పెద్ద సోదరులు, వారందరిపట్ల ప్రేమ అయితే ఉంది కదా! దాదీని, దీదీని, చంద్రమణిని ఎంత గుర్తు చేస్తారు? అందరి పేర్లనూ తీసుకుంటూ వెళ్ళండి. అందరినీ గుర్తు చేస్తారు. మరి వారు దేనిని కోరుకుంటున్నారో దానిని చేసి చూపించండి కదా! మరి ఈరోజు ఏ సంకల్పము ఉంది? చెప్పటము మరియు చెయ్యటము ఒక్కటిగా ఉండాలి. సరేనా! మరి ఈరోజు నలువైపుల గల పిల్లలకు బాప్‌దాదా పుట్టినరోజు కానుకగా దీనినే ఇస్తున్నారు "చెప్పటము మరియు చెయ్యటము"ను ఒక్కటి చెయ్యండి. దృఢత అనే కానుకను ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతిఒక్కరికీ ఇస్తున్నారు. శుభకార్యమును దృఢతద్వారా సఫలము చెయ్యండి.

ఇకపోతే, ఈరోజు మొదటిసారిగా ఎవరైతే వచ్చారో వారు లెయ్యండి. చేతిని ఊపండి. వచ్చే పిల్లలు వచ్చేసారు, నా బాబా అన్నది తెలుసుకున్నారు, ఇందుకు బాప్‌దాదా చాలా-చాలా అభినందనలను ఇస్తున్నారు. బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, అలజడి ఏదైతే జరిగేది ఉందో దానికి ముందే చేరుకున్నారు, అందుకు అభినందనలు. ఇప్పుడు వచ్చిన ప్రతిఒక్కరూ ఈ సంకల్పమును చెయ్యండి, దృఢమైన సంకల్పము, సాధారణ సంకల్పము కాదు, తీవ్ర పురుషార్థిగా అవ్వవలసిందే అన్న దృఢ సంకల్పమును చెయ్యండి, తీవ్ర పురుషార్థి, సాధారణ పురుషార్థి కాదు. రాబోయే మీ రాజ్యములో వస్తారు కావున సాధారణ సంకల్పమును చేసే సమయము పూర్తయిపోయింది. ఇప్పుడు తీవ్ర పురుషార్థము చేసే సమయము, ఛాన్స్(అవకాశము) ఉంది, ఛాన్స్‌ను తీసుకునే ఛాన్స్‌లర్‌లుగా అయిపోయారు. కావున బాప్‌దాదా పిల్లలు ప్రతిఒక్కరినీ చూసి సంతోషించారు మరియు ప్రతిఒక్కరికీ ఇలా చెప్తున్నారు - తీవ్ర పురుషార్థము చేసినట్లయితే తోడుగా వెళ్తారు, తోడుగా ఉంటారు. మరి అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**సేవ టర్న్ యు.పి, బనారస్ మరియు పశ్చిమ నేపాల్ వారిది** - ఆది స్థాపననుండీ యు.పి. వారు భాగ్యవంతులు ఎందుకంటే బ్రహ్మాబాబా మరియు జగదంబలు ఈ పిల్లలను కలవటానికి ఎంత సమయము వెళ్ళారో, అంత సమయము మరెవ్వరివద్దకు బాంబే మరియు ఢిల్లీని తప్పించి మరెక్కడికీ వెళ్ళలేదు. కావున అదృష్టవంతులు, బ్రహ్మాబాబా మరియు జగదంబలు అడుగు పెట్టగానే పిల్లలకు స్నేహము లభించింది. డైరెక్ట్ బ్రహ్మాబాబా మరియు జగదంబల పాలన లభించింది కావున యు.పి. వారు భాగ్యవంతులు. వీరిలో సేవయొక్క ఒక విశేషత సేవాకేంద్రాలనుకూడా బాగా తెరవటము, దీనిని బాప్‌దాదా చూసారు. చాలామంది కుమారీలకు టీచర్‌గా అయ్యే భాగ్యము లభించింది కావున చాలామంది టీచర్లు సేవలో నిమగ్నమైయున్నారు మరియు తోడుగా ధ్వనినికూడా వ్యాపింపచేసారు. ఇకపోతే బాప్‌దాదా ఇప్పుడు ఏదైతే కోరుకుంటున్నారో అదైతే మీకు తెలుసు, ఇప్పుడు బాప్‌దాదా ప్రతిఒక్క జోన్‌వారికి ఇదే చెప్తున్నారు - ఇప్పుడు వారసత్వపు క్వాలిటీ కలిగినవారిని తండ్రి ఎదురుగా తీసుకురండి. ఇప్పుడు బాప్‌దాదా అన్ని జోన్లకు ఇదే చెప్తున్నారు - ప్రతి ఒక్క జోన్‌లో లేక ప్రతి సెంటర్‌లో వారసత్వపు క్వాలిటీ కలిగినవారు ఎంతమంది ఉన్నారు అన్నదానిని బాప్‌దాదాకు తెలపాలి, ప్రతిఒక్క జోన్‌వారు, డబుల్ విదేశీవారుకూడా ప్రతి స్థానములో ఉన్న వారసత్వ పిల్లల లిస్ట్‌ను బాప్‌దాదా వద్దకు పంపాలి ఎందుకంటే సమయము సమీపముగా వస్తూ ఉంది కావున ఇప్పుడు సేవ గతిని తీవ్రము చెయ్యండి. ప్రతి జోన్‌లో రెగ్యులర్ స్టూడెంట్‌లయితే చాలామంది ఉన్నారు కానీ వారసత్వపు క్వాలిటీ కలవారు అనగా తనువు-మనసు-ధనముద్వారా, సంబంధ సంపర్కములద్వారా ప్రతి కార్యములో సహయోగిగా ఉండాలి. కేవలము మీ సెంటరు సహయోగీలే కాదు, కానీ యజ్ఞ స్నేహీ వారసులుగా ఉండాలి. వారసులుగా ఉండటము అంటే సెంటరు సేవలో చాలా మంచిగా ఉండటమే కాదు, వారసులు అంటే అర్థమే స్నేహ సహయోగము మరియు సేవాధారి. ఇలా ప్రతి ఒక్క జోన్ వారు లిస్ట్‌ను పంపాలి. మధువనములోని వారు లిస్ట్‌ను చూడాలి, తెప్పించుకోవాలి. వారసులు అని ఎవరిని అనబడుతుంది మరియు వారసులు ఏమేమి చెయ్యవలసి ఉంటుంది అన్నదానిని మరల బాప్‌దాదా రిజల్టును వినిపిస్తారు. యు.పి. వారు తమ పాత్రను పోషించటానికి ఎవరైతే వచ్చారో, వారు ఈ టర్న్ లాభాన్ని చాలా పొందారు. ప్రతిఒక్క జోన్‌వారు లాభాన్ని పొందుతారు, యూ.పి.వారు కూడా మంచి ఛాన్స్‌ను తీసుకున్నారు. అనేక ఆత్మలకు ఛాన్స్‌ను ఇప్పించారు, అందుకు అభినందనలు, అభినందనలు.

బాప్‌దాదా పిల్లలైన ప్రతిఒక్కరికీ, ఎవరైతే నిలబడ్డారో ఆ ప్రతిఒక్కరికీ పుట్టినరోజు అభినందనలను ఇస్తున్నారు మరియు దానికి తోడుగా భవిష్యత్తులో తీవ్ర పురుషార్థీ భవ అన్న వరదానమును ఇస్తున్నారు. అచ్ఛా!

**95 దేశాలనుండి 1300 మంది డబుల్ విదేశీయులు వచ్చారు** - చాలా మంచిది, మధువనానికి అలంకారమైనవారు మధువనానికి చేరుకున్నారు. డబుల్ విదేశీయులకు మధువనముపై చాలా ప్రేమ ఉంది మరియు మధువనమువారికికూడా డబుల్ ఫారినర్స్‌పై ప్రేమ ఉంది. డబుల్ ఫారినర్స్ మధువనమునకు అలంకారము. కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ ఏదైతే ఉందో దానిని అందరూ చాలా మంచిరీతిలో చేసారు. స్థలము కొంచెము తక్కువగా లభించింది, ముందు ముందు ఇదికూడా అయిపోతుంది. డబుల్ ఫారినెర్స్‌కు బాబా ఈ వరదానమును ఇస్తున్నారు - జగదంబయొక్క రెండు మాటలు, తండ్రి చెప్పటము మరియు పిల్లలు చెయ్యటము, జగదంబయొక్క ఈ కానుకను సదా గుర్తు ఉంచుకోవాలి. మురళిపై అందరికీ ప్రేమ ఉందన్నది బాప్‌దాదాకు తెలుసు, పరివారముతోటికూడా ప్రేమ ఉంది. తండ్రితోటి అయితే ఉండనే ఉంది, ఇప్పుడు మీలో ప్రతి ధారణ ఉండాలి, ప్రతి సేవలో సఫలతామూర్తులు, ప్రతిఒక్కరిలో ఈ రెండు విశేషతలూ ఉండాలి, బాప్‌దాదా సేవలో మీ దృష్టాంతాన్ని ఇచ్చి ఇతరులనుకూడా ఉల్లాసములోకి తీసుకురావాలి. అలా పురుషార్థము చేసి ఉదాహరణగా అవ్వండి. చెయ్యటంలో దృఢ సంకల్పముద్వారా సఫలతకు అధికారులుగా అవ్వండి కావున ఎగ్జాంపుల్‌గా అవ్వండి. తీవ్ర పురుషార్థిగా అయ్యే ఎగ్జాంపుల్‌గా అవ్వండి, సాధారణంగా అయితే అందరూ ఉన్నారు కానీ మీరు తీవ్ర

పురుషార్థమునకు శాంపుల్‌గా అవ్వండి, ఆశావాదులు. డబుల్ విదేశీయులలో వారు ఏదైతే అనుకుంటారో దానిని చెయ్యవలసిందే అన్న నిజ సంస్కారము ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా మీ దృష్టాంతాన్ని ఇచ్చి ఇతరులనుకూడా ఉల్లాస-ఉత్సాహాలలోకి తీసుకువచ్చేంతగా ఇప్పుడు తీవ్ర పురుషార్థమునకు అటువంటి శ్యాంపుల్‌గా అవ్వండి.ఆశావాదులు. ఏ సంకల్పమునైతే చేస్తారో దానిని చెయ్యగలరు కావున బాప్‌దాదా ఈరోజు పదమ, పదమ,పదమాల అభినందనలను ఇస్తున్నారు.

ఏమేమి చేస్తారు అన్నదానిని బాప్‌దాదా వింటారు. బాప్‌దాదా సంతోషిస్తారు మరియు మధువనపు వాయుమండలములోకి చేరుకున్నందుకుకూడా అభినందనలు, అభినందనలు, అభినందనలు.

(స్థానమును సంభాళించేవారి, సెంటరును సంభాళించేవారి మీటింగు ఉండింది, 25 సంవత్సరములనుండి సమర్పితమైయున్న 150 టీచర్ల సెరిమనీ ఉండింది) అన్ని డిపార్ట్‌మెంట్స్‌వారు కలిసి మరియు దాదీల సహయోగముద్వారా ఏదైతే ఫైనల్ చేసారో అందుకొరకు సంతోషము, తీర్పును యథార్థముగా చేసారు మరియు ముందుకు వెళ్తూ ఉంటారు. ఓంశాంతి. మీ దాదీ ఓంశాంతిని చాలాసార్లు చేయిస్తుంది కదా! అచ్ఛా!

వెనుక కూర్చున్న వారినైనా, ఒకపక్కగా కూర్చుని ఉన్నవారినైనా బాప్‌దాదా అందరినీ చూస్తున్నారు, పిల్లలు ప్రతిఒక్కరూ తీవ్ర పురుషార్థులుగా అయ్యి తమ సాంగత్యముద్వారా ఇతరులనుకూడా తీవ్ర పురుషార్థీలుగా తయారుచెయ్యగలరు. ఏ ఆత్మకయినా ఏదైనా సహయోగము అవసరమైనట్లయితే వారికి హృదయపూర్వకముగా సహయోగమును ఇచ్చి తీవ్ర పురుషార్థిగా చేస్తూ నడవండి. పిల్లలు ప్రతిఒక్కరూ తీవ్ర పురుషార్థీలు. నంబర్‌వార్ కాదు, తీవ్ర పురుషార్థులు. తక్కువలో తక్కువ మీ సంపర్కములో ఉండేవారు, రాబోయే ప్రతి స్థానము తీవ్ర పురుషార్థీ స్థానముగా అవ్వాలి. ఈ సంకల్పమునే ప్రతి ఒక్కరూ ఉంచాలి, మరల బాప్‌దాదా దీని రిజల్టును చూస్తారు. ఏ సెంటరువారైతే అందరూ తీవ్ర పురుషార్థీ స్వరూపములో ఉంటారో వారికి బాప్‌దాదా కొందరు-కొందరికి కాదు, అందరు సహచరులకు ఒక కానుకను ఇస్తారు. వీలవుతుంది కదా? లేక కష్టమా? కష్టము కాదు. తక్కువలో తక్కువ మీ స్థానమువరకైతే తయారుచెయ్యగలరు. మీ సేవాకేంద్రములనైతే తయారుచెయ్యగలరు. ఇటువంటి ఉదాహరణను బాప్‌దాదా చూడాలని కోరుకుంటున్నారు. మోహజీత్ కథ ఉంది కదా, దీనిద్వారానే మోహజీత్ లభించింది. మరి వినటానికి మంచిగా అనిపిస్తుంది కదా! అలా ఎవరిని చూసినా తీవ్ర పురుషార్థీ గ్రూప్. లక్ష్యాన్ని ఉంచండి, లక్ష్యముద్వారా లక్షణాలు రానే వస్తాయి. ప్రతిఒక్క సెంటరు సంతుష్టమణుల సెంటరు. అచ్ఛా!

ఒక్కరుకూడా వెనుక ఉండిపోకూడదని బాప్‌దాదా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. తోడుగా నడవాలి. వెనుక-వెనుక వచ్చేవారు మంచిగా అనిపించరు. తోడు ఉండాలి, చెయ్యి ఉండాలి, ఇంటికి వెళ్ళాలి కదా! రిటర్న్ జర్నీ. అందుకొరకు బ్రహ్మాబాబా ఏవిధంగా ఫరిస్తా అయ్యారో, అలా ఫాలో ఫాదర్. సాకారములో ఉంటూ ఫరిస్తా, ఎవరిని చూసినాకూడా ఫరిస్తాయే ఫరిస్తా, అప్పుడు గేట్ తెరుచుకుంటుంది. అచ్ఛా!

పిల్లలందరికీ, సదా అదృష్టవంతులు, ఆనందస్వరూపులకు ప్రియస్మృతులు.

**దాదీలతో –** (నేను బాబాతోటి ఉంటాను, సత్యయుగములోకి వెళ్ళను అని జానకిదాది అన్నారు) బ్రహ్మాబాబా తోడుగా అయితే ఉన్నారు కదా. మీ పురుషార్థమునకు గల ప్రాలబ్ధము ఏదైతే ఉందో దాని అనుభవమును చెయ్యాలి. కావున శివబాబానే ఈ సమయాన్ని ఉంచారు.

**ఈరోజు కువైట్‌కు చెందిన వజీహా వతనములోకి వెళ్ళింది –** పరమాత్మపై ప్రేమ ఉండింది కదా కనుక అందరిపట్లకూడా ప్రేమగా ఉండింది.సంబంధీకుల అదృష్టముకూడా ఉంది, వారినికూడా కనెక్షన్‌లో జోడింపచేసింది. సఫలము చెయ్యటము మరియు చేయించటములో నంబర్‌వన్‌గా ఉంది. అచ్ఛా!

ఈరోజు నీలు బిడ్డనుకూడా ప్రేమ చేస్తున్నారు, ఎందుకని? చాలా బాగా సంభాళిస్తూ ఉంది. రథముయొక్క అద్భుతముకూడా ఉంది కానీ తోడుగా వీరి అద్భుతముకూడా ఉంది కనుక మీకు అందరి ఆశీర్వాదాలు లభిస్తాయి.

**మున్ని బహన్‌తో –** బాప్‌దాదా ఎవరినైతే నిమిత్తంగా చేసారో వారు సదా నిమిత్తంగా అయ్యి కార్యమును చేస్తునారు, ఆత్మలందరికీ సుఖశాంతులు మరియు శక్తుల అనుభవమును చేయిస్తున్నారు.

ఈ ఆత్మకుకూడా (గుల్జార్ దాది) డ్రామాలో పాత్ర ఉంది, విచిత్రమైన పాత్ర మరియు ఈ రథాన్ని గురించి దాదీ ఎప్పుడూ ఇలా అనేవారు, దారిలో నడుస్తూ నడుస్తూ ఇరుక్కుపోయారు. ప్రతిఒక్కరి పాత్ర వారి వారిది, అమూల్యమైనది. అభినందనలు, అభినందనలు.

(బృజ్‌మోహన్ భాయి ఈరోజు ఈ టర్న్‌లో రాలేదు, స్మృతిని పంపారు) తండ్రి ప్రియస్మృతులను ఇవ్వండి. వారికి పదమాగుణ అభినందనలను ఇవ్వండి.(రమేష్ భాయి ఇలా అన్నారు – స్టుడియో సామాను వచ్చింది, రేపు రికార్డింగ్ చేస్తాము) మంచిది, నెమ్మది–నెమ్మదిగా అన్నీ బాగయిపోతాయి, మీరు నిశ్చింతులుగా అయ్యి చేస్తూ వెళ్ళండి.

**ఈరోజు నూతన భండారాకు ముహూర్తమును నిర్ణయించారు** – అయిపోతుంది, సుఖమైతే లభిస్తుంది కదా! (కూలీలు, మేస్త్రీలు అందరూ చాలా శ్రమపడ్డారు) వారికి ప్రియస్మృతులను ఇవ్వండి. బాప్‌దాదా చూస్తారు, పరిక్రమణ చేస్తారు, వారికి టోలీని ఇప్పించండి. (బ్రహ్మా భోజనమును తయారుచేసేవారు చాలా శ్రమ పడ్డారు)బ్రహ్మా భోజనానికి అటువంటి మహిమ ఉంది, కావున బ్రహ్మా భోజనాన్ని తయారుచేసేందుకు నిమిత్తులెవరైతే ఉన్నారో వారైతే విశేష ఆత్మలు. ఎంతగా, ఏ పని ఉన్నాగానీ హాజరైపోతారు, ఇందుకు చాలా చాలా అభినందనలు, అభినందనలు, అభినందనలు.

(ముగ్గురు అన్నయ్యలకు జన్మదిన కానుక) అభినందనలు ఎందుకంటే సదా సమయానికి ఒకరికొకరు సహయోగమును ఇచ్చుకుంటూ కార్యవ్యవహారమును ఎంత సులభతరంగా చేస్తారంటే అందులో ఇక ఎటువంటి శ్రమ పడవలసిన అవసరము ఉండదు మరియు ఏ విషయములోనూ తర్కించుకునే అవసరము ఉండదు, సహజమైపోతూ ఉంటుంది. అవుతూ ఉంది మరియు కొంచెము అటెన్షన్. అందరూ కలిసి చేస్తూ వెళ్ళండి. ఇతరుల ఆలోచనలకు గౌరవమును ఇస్తూ, ఫైనల్ చేస్తూ వెళ్ళండి ఎందుకంటే ఆలోచనలలో తేడా అయితే ఉంటుంది కానీ ఆలోచనలను కలుపుకోవాలి, కలుపుకొని సంతుష్టపడాలి మరియు సంతుష్టతను వ్యాపింపచెయ్యాలి.

**హంస అక్కయ్యతో –** సేవకే జీవితాన్ని ఇచ్చారు, మరి సేవకు ప్రతిఫలము లభించలేదా! మీకు అభినందనలైతే ఉన్నాయి. బాప్‌దాదా కలవటము అనగా అభినందనలను ఇవ్వటము. చెప్పే ఆవశ్యకతయే లేదు. మీకు సూక్ష్మముగా చాలా అభినందనలు లభిస్తూ ఉన్నాయి ఎందుకంటే రథాన్ని సంభాళిస్తూ ఉన్నావు. ఈమె (నీలు అక్కయ్య) కూడా సంభాళిస్తూ ఉంది, మీరుకూడా సంభాళిస్తూ ఉన్నారు. మరి విలువ ఉంది కదా. రోజూ అభినందనలను లభిస్తాయి అమృతవేళ ప్రతిరోజు బాబా అభినందనలను ఇస్తారు.చాలా బాగా చేస్తున్నావు.

**బావ్‌దాదా 76వ త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా జెండా ఎగురవేసారు మరియు అందరికీ అభినందలను తెలిపారు**

విశ్వ సేవ కొరకు అందరూ హృదయపూర్వకముగా జెండా ఎగురవేసే పిల్లలకు బాబాయొక్క చాలా–చాలా–చాలా–చాలా పదమ, పదమగుణ అభినందనలు.మీకైతే హృదయములో శివబాబా కూర్చుని ఉన్నారు. హృదయాభిరాముడు, ప్రతిఒక్కరి హృదయాల హృదయాభిరాముడు మరియు ఈ హృదయాభిరాముడినుండి ఎల్లప్పుడూ అమృతవేళ అభినందనలను తీసుకుంటూ ఉండాలి మరియు నలువైపుల అభినందనలు ఇస్తూ ఉండాలి. ఇదైతే లోకులకు సేవార్థంగా అక్కడా ఇక్కడా జెండా ఎగురువేస్తారు కావున వారి మనస్సులలో నా తండ్రి ఎవరు అన్న స్మృతి రావాలి. తెలుసుకోలేదు కదా! కావున వారు గుర్తించుట కొరకు జెండా ఎగురవేస్తారు, మిగిలిన మీకైతే హృదయాలలో స్వయం బాబా కూర్చుని ఉన్నారు. దీనికి స్మృతిచిహ్నము ఇక్కడ ఆబులోనే దిల్‌వాలా మందిరము ఉంది. అందరికీ పదమ పదమగుణ అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**"ఇప్పుడు నలువైపుల దుఃఖము, అశాంతి పెరుగుతున్నాయి కావున మీ విశ్వ కళ్యాణి స్వరూపాన్ని ప్రత్యక్షం చెయ్యండి. మనసా సేవను పెంచండి. బాబా యొక్క సాంగత్యపు రంగుతో డబుల్ హోలీగా అవ్వండి"**

ఈరోజు బాప్‌దాదా పిల్లల ప్రతి ఒక్కరి భాగ్యపు రేఖలను చూస్తున్నారు. మస్తకంలో మెరుస్తున్న సితారల రేఖను చూసారు, నయనాలలో స్నేహము మరియు శక్తుల రేఖ, పెదవులపై చిరునవ్వు రేఖ, పాదాలలో ప్రతి అడుగులో పదమాల రేఖను చూస్తున్నారు. మీరందరూ మీ భాగ్య రేఖలను చూసి సంతోషిస్తున్నారు కదా! వాహ్ నా భాగ్యము అన్న పాటయే మనసులో పాడుకుంటూ ఉంటారు. ప్రతి ఒక్కరి మస్తకం ఆ దివ్య సితారలతో మెరుస్తూ ఉండటాన్ని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు వాహ్ పిల్లలు వాహ్! అన్న పాటను మనసులో పాడుకుంటూ ఉన్నారు. పిల్లల హృదయాల నుండి ఏ పాటను వింటున్నారు? వాహ్ బాబా వాహ్! బాబా కూడా వాహ్! మరి ఇప్పుడు ఈ సభ అంతా ఎలా అయింది? వాహ్!వాహ్!వాహ్! మరి మీ భాగ్యాన్ని చూసుకుని సదా, ఇప్పుడు ఎంత హర్షితంగా ఉన్నారో అంత హర్షితంగా ఉంటున్నారా! ఈ భాగ్యము ఇప్పుడు సంగమయుగంలోనే లభిస్తుంది. సంగమయుగంలోని ప్రతి క్షణం చాలా విలువైనది. సంగమయుగంలోని ఒక్క క్షణం కూడా అవినాశిగా అయిపోతుంది ఎందుకంటే ప్రతి క్షణానికి 21 జన్మలతోటి సంబంధం ఉంటుంది కనుక. ఇప్పటి ఒక్క క్షణం యొక్క సంబంధం 21 జన్మలతోటి ఉంటుంది. మరి పరిశీలించుకోండి – ఒక్క క్షణం ఒకవేళ వ్యర్థంగా పోయినా కానీ అది ఒక్క జన్మకు కాక 21 జన్మలకు సంబంధించినది అవుతుంది. కావున, సంగమయుగంలోని ఒక్క క్షణం కూడా, ఒక్క సంకల్పాన్ని కూడా వ్యర్థంగా పోనివ్వద్దు ఎందుకంటే ఒక్క జన్మ కాదు 21 జన్మలు వ్యర్థంగా పోయినట్లు అని బాప్‌దాదా పిల్లలకు ప్రతి సమయము అటెన్షన్ ఇప్పిస్తూనే ఉన్నారు. సంగమయుగ మహత్వాన్ని ప్రతి సమయము గుర్తుంచుకోండి.

బాప్‌దాదా అయితే వ్యర్థ సమయము మరియు వ్యర్థ సంకల్పము గురించి హోమ్‌వర్కును అందరికీ ఇచ్చారు. మరి అందరూ హోమ్‌వర్కు చేసారా? మా అటెన్షన్ ఉంది అంతేకాక చాలావరకు సఫలతను కూడా పొందాము, లక్ష్యము లక్షణము వరకు పరిణమించింది అని భావించేవారు చేతులెత్తండి. అచ్చా. పాండవులు చేతులెత్తుతున్నారా? చేతులు పెద్దగా ఎత్తండి. ఇప్పుడింకా అందరూ చెప్పిన పనిని చెయ్యలేదు.సంగమయుగ మహత్వాన్ని ఒకవేళ సదా బుద్ధిలో ఉంచుకున్నట్లయితే అవినాశి బాబా ద్వారా ఈ కార్యం లభించింది అన్నది కూడా గుర్తుంటుంది. ప్రతి క్షణము అవినాశిగా అయ్యేది ఎందుకంటే అవినాశి తండ్రి ఇచ్చిన వరదానము ఇది. కనుక సహజంగానే అయిపోతుంది.

బ్రాహ్మణ పిల్లల ప్రతి ఒక్కరి అడుగులో పదమాలు ఉన్నాయని బాబా వినిపించి ఉన్నారు. అడుగులో పదమాల రేఖ ఉందంటే ఎన్ని పదమాలకు సంగమయుగంలో గోల్డెన్ ఛాన్స్ ఉందో ఆలోచించండి. ప్రతి ఒక్కరూ తమ ఈ భాగ్యాన్ని గుర్తుంచుకోవాలి. బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారని కొంతమంది పిల్లలు ఆలోచిస్తూ ఉంటారు. పిల్లలు ప్రతి ఒక్కరూ డబుల్ రాజులుగా అవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. ఇప్పుడు స్వరాజ్య అధికారులు మరియు భవిష్యత్తులో విశ్వ రాజ్య అధికారులు. పిల్లలెవ్వరూ డబుల్ రాజులుగా అవ్వడంలో తక్కువైనవారేమీ కాదు. మరి పిల్లలందరూ డబుల్ రాజ్యాధికారులే కదా! తల ఊపండి. అంటే పిల్లలందరూ డబుల్ రాజ్యాధికారులే , తల ఊపండి. మరి తండ్రికి ఎంత సంతోషంగా ఉంటుంది.

బాప్‌దాదా పిల్లలందరి రికార్డును రోజూ చూస్తారు. అందులో ఏమి చూసారు? ప్రతి ఒక్కరూ తమ మనసులో అయితే మీ మీ రికార్డును తెలుసుకున్నారు కదా. రాజ్యాధికారిగా అయితే అయ్యారు కానీ ఇప్పుడు స్వరాజ్య అధికారిగా అవ్వడంలో, స్వరాజ్య అధికారి అనగా మనసు, బుద్ధి, సంస్కారాలను మీ కంట్రోల్‌లో నడిపించేవారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా, అధికారంతో నడిపించడము. ఎలా అయితే ఈ స్థూల కర్మేంద్రియాలు చేతులు, కాళ్ళు మీ కంట్రోల్‌లో ఉంటాయో అలాగే మనసు, బుద్ధి, సంస్కారాలపై కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా రూలింగ్ పవర్ మరియు కంట్రోలింగ్ పవర్ ఉండాలి. ఇప్పుడు చూస్తే ఇందులో నంబరువారీగా చాలామంది కనిపిస్తున్నారు. ఇవి కూడా నావే. మనసు నేను కాదు, నాది. సంస్కారాలు నావి. బుద్ధి నాది. కానీ కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ నంబరువారీగా ఉన్నాయి. బాప్‌దాదా సమయపు సూచనను కూడా ఎప్పటికప్పుడు ఇస్తూనే ఉన్నారు. ఆ సమయానుసారంగా మీ అందరి స్వమానము – విశ్వ కళ్యాణకారి. ఇప్పుడు సమయానుసారంగా పిల్లలు ప్రతి ఒక్కరూ తమ విశ్వ కళ్యాణి స్వరూపాన్ని ప్రత్యక్షం చెయ్యాల్సిన సమయము. నలువైపుల దుఃఖము, అశాంతి పెరుగుతున్నాయి. మీ సోదరులు, మీ సోదరీలు, పరివారాలు దుఃఖంలో ఉన్నాయి మరి మీకు మీ పరివారంపై దయ కలగడం లేదా!

ఇప్పుడు బాప్‌దాదా ఇదే సూచనను ఇస్తున్నారు – స్వ పురుషార్థంతో పాటు విశ్వ సేవను కూడా చెయ్యండి. వాచ సేవ వర్తమాన సమయంలో ఎంతో బాగా జరుగుతుంది కదా, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఈ 75 సంవత్సరాల జూబ్లీ మెజారిటీ అందరిలో సేవ ఉత్సాహాన్ని తీసుకు వచ్చింది. ఇది చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు కానీ ఇప్పుడు మనసా సేవ అవసరము కూడా ఉంది ఎందుకంటే నలువైపల ఇప్పుడు అందరూ విశ్వ కళ్యాణకారులుగా అవ్వాలి. అందులో మనసా, వాచ మరియు కర్మణ అనగా నడవడిక మరియు ముఖముతో, మూడింటింతో సేవ జరగాల్సిన అవసరము ఉంది. ఈ మూడు సేవలలో ఎంత శాతం సేవను చేసాను అని రోజూ పరిశీలించుకోండి. వాచలో అయితే బాప్‌దాదా కూడా సర్టిఫికేట్ ఇచ్చారు కానీ మనసా సూక్ష్మ వైబ్రేషన్ల ద్వారా దుఃఖంతో, అశాంతితో ఉన్న ఆత్మలకు సహారాగా అవ్వవలసి ఉంది. మీకు దయ కలగడం లేదా? పిల్లలు ఎలా అయినా ఉండనీ, పిల్లలే కదా, బాప్‌దాదాకు వారిని చూసి దయ కలుగుతుంది. కావున ఇప్పుడు పిల్లలందరూ కేవలం సెంటరు కళ్యాణి కాదు,

జోన్ కళ్యాణి కాదు విశ్వ కళ్యాణిగా అవ్వాలి. కావున, ఇప్పుడు మీ భక్తుల కళ్యాణకారులుగా అవ్వండి అని బాప్‌దాదా అటెన్షన్ ఇప్పిస్తున్నారు ఎందుకంటే ఈ సంగమయుగానికి చాలా పెద్ద మహత్వము ఉంది. ఇప్పుడు సంగమయుగంలో ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత సహకారము బాబా నుండి లభించగలదు. మరి ఇప్పుడేమి చెయ్యాలో విన్నారా? మనసా సేవను పెంచండి. మీ కార్యానుసారంగా, ట్రాఫిక్ కంట్రోల్ సమయాన్ని ఫిక్స్ చేసుకున్నట్లుగా ప్రతి ఒక్కరూ మనసా సేవ కోసం కూడా సమయాన్ని ఫిక్స్ చేసుకోవాలి. దుఃఖము ఎక్కువైనప్పుడు ఆ సమయంలో అందరి అటెన్షన్ ఆ అలజడి వైపే ఉంటుంది కానీ ఇప్పుడు మనసా సేవ చెయ్యాల్సిన సమయమిది. కావున ఇప్పుడు పిల్లలందరూ తమ విశ్వ కళ్యాణి స్వరూపాన్ని ఇమర్జ్ చేసుకోవాలి. విశ్వ కళ్యాణంలో స్వ కళ్యాణం స్వతహాగా మరియు సహజంగా జరిగిపోతుంది ఎందుకంటే ఒకవేళ మనసు ఫ్రీగా ఉంటే వ్యర్థము వస్తుంది కానీ మనసు బిజీగా ఉంటే వ్యర్థము సహజంగానే సమాప్తమైపోతుంది. బాప్‌దాదా ఎప్పుడైతే నలువైపుల చుట్టివచ్చారో, దేశవిదేశాలలోని అజ్ఞానీ పిల్లలను చూసినప్పుడు దయ కలుగుతుంది కావున మీరందరూ కూడా ఇప్పుడు దుఃఖహర్త సుఖకర్తలుగా అవ్వండి.

ఈరోజు అందరూ హోలీ జరుపుకోవడానికి వచ్చారు. ప్రపంచపు వారి హోలీలో మరియు మీ హోలీలో ఎంతో తేడా ఉంది కదా! బాప్‌దాదా ముందుగా వినిపించినట్లుగా మీ భక్తులు మీ కార్యాలను కాపీ చెయ్యడంలో చాలా తెలివిని చూపించారు ఎందుకంటే ఈ విధులన్నిటినీ ద్వాపరయుగంలో వచ్చిన ఆత్మలు తయారు చేసాయి. అది వారి మొదటి జన్మ కనుక, వారి బుద్ధి కూడా, నియమానుసారంగా, ముందు సతోప్రధానంగా తర్వాత రజో తమోలోకి వస్తుంది. అంటే ఆ సమయంలో వారి బుద్ధి వారి అనుసారంగా సతో బుద్ధిగా ఉండింది కావున మీ ఒక్కొక్క విశేషతను వారు కాపీ చేసారు. మీరు సదా ఉత్సాహంలో ఉంటారు కనుక దీనిని వీరు ఉత్సవ రూపంలో జరుపుకోవడం ప్రారంభించారు. శివరాత్రి రోజున భక్తులు ఎలా కాపీ చేస్తారని వినిపించాము కదా. సంగమయుగంలో మీరందరూ సదా ఉత్సాహంగా ఉంటారు కనుక వారు ఉత్సవాలను స్మృతిచిహ్నాలుగా చేసారు. మరి హోలీలో ఏమి చేస్తారు? మీరు కూడా మీ జీవితాన్ని రంగులమయం చేసుకున్నారు కదా. కానీ మీ రంగు ఏమిటి? బాబా సాంగత్యపు రంగు మీ అందరి రంగు. మరి పూర్తి సమయమంతా బాబా సాంగత్యపు రంగులో రంగింపబడి ఉన్నారు కదా! వారు రంగును తయారు చేసారు కానీ దేహాభిమానంలో ఉన్నారు కనుక స్థూల రంగును తయారు చేసారు. కానీ మీరందరూ సదా ఈ కళ్యాణకారి సంగమయుగంలో ఈ రంగులో, సాంగత్యపు రంగులో ఉంటున్నారు కదా! రంగు వేసుకున్నారు కదా! సాంగత్యపు రంగు అంటుకుంది. హోలీ అంటే ఆంగ్లంలో పవిత్రత అని అర్థము. అంటే సాంగత్యపు రంగులో మీరు హోలీగా అనగా పవిత్రులుగా అవుతున్నారు. పవిత్రులుగా అయ్యారు కదా! అందరూ పవిత్రత వ్రతాన్ని పక్కాగా తీసుకున్నారు కదా! నంబరువారీగా ఉండి ఉండవచ్చు కానీ బ్రాహ్మణులుగా అవ్వడము అంటే పవిత్రత వ్రతాన్ని తీసుకోవడము అని అర్థము ఎందుకంటే తండ్రి సదా పవిత్రుడు. పవిత్ర స్వరూపుడు. అవ్వవలసిన అవసరం లేదు. పవిత్రతయే వారి స్వరూపము. మరి హోలీ విశేషత ఏమిటో తెలుసా? పవిత్రంగా అయితే మీరు అవుతున్నారు కానీ సాంగత్యపు రంగుతో మీరు డబుల్ పవిత్రులుగా అవుతున్నారు. ధర్మపితలు, మహాత్మలు కూడా పవిత్రులుగా అవుతారు కానీ వారు కేవలం ఆత్మను మాత్రమే పవిత్రంగా చేసుకుంటారు కానీ మీరు సాంగత్యపు రంగుతో డబుల్ పవిత్రులుగా అవుతున్నారు. శరీరము మరియు ఆత్మ రెండూ పవిత్రంగా మీరు భవిష్యత్తులో అవుతారు. ద్వాపరంనుండి వచ్చిన వారందరినీ మీరు చూడండి, వారు పవిత్రులుగా అయ్యారు కానీ డబుల్ పవిత్రులుగా ఎవ్వరూ అవ్వలేదు. శరీరం కూడా పవిత్రము, ఆత్మ కూడా పవిత్రము. మీరు భవిష్యత్తులో రాజ్యాధికారులుగా అయినప్పుడు మీ ఆత్మ మరియు శరీరము రెండూ పవిత్రంగా ఉంటాయి. పూర్తి చక్రం తిరగండి. ద్వాపరం నుండి వచ్చారు, ద్వాపరం నుండి ఇప్పటి వరకు చూడండి, ఎవరైనా డబుల్ పవిత్రులుగా అయ్యారా! మరి డబుల్ పవిత్రులుగా అయిన మీరు ఇంత మహనీయులుగా ఎందుకు అయ్యారు? మీకు అంటిన రంగు ఎటువంటిది? పరమాత్మని సాంగత్యపు రంగు. ఎలా అయితే పరమ ఆత్మ పవిత్రుడో మీరు కూడా 21 జన్మలు డబుల్ పవిత్రులుగా అవుతారు. ధర్మపితలు వచ్చి ఉన్నాకానీ వారు డబుల్ పవిత్రులుగా అవ్వలేదు. ఇది మీ భాగ్యము ఎందుకంటే మీరు పరమాత్మని సాంగత్యంలో ఉన్నారు. సాంగత్యపు రంగు ఎంత దృఢంగా ఉంటుందంటే మీరు డబుల్ పవిత్రులుగా అయిపోతారు. హోలీకి మరో అర్థము హో-లీ. గడిచిపోయింది, జరిగిపోయింది. మరి హో-లీ చెయ్యడము వస్తుందా? జరిగిందేదో జరిగిపోయింది. హో-లీ అన్న పదానికి ఉన్న అర్థము ఏమిటి? గతం గతః అని. దీని ద్వారా మీరు డబుల్ హోలీగా 21 జన్మలు ఉంటారు. ఒక్క జన్మ కాదు ఎందుకంటే సంగమంలో ఒక్కొక్క క్షణం యొక్క కనెక్షన్ 21 జన్మలతోటి ఉంటుంది. ఇక్కడ మీరు ఒక్క సెకండు లేదా నిమిషము సఫలం చేస్తే 21 జన్మలు మీవి సఫలంగా ఉంటాయి. ఇది గ్యారంటీ. మరి ఇటువంటి హోలీని జరుపుకున్నారా? హో-లీ చెయ్యడం వచ్చా? యోగ అగ్నితో మీ బలహీనతలను, సంస్కారాలను, అనేక జన్మల నుండి ఉన్న చెడు సంస్కారాలను యోగ అగ్నిలో కాల్చి వేసారు కదా! కాల్చి వేసారా లేక ఇప్పటికీ ఇంకా కాలుస్తూ ఉన్నారా? కాల్చి వేసారా? మేము యోగ అగ్నితో మా పాత సంస్కారాలను కాల్చి వేసాము, కాలిపోయాయి అని భావించేవారు చేతులెత్తండి. కాలిపోయాయా లేక ఇప్పటికీ వస్తున్నాయా? కొద్దికొద్దిగా వస్తున్నాయా? బాప్‌దాదా వద్దకు మీ చార్టును పంపించినప్పుడు ఏమంటారంటే చాలావరకు వెళ్ళిపోయాయి, చెప్పడంలో చతురులు కదా. ఏమంటారంటే, చాలావరకు సమాప్తమైపోయాయి, అప్పుడప్పుడూ కొద్దిగా ఇమర్జ్ అవుతూ ఉంటాయి అని అంటారు. కానీ కాలిపోవడము అంటే కాలిపోవడము. కాలిపోయిన తర్వాత దాని నామరూపాలు కూడా ఉండవు. మరణించిన తర్వాత శరీరమైతే కనిపిస్తుంది కానీ కాలిపోయిన తర్వాత సమాప్తమైపోతుంది. ఎలా అయితే రావణుడుని కూడా చూడండి, అతడిని కేవలం చంపడం కాదు కాలుస్తారు కదా. నామరూపాలు పూర్తిగా సమాప్తము. మరి మీరు కూడా అందరూ నోట్ చేసుకోండి - సంస్కారాలను చంపానా లేక కాల్చానా? భస్మం చేసానా? పాత సంస్కారాలను ఒకవేళ కాల్చకపోతే మధ్య మధ్యలో ఇమర్జ్ అవుతాయి. కానీ భక్తులు మీ అన్నింటినీ కాపీ చేసారు. మీరు కాలుస్తారు, వారూ కాలుస్తారు తర్వాత జరుపుకుంటారు. కాల్చకుండా జరుపుకోరు. మీరైతే సంస్కారాలను కాల్చి వేస్తూ హోలీగా అయ్యారు. కొంతమంది అవుతున్నారు, కొంతమంది అయిపోయారు.

మరి మీరు హోలీ జరుపుకున్నారా? బాబా సాంగత్యపు రంగు యొక్క హోలీని జరుపుకున్నారా? ఇప్పుడు సాంగత్యంలో ఉన్నారు కనుక సాంగత్యపు రంగు యొక్క హోలీని జరుపుకున్నారు కదా! జరుపుకున్నారా? చేతులెత్తండి. జరుపుకున్నారు. హోలీ జరుపుకోవడము అంటే హోలీగా అవ్వడము, పవిత్రంగా అవ్వడము. తండ్రి ఎలా ఉన్నారో పిల్లలు కూడా అలాగే ఉండాలి. ఒకవేళ మీలోని ఏ సంస్కారమైనా కాలిపోలేదు అనుకోండి, ఇమర్జ్ అవుతూ ఉంటే మంచిగా అనిపిస్తుందా? ఇప్పుడు తీవ్ర పురుషార్థం చేసి దీనిని కాల్చి వేయాలి అని మీకు సంకల్పం వస్తూ ఉంటుంది కదా. చంపడం కాదు, ఏమవుతుందంటే కొంతమంది సంస్కారాలను చంపారు, కానీ మరణించిన వారిలో కూడా ఒక్కోసారి ప్రాణం తిరిగి వస్తుంది. అదే కాల్చివేస్తే మళ్ళీ ఎప్పుడూ రాదు.

మరి ఈ రోజు కాల్చివెయ్యాలా లేక మరణించి ఉన్నా ఫర్వాలేదా? కాల్చివేసే శక్తి ఉందా? ఉందా శక్తి? సంకల్పం చెయ్యగలరా? పిల్లలు బాప్‌దాదాతో ఆత్మిక సంభాషణ చేస్తారు కదా. చాలా మధురంగా, తియ్యగా ఆత్మిక సంభాషణను చేస్తారు. ఏమంటారంటే, బాబా, మేమైతే చాలా ప్రయత్నించాము. కానీ మళ్ళీ, మళ్ళీ వచ్చేస్తుంది. అనుకోవడం లేదు కానీ వచ్చేస్తుంది. కారణం తెలుసా? కాలుస్తున్నారు, బాప్‌దాదా చూస్తున్నారు, చాలా పురుషార్థం చేస్తున్నారు కానీ పురుషార్థంతో పాటు దృఢ సంకల్పం అవసరము. దృఢత్వము సఫలతకు తాళం చెవి. దృఢ సంకల్పం చేసినట్లయితే, దృఢము అంటేనే మళ్ళీ తిరిగి రాకుండా ఉండటము. ఇంకా ఎంత మధురాతి మధురంగా మాట్లాడుతారో తెలుసా? సంస్కారాలు మళ్ళీ తిరిగి వచ్చినప్పుడు ఏమంటారో తెలుసా? ఆత్మిక సంభాషణ అయితే అందరూ చేస్తారు కదా! చాలా మధురమైన సంభాషణ జరుగుతుంది. ఏమంటారంటే, అలా అనుకోవడం లేదు కానీ వచ్చేస్తుంది. అంటే శక్తి తక్కువగా ఉంది కదా! దృఢత తక్కువగా ఉంది కదా! దృఢ సంకల్పధారులుగా అవ్వండి. చెయ్యాల్సిందే. ఆ దృఢ సంకల్పాన్ని ప్రతి రోజూ పరిశీలించుకుంటూ ఉండండి - ఏ కారణం చేత మళ్ళీ దృఢత్వంలో బలహీనత వచ్చింది? మళ్ళీ అలా జరగకుండా ఉండే విధంగా ఆ పరిస్థితులపై ప్రత్యేకమైన అటెన్షన్ పెట్టండి. మాస్టర్ సర్వశక్తిమంతుని సీట్‌పై కూర్చుని ఆ సంకల్పాన్ని చెయ్యండి, సంస్కారాన్ని సమాప్తం చెయ్యండి. కొంతమంది పిల్లలు ఏమంటారంటే, ఒక్కోసారి, ఏ శక్తినైతే కోరుకుంటామో ఆ శక్తి సమయానికి రాదు. అంటే ఆ శక్తి ఉంటుంది కానీ సమయానికి ఆ శక్తిని ఇమర్జ్ చేసుకున్నా కానీ రావడం లేదు అని అంటారు. మరి మీరు ఉన్నారు మాస్టర్ సర్వశక్తిమంతులు. మీ టైటిల్ ఏమిటి? మాస్టర్ సర్వశక్తిమంతులు కానీ ఏమని అంటారు? శక్తి సమయానికి రావడం లేదు అని అంటున్నారు. కారణము? మీ మాస్టర్ సర్వశక్తిమంతుని సీట్‌పై సెట్ అవ్వడం లేదు. మీరు ఆఫీసుకు వెళ్ళినప్పుడు కూడా అధికారము ఉన్నవారు ఆజ్ఞాపిస్తేనే చేసేవారు వారు ఆజ్ఞలను ఒప్పుకుంటారు కదా. ఇంకెవరైనా చెప్తే ఒప్పుకుంటారా? మరి మీ సీట్ - మాస్టర్ సర్వశక్తిమాన్. ఆ సీట్‌పై సెట్ అవ్వకుండా శక్తిని ఆహ్వానించినా కానీ అది సమయానికి రాదు. అందుకే బాప్‌దాదా పదే పదే చెప్పారు, మీ మనసును బిజీగా పెట్టుకోండి అని. రోజంతటిలో ఒకసారి ఒక శక్తిని పిలిచి చూడండి, మరోసారి మరో శక్తిని పిలిచి దాని శక్తి ఎంత ఉందో చూసుకోండి. ఇలా అనుభవం చేస్తూ ఉంటే, మీ సీట్‌పై సెట్ అయ్యి ఉంటే శక్తులు సదా మీ ఎదుట జీ హాజిర్ అని అంటాయి. మీ శక్తులు కదా! మరి హోలీ జరుపుకున్నారా? సదా బాబా యొక్క సాంగత్యపు రంగును వేసుకుంటూనే ఉండండి. రంగులో రంగింపబడి ఉన్నారు కదా? అచ్ఛా.

బాప్‌దాదా ఇచ్చిన కార్యాన్ని ఇప్పటివరకు ఎవరైనా చేసి ఉండకపోతే బాప్‌దాదా విశేషంగా ఒక వారం రోజులను ఎక్స్‌ట్రాగా ఇస్తున్నారు. ఇచ్చిన డేట్ అయితే ఉంది కానీ ఒక వారము ఎక్స్‌ట్రాగా ఇస్తున్నారు ఈ హోమ్‌వర్కును పూర్తి చెయ్యడానికి. వీలవుతుందా? వీలవుతుందా? చేతులెత్తండి. చేతులెత్తితే చెయ్యవలసి ఉంటుంది. చేతులు ఎంత బాగా ఎత్తుతారంటే అది చూసి బాప్‌దాదా సంతోషపడిపోతారు. కానీ చెయ్యవలసిందే ఎందుకంటే ఇప్పుడు సమయపు గతిని చూస్తున్నారు కదా. బాప్‌దాదా అయితే చాలాకాలం నుండి అకస్మాత్తు యొక్క వార్నింగ్‌ను ఇస్తూనే ఉన్నారు. కనుక ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరికీ ఒక స్వమానమును ఇస్తారు - పిల్లలు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంధారి విశేష ఆత్మలుగా అవ్వండి. సంకల్పం చెయ్యగానే జరిగిపోవాలి, దీనినే దృఢ సంకల్పము అని అనడం జరుగుతుంది. దృఢ సంకల్పమే చేసాము అని అంటారు కానీ దృఢత అంటేనే సఫలత. ఒకవేళ సఫలత లేదు అంటే దృఢత ఉంది అని అనలేము. కనుక ఇప్పుడు దృఢత భవ! మీ ఈ విశేష స్వమానమును రోజూ అమృతవేళలో స్మృతిలోకి తీసుకురండి, విధిపూర్వకంగా ముందుకు సాగండి. ఇప్పుడింకా రెండు టర్న్‌లు ఉన్నాయి. ఈ రెండు టర్న్‌లలో ఏమి చేస్తారు? ఏమి చేస్తారు? చెప్పండి. మొదటి లైను వారు చెప్పండి ఏమి చేస్తారు? చెయ్యవలసిందే. చేద్దాములే కాదు, చెయ్యవలసిందే. బహుకాలంనుండి బాబా సమానంగా అవ్వడము అంటే బహు కాలపు ప్రాప్తి. సంగమయుగ సమయము చాలా ప్రియమైనది. అందులోని ఒక్క సెకండు, సెకండు కాదు, అది ఒక్క సంవత్సర ప్రాప్తితో సమానము అందుకే ఒక్క సెకండు కూడా వ్యర్థంగా పోనివ్వద్దు అని బాప్‌దాదా చెప్తూనే ఉంటారు. ఒక్క సంకల్పం కూడా వ్యర్థంగా పోకూడదు. సమర్థులుగా అవ్వండి మరియు సమర్థులుగా చెయ్యండి. సరేనా! టీచర్లు సరేనా? టీచర్లు తల ఊపుతున్నారు.

బాప్‌దాదాకు టీచర్లపై చాలా ప్రేమ ఉంటుంది. పిల్లలందరిపై ప్రేమ ఉంటుంది కానీ టీచర్లు బాధ్యులు కదా! బాప్‌దాదా ఆశను పూర్తి చేసేవారు ఎవరు? ఎవరు? మేము టీచర్లము అని చెప్పండి. చేతులెత్తండి. చూడండి, ఎంతమంది టీచర్లు ఉన్నారో? అరే వాహ్! అచ్ఛా. హోలీ కూడా జరుపుకున్నాము, ఇప్పుడు ఏమి చెయ్యాలి?

**సేవ టర్న్ రాజస్థాన్ వారిది:** ఇది చిన్న జోన్ కాదు, పెద్దదే. రాజస్థాన్ అయితే ఆబూలోని గది. ఆబూ పెద్దది కదా, మరి దాని గది కూడా పెద్దగానే ఉంటుంది కదా. బాప్‌దాదా రాజస్థాన్‌పై చాలా సంతోషంగా ఉన్నారు ఎందుకంటే రాజస్థాన్‌లో ఆరంభంనుండి ఎవరైతే వచ్చారో వారు అమరులుగా ఉన్నారు. సేవలో అమరులుగా ఉన్నారు. శరీరంలో కాదు, సేవలో అమరంగా ఉన్నారు. రాజస్థాన్ ఆరంభంలో వారసులను తయారు చేసింది. వారస క్వాలిటీ గురించి ఉదాహరణ చెప్పడానికి బాప్‌దాదాకు సహజంగా

ఉండేది. ఎలా అయితే గుజరాత్ సమీపంగా ఉన్నదో అలాగే రాజస్థాన్ అయితే ఆబూలోని ఒక గది అని చెప్పవచ్చు. ఎప్పుడు పిలిచినా ఏమంటారు? హాజరు. జీ హా, హాజరు. బాప్‌దాదా ప్రతి జోన్‌లోని విశేషతను చూస్తున్నారు. ఈ సిస్టమ్ చాలా బాగుంది. ఎవరు తయారు చేసారు? మున్నీ చేసారా? (దాదీజీ తయారు చేసారు) దాదీ అయితే దాదీయే. కానీ ఎవరైతే మహారథులు వెళ్ళిపోయారో వారి విశేషత ఏమిటంటే వారు అమృతవేళలో హాజరవుతారు. అమృతవేళ మిలనాన్ని వారు విడిచిపెట్టలేదు. ఇక్కడ ఉన్నప్పుడు కూడా నియమంలో నడిచి చూపించారు కదా. చెప్పడం ద్వారా కాదు, ఆచరించి చూపించారు, అలాగే అందరినీ ఉల్లాస ఉత్సాహాలలోకి తీసుకువచ్చారు. ఈ సిస్టమ్ కూడా చాలా బాగుంది. మీ అందరికీ నచ్చింది కదా. అవకాశం లభిస్తుంది. రాజస్థాన్ నుండి మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి. మధువనానికి రాజస్థాన్‌నుండి మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి. మంచి ఛాన్స్ లభించింది. మామూలుగా అయితే మీరు లిస్టు అనుసారంగా లభించిన సంఖ్య ప్రకారంగా రావాల్సి ఉంటుంది కానీ ఇప్పుడు ఫ్రీడమ్ ఉంది, సేవాధారులకు ఛాన్స్ లభిస్తుంది, అందుకే బాప్‌దాదా దాదీకి అభినందనలు తెలపాలా లేక మీకు అభినందనలు తెలపాలా! దాదీ తయారుచేస్తే మీరు ప్రాక్టికల్‌లోకి తీసుకువస్తూ ఉన్నారు ఇందుకు మీకు కూడా అభినందనలు. అచ్ఛా.

ఇప్పుడు రాజస్థాన్ ఒక అద్భుతాన్ని చేసి చూపించండి. వారస క్వాలిటీని బాబా ఎదుటకు ముందుగా మీరే తీసుకురండి. అన్ని వర్గాలవారు మెజారిటీ తమ తమ సంపర్కంవారి లిస్టును బాప్‌దాదాకు ఇచ్చారు. సహయోగులుగా అయితే ఉన్నారు కానీ ఇప్పుడిక ఏమి చెయ్యాలి? సహయోగులను యజ్ఞ స్నేహీలుగా చెయ్యండి. యజ్ఞ స్నేహీలుగా అయినప్పుడు ప్రతి కార్యంలో అందరూ సహయోగులుగా అవుతారు. లిస్టు చాలా బాగా వ్రాసారు. మెజారిటీ సమయానుసారంగా లిస్టును ఇస్తూనే ఉంటారు. మెజారిటీ అందరూ లిస్టును మంచిగా ఇచ్చారు. ఈరోజు రెండు-నాలుగు వర్గాల నుండి లిస్టు వచ్చింది. కానీ ఇప్పుడు స్నేహీలుగా తయారు చెయ్యండి అంటే మేము యజ్ఞానికి చెందినవారే అన్నంతగా పక్కాగా నిశ్చయబుద్ధిగా తయారు చెయ్యండి. సహయోగులుగా అయితే ఉన్నారు, మేము సహయోగులుగా ఉన్నాము కదా అని కూడా అంటారు కానీ స్నేహి అనేవారు యజ్ఞం యొక్క నియమాలలో, కార్యాలలో స్నేహిగా అవుతారు. వర్గాలవారు మంచి కార్యాలను చేస్తున్నారు. బాప్‌దాదా వర్గాలవారికి కూడా అభినందనలు తెలుపుతున్నారు. రాజస్థాన్ అంటే రాజుగా అయ్యి రాజుగా తయారు చేసేవారు. ప్రజలుగా కాదు, రాజులుగా చేసేవారు. రాజస్థాన్ కదా. మరి రాజస్థాన్ అద్భుతం చేస్తుంది కదా.

**రెండు వర్గాలు వచ్చాయి - మెడికల్ వింగ్ మరియు ట్రాన్స్‌పోర్టు వింగ్:-** అభినందనలు. ఏ వర్గాలైతే తయారయ్యాయో వారు తమ తమ క్షేత్రాలలో మంచి కార్యాన్ని చేస్తున్నారు, ఇది బాప్‌దాదా గమనించారు. ఈ రెండు వర్గాలవారూ తమ లిస్టును పంపించారు. బాప్‌దాదా ఆ లిస్టును చూసారు. మంచి మంచివారు సంబంధ-సంపర్కంలోకి వచ్చినందుకు అభినందనలు కూడా తెలుపుతున్నారు. కానీ బాప్‌దాదా ఇప్పుడు సమయానుసారంగా ఇది చెప్పారు - సహయోగులను ఇప్పుడు యజ్ఞ స్నేహీలుగా చెయ్యండి. వారస క్వాలిటీని తయారు చెయ్యండి. మీ జోన్‌లో ఎవరైతే సహయోగులు ఉన్నారో , బాప్‌దాదా ముందుగానే చెప్పినట్లుగా లిస్టు అయితే వచ్చింది, మంచిది. ప్రతి వర్గంవారు తమ భిన్న భిన్న స్థానాలలోని సహయోగి మరియు స్నేహి ఆత్మలను పిలవండి. మూడు రోజులు వారిని సంపర్కంలోకి తీసుకురండి, ఉండాలి, మీటింగ్ చెయ్యాలి మరియు భవిష్యత్తు కోసం ప్రోగ్రామ్ తయారు చెయ్యాలి. ప్రతి జోన్‌వారు ఎక్కడైతే ఆ వర్గంవారి సంఖ్య ఎక్కువగా ఉన్నదో, ఏదైనా పెద్ద స్థానంలో సహయోగులను పిలిచి మీటింగ్ చెయ్యండి. వారిలో విశేషంగా ముందుకు సాగడానికి అవసరమైన 'ఒక్క బలము'ను నింపండి. ఇప్పటివరకు చేసినందుకు అభినందనలు. భవిష్యత్తు కోసం కూడా ప్లాన్‌ను తయారు చేసి ఇవ్వండి ఎందుకంటే వారికి కూడా ముందుకు వెళ్ళేందుకు విధిని వినిపించవలసిన అవసరము ఉంటుంది కదా. మరి అన్ని జోన్లు కలిసి ఒక్కొక్క వర్గం వారికి ఎక్కడ విశేష స్థానము ఉన్నదో అక్కడ కలవండి. అప్పుడు ఆ సంగఠనలో ఎంతమంది వస్తారో చూద్దాము, ఇక మీదట ఏమి కోరుకుంటున్నారు అన్నది చూద్దాము. ఇలా సంపర్కంలోకి తీసుకువస్తే వారసులుగా అవుతారు. ఇకపోతే ఇప్పుడు నిల్చునిఉన్న ఈ రెండు వర్గాల రిజల్టును కూడా బాప్‌దాదా చూసారు, బాగుంది అందుకే రెండు వర్గాలకూ అభినందనలు తెలుపుతున్నారు.

బాప్‌దాదా ముందు కూడా చెప్పి ఉన్నారు, ఇప్పుడు సమయం నాజూకుగా ఉంది కనుక ఇప్పుడు కనీసం సంపర్కంలోని వారిని యజ్ఞ స్నేహీలుగా చెయ్యండి. డాక్టర్ల సమాచారాన్ని కూడా వినడం జరిగింది. మంచిగా చేస్తున్నారు. కానీ ఇప్పుడు డాక్టర్లు తమ డాక్టర్ల సంఖ్యను మరింతగా స్నేహి సహయోగిగా చేస్తూ ఉండండి. ప్లాన్ మంచిగా చేసారు, బాప్‌దాదా విన్నారు. దానివలన వృద్ధి జరుగగలదు. పేరు వ్యాపించగలదు. మరో వింగ్‌వారు కూడా మంచిగా నలువైపుల ఎవరైతే వి.ఐ.పీలు తయారయ్యారో వారివలన కనెక్షన్ మంచిగా ఉంది అని రుజువవుతుంది. ఇప్పుడు కనెక్షన్ వారిని సంబంధంలోకి తీసుకురండి. సమీప సంబంధంలోకి తీసుకురండి. బాప్‌దాదా ఏమి చూసారంటే వర్గాలు తయారైనప్పటి నుండి సేవ నలువైపుల మంచిగా వ్యాపించింది. సాధనాలు మంచిగా తయారు చేస్తున్నారు కానీ బాప్‌దాదా అన్ని జోన్ల వారికి చెప్పేదేమిటంటే ఇప్పుడు వారసులను తయారు చేసే విధిని మరింత తీవ్రం చెయ్యండి. లేకపోతే ఫిర్యాదు లభిస్తుంది. మేము సహయోగులుగానే ఉండిపొయ్యాము అని అంటారు. మీరు ప్లాన్ తప్పకుండా చెయ్యండి, తర్వాత ఎవరి భాగ్యంలో ఎంత ఉంటే అంత జరుగుతుంది. ఇంకా కూడా తయారు చెయ్యవచ్చు. బాప్‌దాదా లిస్టును చూసారు అందరూ తమ తమ సమయాలలో లిస్టును ఇస్తున్నారు, లిస్టు అనుసారంగా సమీపంగా ఉన్నారు, వీరినుండి తయారు చెయ్యవచ్చు. ఇప్పుడు ఈ ప్రయత్నం చెయ్యండి. అచ్ఛా.

(మెడికల్ వింగ్ సిల్వర్ జూబ్లీ జరుపుకుంటుంది, అందులో 8 సేవా గ్రూపులను తయారు చెయ్యడం జరిగింది) మంచిది, తయారు చేసారు. ముందుకు వెళ్తూ ఉండండి. అచ్ఛా.

**డబుల్ విదేశీయులు 1000మంది వచ్చారు, 65 దేశాల నుండి:-** అందరూ చూడండి, మిమ్మల్ని చూసి అందరూ ఎంత సంతోషిస్తున్నారో చూడండి! బాబా ఎక్కడెక్కడి నుండి, 65 దేశాలనుండి వెతికి పట్టుకున్నారు. మమ్మల్ని బాబా వెతికి పట్టుకున్నారు అని మీ అందరికీ కూడా సంతోషము, నషా ఉన్నాయి కదా. మరియు బాప్‌దాదా ఏమి చూసారంటే ఈసారి అందరూ కలిసి ఎవరైతే నిమిత్తంగా అయ్యారో, వారందరూ చాలా చాలా చాలా నిమిత్తంగా అయ్యే సేవను మంచిగా చేసారు. బాప్‌దాదా ఒక్కొక్కరి పేరును తీసుకోవడం లేదు కానీ ఎవరెవరైతే నిమిత్తంగా అయ్యారో వారి సేవల సఫలత అందరి మనసులను ఎంతగా ఉత్సాహపరిచిందంటే వారు తమ స్థానాలకు వెళ్ళి తమ స్థానాన్ని కూడా అలాగే రిఫ్రెష్ చేస్తారు. కావున ఎవరైతే సేవకు నిమిత్తమయ్యారో వారికి బాప్‌దాదా చాలా చాలా అభినందనలు తెలుపుతున్నారు. సిస్టమ్ కూడా మంచిగా తయారు చేసారు. జానకి బిడ్డ అయితే అందరి మనసులలో ఎక్స్‌ట్రా ఉల్లాసాన్ని, ఉత్సాహాలను నింపారు. ప్రతి ఒక్కరి ముఖములో కనిపిస్తుంది. ఏ శక్తి అయితే జమ చేసుకున్నారో అది ముఖములో కనిపిస్తుంది. అందరి ముఖాలు సంతోషంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు భారతదేశము మరియు విదేశము కలిసి ఏదైతే సేవ చేసిందో దాని రిజల్టు కూడా మంచిగా ఉంది. భారతదేశం వారు విదేశాలవారికి ప్రేరణను ఇస్తే విదేశాలవారు భారతదేశానికి ప్రేరణను ఇస్తున్నారు. కలిసి చెయ్యడం ద్వారా మనవారిలో కూడా ఉత్సాహం వస్తుంది మరియు వినేవారిలో కూడా ఉత్సాహం వస్తుంది. విదేశాలవారు ఇంత చేస్తున్నారు, మనం భారతదేశంలో ఉండి కూడా చెయ్యడం లేదు, ఇక చెయ్యాలి అని ఉత్సాహం వస్తుంది. ఫీల్ అవుతారు. భారతదేశంవారు విదేశాలకు వెళ్తే వారు కూడా ఇలాగే ఫీల్ అవుతారు. ఉత్సాహంలోకి ముందుకు ఇలా సాగుతూ ఉంటారు. ఈ ప్లాన్ ఏదైతే తయారు చేసారో, మూడు నాలుగు ప్రోగ్రాములు ఏదైతే తయారు చేసారో, పెద్ద పెద్ద ప్రోగ్రాములు, అందులో, వాయుమండలంలో తేడా రావడాన్ని బాప్‌దాదా చూసారు ఎందుకంటే అన్ని ప్రకారాలవారు వస్తారు కదా. క్రిస్టియన్లు, ముస్లింలు, భిన్న భిన్న ధర్మాలకు చెందినవారు కలిసి ఉండటాన్ని చూసి నిజంగానే విశ్వమంతా ఏకమవ్వగలదు అని అనిపిస్తుంది అందుకే మీ ట్రైనింగ్ బాప్‌దాదాకు నచ్చింది. కృషి చేసేవారికి బాప్‌దాదా ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు విదేశాలవారు కూడా వారస క్వాలిటీ వారిని తీసుకురండి, సమయము అకస్మాత్తుగా ఉంది. కావున ఎంతమంది ఆత్మల కళ్యాణం చెయ్యగలరో అంతగా చేసేయ్యండి తర్వాత సమయం లభించదు. ఇప్పుడు సమయము ఉంది, కనీసం బాబా ఇంటిని అయితే చూడాలి కదా. బాబా పరిచయాన్ని అయితే పొందాలి కదా. దయ కలుగుతుంది కదా! చాలా బాగా చేస్తున్నారు కూడా కానీ బాప్‌దాదాకు ఇప్పుడు ఒక విషయం గుర్తుకు వస్తుంది. ఆరంభం సమయంలో భారతదేశంలో ఎవరైనా వి.ఐ.పి వస్తే వారి పేరు వార్తాపత్రికల్లో వచ్చేది, వార్తాపత్రికల వారు కూడా ఇంట్రెస్ట్ చూపించేవారు. ప్రభుత్వం వి.ఐ.పీలను గమనించుకోవలసి ఉంటుంది. ఇలా ప్రభుత్వం కూడా ప్రభావితం అవుతుంది. ఇప్పుడు అది చెయ్యలేదు. మీరు వచ్చారు, ఇందుకు అభినందనలు. ప్రోగ్రాములో తోడుగా అయితే ఉంటున్నారు, ఇది బాప్‌దాదా మంచిగా భావిస్తున్నారు. ఇప్పుడు వారిని కూడా తీసుకువస్తే ప్రభుత్వం యొక్క చెవులు కొంచెం తెరుచుకుంటాయి. ఎలా అయితే ఇప్పుడు మనం చూసినట్లుగా ఈ 75 సంవత్సరాల జూబ్లీ భారతదేశం వారిని మంచిగా మేల్కొల్పింది. ఈ బ్రహ్మాకుమారీలు ఏమి చేస్తున్నారో తెలియదు అని ఒకప్పుడు అనుకునేవారు, ఇప్పుడు వారే 'బ్రహ్మాకుమారీల 75 సంవత్సరాల సేవ అద్భుతమైనది' అని అంటున్నారు. రెండవ అద్భుతమేమిటంటే ఇక్కడ సోదరీలు నిమిత్తంగా ఉండటము. సోదరీలు ఇంతటి కార్యాన్ని చేసారా అని వారికి ఆశ్చర్యం కలుగుతుంది. ఇదంతా చూసి వారికి కూడా సమీపంగా రావాలని అనిపిస్తుంది. కలవాలి, వినాలి అని అనుకుంటున్నారు. మీ ముఖ్యమైన సబ్జెక్టు ఏదైతే ఉందో, మీరు ఆత్మ, అది ఈ జూబ్లీ కారణంగా, 'ఆత్మగా భావించినప్పుడే ఏకమతము సాధ్యమవుతుంది' అని ఇప్పుడు అందరూ భావిస్తున్నారు. ఎలా అయితే ఈ జూబ్లీ అద్భుతం చేసిందో అలాగే మరిన్ని చేస్తూ ఉండండి. అందరికీ సందేశాన్ని అందించడానికి టి.వి, రేడియో చేసిన సహయోగానికి కూడా బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు ఇంట్లోనే కూర్చుని అన్నీ చూస్తున్నారు. మామూలుగా అయితే ఎన్నో సాకులు చెప్పేవారు, రావాలనుకున్నా కానీ సమయం లేదు అని అనేవారు ఇప్పుడు ఇంట్లో కూర్చునే చూడటం ద్వారా నెమ్మది నెమ్మదిగా మేల్కొంటున్నారు. కావున, ఏదైతే చేస్తున్నారో అది మంచిగా జరుగుతుంది, మరింత మంచిగా జరుగుతుంది. ఇందుకు అభినందనలు.

ఇప్పుడు సేవ ఉత్సాహం అందరిలో కలగడాన్ని కూడా బాప్‌దాదా చూసారు. మేము కూడా చెయ్యాలి, మేము కూడా చెయ్యాలి అని అనుకుంటున్నారు. ఈ ఉల్లాసమైతే వచ్చింది. ఉల్లాసము వచ్చినప్పుడు, ఎక్కడ ఉల్లాస ఉత్సాహాలు ఉంటాయో అక్కడ సఫలత ఉండనే ఉంది కావున ఎవరైతే ఇక్కడ సమ్ముఖంలో ఉన్నారో, ఎవరైతే దూరంగా కూర్చుని వింటున్నారో, చూస్తున్నారో వారందరికీ, నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా చాలా-చాలా హృదయపూర్వక ప్రేమను మరియు దానితోపాటు హృదయంలో సదా ఉండిపోతున్నందుకు అభినందనలు తెలుపుతున్నారు.

ఇప్పుడు మనసు కలుగుతుందా, ఆబూలో ఉండాలని మనసు కలుగుతుందా! మంచిది. విదేశీయులను చూసి పరివారం కూడా సంతోషిస్తుంది. 65 దేశాలనుండి ఇక్కడకు ఎలా చేరుకున్నారు? ప్రేమ అనే విమానంలో వచ్చారు కదా.

**మొదటిసారిగా వచ్చినవారు చాలామంది ఉన్నారు:-** మొదటిసారి వచ్చినవారికి డబుల్ అభినందనలు ఇస్తున్నాము, ఎందుకని? ఎందుకని డబుల్ అభినందనలు ఇస్తున్నాము? ఎందుకంటే సమయపు హాహాకారాలకంటే ముందుగానే వచ్చి తమ భాగ్యాన్ని చేసుకున్నారు. 'అహో ప్రభు, అహో ప్రభు' అని అనడానికి బదులుగా 'నా బాబా' అనైతే అన్నారు అందుకే వచ్చినవారిని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పిల్లలు వచ్చేసారు, వచ్చేసారు, వచ్చేసారు. చూడండి, సగం క్లాసు వారు మొదటిసారి వచ్చినవారే. ఇప్పుడు తీవ్ర పురుషార్థం చెయ్యవలసి ఉంటుంది. పురుషార్థీ కాదు తీవ్ర పురుషార్థీ. ఇప్పుడైనా ఒకవేళ తీవ్ర పురుషార్థం చేస్తే ఆ తీవ్ర పురుషార్థంతో ముందుకు వెళ్ళవచ్చు. తీవ్ర పురుషార్థానికి మార్జిన్ ఉంది. సాధారణ పురుషార్థం చేసే సమయం పోయింది. వస్తున్న పిల్లలందరి వద్దకు

వెళ్ళి బాప్‌దాదా వీరు ఢీలాగా ఉన్నారా లేక ముందుకు వెళ్తున్నారా అని చూస్తారు. బాప్‌దాదా నలువైపుల తిరుగుతారు. మీరైతే నలువైపులకు వెళ్ళలేరు కదా కానీ బాప్‌దాదా అయితే రోజూ నలువైపుల తిరుగుతారు. బాబాతోపాటు విశేషంగా అడ్వాన్స్ పార్టీలో వెళ్ళినవారు కూడా తిరుగుతారు. మిమ్మల్ని చూసి సంతోషిస్తారు. మా సోదరీలు, మా సోదరులు వచ్చేసారు, వచ్చేసారు అని సంతోషిస్తారు. కావున, ముందుకు వెళ్తూ ఉండండి. పూర్తి పరివారం తరఫున మీకు అభినందనలు. అచ్ఛా.

ఈరోజు మధువనం వారికి బాప్‌దాదా విశేషంగా ఒక విషయానికి అభినందనలు తెలుపుతున్నారు. ఏ విషయము? అందరూ ఇప్పటి వరకు చాలా ప్రేమగా సేవను చేసారు. ఎంత పెద్ద పరివారము వచ్చినా కానీ సేవకు నిమిత్తంగా అయితే మధువనం వారే అవుతారు కదా. ప్రతి జోన్‌వారు సహయోగులుగా అయినప్పటికీ ఎవరైతే పర్మనెంట్‌గా ఉంటున్నారో వారి సహయోగం లేకుండా చెయ్యలేరు కదా. కావున ఒక్కొక్క మధువనవాసి, కేవలం క్రిందివారు కాదు, పైనవారు కూడా, హాస్పిటల్ కూడా, ఎవరైతే సహయోగమును ఇచ్చారో, నిర్విరామంగా అయితే ఎవరైతే సహయోగమును ఇస్తున్నారో అందరూ, పేరు సహితంగా ఒక్కొక్కరికీ బాప్‌దాదా ఇచ్చే ప్రియస్మృతులను స్వీకరించండి. అచ్ఛా. ఇక్కడ కూర్చున్న మధువనం వారు లేవండి. మీకు ప్రత్యేకంగా అభినందనలు. అచ్ఛా.

నలువైపుల ఉన్న హోలియెస్ట్ పిల్లలకు, ప్రతి అడుగులో 'నా బాబా, నా బాబా' అంటూ ఎగురుతూ ఉన్న పిల్లలకు, సదా తమ తీవ్ర పురుషార్థం ద్వారా ముందుకు వెళ్తూ మరియు తీసుకు వెళ్తున్న పిల్లలకు, బాప్‌దాదా హృదయ రత్నాలకు బాప్‌దాదా చాలా చాలా చాలా చాలా హృదయపూర్వక ప్రేమను అందిస్తున్నారు. దానితోపాటు హోలీ అభినందనలు తెలుపుతున్నారు ఎందుకంటే వాస్తవానికి మీరే హోలీ, మరెవ్వరూ డబుల్ హోలీగా అవ్వలేరు. మీరే డబుల్ హోలీగా అవుతున్నారు అందుకే పదమారెట్ల అభినందనలు, అభినందనలు.

**జానకి దాదీతో:-** పరివారంపై హృదయపూర్వక ప్రేమ చాలా మంచిగా ఉంది. అందరూ సంతోషిస్తారు. మనస్ఫూర్తిగా చేసినప్పుడు సంతోషం కలుగుతుంది. అలసట లేకుండా చేస్తూ ఉన్నారు, ఇలాగే ఉండండి. బాప్‌దాదా అయితే పిల్లలందరికీ సకాశ్‌ను ఇస్తూ ఉంటారు. పిల్లలు ప్రతి ఒక్కరినీ నడిపిస్తున్నారు. ఎవరినైతే బాప్‌దాదా నడిపిస్తున్నారో ఆ పిల్లలు రెస్పాన్స్ కూడా ఇస్తుంటారు. మంచిగా ఇస్తారు.

**మోహిని అక్కయ్యతో:-** బాగున్నారా, నడిపించడం అయితే వచ్చింది కదా. ఆరోగ్యంలో ఇప్పుడింకా పూర్తి శక్తి రాలేదు. ఇప్పుడు మీరు ఎలా అయితే నడిపిస్తున్నారో అది మంచిగా ఉంది, అలాగే నడిపిస్తూ ఉండండి. నడవడం లేదు అని అనుకోవద్దు, నడుస్తుంది. కానీ మీకు పద్ధతి తెలిసింది, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. (సేవ ప్రోగ్రాము తయారయింది కానీ మేము వెళ్ళలేకపోయాము) ఎందుకంటే ముందు కూడా రావడము వెళ్ళడము జరిగింది కదా. ఏ ప్రోగ్రామ్ అయినా తయారు చెయ్యండి కానీ కొంత సమయం విశ్రాంతి తీసుకుని తర్వాత వెళ్ళండి. ఇప్పుడు అర్థమైపోయింది కదా. సేవ చేస్తారు, ఏమీ జరుగదు. వెళ్ళాల్సిన 15 రోజులు ముందు రెస్ట్ తీసుకోండి. వెళ్ళాలి, కానీ స్వయాన్ని తయారు చేసుకోండి, ఎక్స్‌ట్రా ఏమీ చెయ్యకండి. లభించిన డైరెక్షన్ అనుసారంగానే నడుచుకోండి. మంచిగా అయిపోతారు, బయటకు వెళ్తారు.

**నీలూ అక్కయ్య కూడా హాస్పిటల్ యాత్ర చేసారు:-** ధైర్యము ఉంచారు మరియు శక్తి కూడా ఉంది. శక్తి ఉంది కదా. బాప్‌దాదా ఇచ్చారు మరియు మీరు జమ చేసుకున్నారు. ఆ శక్తితో ఏదీ పెద్ద విషయంగా అనిపించదు. ఏమీ జరగనట్లుగానే అనిపిస్తుంది, ఏ కష్టమూ ఉండదు. సేవ యొక్క మేవ కూడా లభిస్తుంది కదా. మంచిది.

**పర్‌దాదీతో:-** వీరైతే వాహ్!వాహ్! కదా. చూడండి, ఇప్పుడు వీరి ఫోటో తియ్యండి, అనారోగ్యంగా కనిపిస్తున్నారా? పుట్టినరోజు అభినందనలు. వీరి ముఖము ఎప్పుడూ ఏమీ జరుగనట్లుగా ఉంటుంది, ఇందుకు అభినందనలు. ముఖము సుందరంగా ఉంది. డబుల్ తండ్రి అని అంటూ ఉంటారు కదా, అందుకే డబుల్ వరదానము.

**నిర్వైర్ అన్నయ్య మరియు ముగ్గురు అన్నయ్యలతో:-** (కటక్‌వారి స్మృతిని అందించారు) అందరికీ ప్రియస్మృతులను తెలపండి. అందరికీ ఉల్లాసము ఉంది, మంచిది. సందేశమైతే వ్యాపిస్తుంది కదా. (పూరీ మహారాజు కూడా మధువనానికి రావాలని కోరుకుంటున్నారు) ఇప్పుడిక వస్తారు, చాలామంది వస్తారు.

మీరు ముగ్గురూ కలిసి సంప్రదించుకుంటున్నారా? సంప్రదించి తర్వాత దాదీలకు వినిపించండి. ముందు పరస్పరంలో సంప్రదించుకోండి. ఈరోజు చేసింది మంచిగా ఉంది. ఇలాగే సంప్రదించుకుంటూ వీరికి కూడా వినిపించండి.

**రమేష్ అన్నయ్యతో:-** ఆరోగ్యం మంచిగా ఉంది కదా. ఆరోగ్యాన్ని సంభాళించుకోండి. తేలికగా విడిచిపెట్టకండి. సదా బాబాతో పాటుగా ఉన్నాను, బాబాతో కలిసి పని చేస్తున్నాను అని భావిస్తూ ఉండండి. ఒంటరిగా కాదు. (అనీలా సోదరి స్మృతిని అందించారు, వారు హాస్పిటల్‌లో ఉన్నారు) వారి ఆరోగ్యం కొద్దిగా ఉంది.

(సోనీపట్ భూమిపై పని సాగించాలి) మంచిది, ఆ వైపు సేవ అయితే ప్రారంభమవ్వాలి కదా. ప్రోగ్రాము తయారు చెయ్యండి. మంచిది. సేవ విస్తారం జరుగుతుంది.

**భూపాల్ అన్నయ్యతో:-** సాక్షిగా అయ్యి అన్ని యజ్ఞ కార్యాలు నిమిత్తంగా అయ్యి చేస్తూ వెళ్ళండి. బాబా తోడు అయితే ఉండనే ఉంది. ఒంటరిగా అయితే ఎవ్వరూ చెయ్యలేరు. బాబా తోడుగా ఉండనే ఉన్నారు. మంచిది.

మోహిని అక్కయ్య సేవలో ఉన్న సోదరీల గురించి బాప్‌దాదా ఇలా అన్నారు, బాబాకు తెలుసు, చూడండి, ఏ సేవ చేసినా కానీ అది బాబా ఇచ్చిన సేవ. బాబా ఇచ్చారు. కనుక ముందు బాబా, తర్వాత సేవ. మంచిది.

## "సంతుష్టత శక్తిని ముఖములో మరియు నడవడికలో ధారణ చేసుకుని బ్రహ్మాబాబా సమానంగా అవ్వండి. సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి."

ఈరోజు సమ్ముఖంలో ఉన్నవారైనా, దూరంగా ఉన్న సంతుష్టమణులనైనా అందరినీ బాబా చూస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తమ సంతుష్టత శక్తితో మెరుస్తూ చిరునవ్వుతో మిలనమును జరుపుకుంటున్నారు. ఈ సంతుష్టత శక్తి అన్నిటికన్నా గొప్పది కావున ఇందులో సర్వ ప్రాప్తులు ఉన్నాయి. సంతుష్టత శక్తిని ధారణ చేసే సంతుష్టమణులు స్వయానికి కూడా ప్రియులుగా, బాబాకు కూడా ప్రియులుగా, పరివారానికి కూడా ప్రియులుగా ఉంటారు. ఎందుకంటే ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ సర్వశక్తులు సంతుష్టతలో ఇమిడి ఉంటాయి. సంతుష్టత శక్తి యొక్క వాయుమండలం నలువైపుల వ్యాపిస్తుంది. సంతుష్టమణి ఆత్మలు మాయతో ఎప్పుడూ ఓడిపోలేరు, మాయనే ఓడిపోతుంది. సంతుష్టమణి ఆత్మలు సర్వుల హృదయాలను గెలుచుకోగలరు. సంతుష్టమణి ఆత్మ మాయ లేక ప్రకృతి ద్వారా వచ్చే భిన్న భిన్న అలజడులను కార్టూన్‌ను చూస్తున్నట్లుగా అనుభవం చేస్తుంది. పిల్లలు ప్రతి ఒక్కరూ స్వయాన్ని ఈ విధంగా సంతుష్టత శక్తిలో సంపన్నంగా ఉన్నట్లుగా భావిస్తున్నారా? 'నేను సంతుష్టమణిగా ఉన్నానా' అని స్వయాన్ని ప్రశ్నించుకోండి. కొంతమంది పిల్లలంటారు, అప్పుడప్పుడూ సంతుష్టంగా ఉంటున్నాము, సదా ఉండటం లేదు అని. కానీ 'అప్పుడప్పుడూ', బాప్‌దాదాకు 'అప్పుడప్పుడూ' అన్న పదం నచ్చదు. బాప్‌దాదా అయితే సదా పిల్లలందరికీ ప్రియస్మృతులను ఇస్తుంటారు, సంతోషాలను ఇస్తుంటారు. కనుక, బాప్‌దాదాకు 'అప్పుడప్పుడూ' అన్న పదం నచ్చదు, సదా సంతోషంతో ఉండాలి. ఈ 'అప్పుడప్పుడూ' అన్న పదాన్ని పరివర్తన చేయాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు. ఇది వీలవుతుందా! 'అప్పుడప్పుడూ' అన్న పదము బ్రాహ్మణుల డిక్షనరీలోనే లేదు, సదా. బాబాకు ప్రియంగా, మాయ ప్రభావానికి అతీతంగా అయిన పిల్లలు ఈరోజు ఈ 'అప్పుడప్పుడూ' అన్న పదాన్ని సమాప్తం చెయ్యగలరా? చెయ్యగలరా? ఎందుకంటే ఏ అలజడి అయినా అకస్మాత్తుగా రానుంది అని బాప్‌దాదా చాలా సమయంనుండి చెప్తూ ఉన్నారు. ఆ తయారీలో ఒకవేళ ఇప్పటికీ 'అప్పుడప్పుడూ' అనే సంస్కారం ఉన్నట్లయితే సదాకాలికమైన రాజ్యభాగ్యానికి అధికారులుగా అవ్వగలరా? బ్రహ్మాబాబాపై అందరికీ హృదయపూర్వక ప్రేమ ఉంది కదా. 'కలిసి ఉన్నాము, కలిసి వెళ్తాము, కలిసి రాజ్యం చేస్తాము' అని బ్రహ్మాబాబాతో ప్రతిజ్ఞ చేసారు. ఈ ప్రతిజ్ఞ పక్కా కదా! తల ఊపండి. పక్కా? ఎంత పక్కా? బ్రహ్మాబాబా ఎప్పుడైనా 'అప్పుడప్పుడూ' అని అన్నారా! మీ అందరికీ కూడా సదా అమృతవేళలో ప్రియస్మృతులను ఇవ్వడం జరిగింది, సదా బాబాతో కలిసి జ్ఞాన విషయాలు, స్నేహ విషయాలు, ఉల్లాస-ఉత్సాహ విషయాలను వినిపించాము. బాప్‌దాదాపై ప్రేమ ఉంటే చేతులెత్తండి అని ఒకవేళ అంటే అందరూ రెండ్రెండు చేతులు ఎత్తుతారు. అవును కదా! ప్రేమ ఉంటే, ఎవరిపై ప్రేమ ఉంటుందో వారి ప్రతి మాటపై కూడా ప్రేమ ఉంటుంది. బ్రహ్మాబాబా ఎప్పుడూ శివబాబాకు 'అప్పుడప్పుడూ అవుతుంది' అని చెప్పలేదు. సదా ఫాలో ఫాదర్ చేసారు అంతేకాక మీతో కూడా చేయించారు ఎందుకంటే బ్రహ్మాబాబాకు పిల్లలపై గాఢమైన ప్రేమ ఉంది అందుకే మీ పేరు కూడా ఏమిటి? బ్రహ్మకుమారి, శివకుమారి కాదు. మరి బ్రహ్మాబాబాపై ప్రేమ అంటే బ్రహ్మాబాబా చెప్పడము మరియు బ్రహ్మకుమారి బ్రహ్మకుమార్ మాట వినడము. ప్రేమ అంటే బలిహారము. దేనిపై బలిహారమవుతారు? వారి ఆజ్ఞలపై. ఏది చెప్తారో అది చెయ్యడము ఎందుకంటే బ్రహ్మాబాబాతో పాటు శివబాబా ఉన్నారు. ఒంటరిగా లేరు. బాప్‌దాదా, బాప్‌దాదా అంటారు కదా.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి నోటి నుండి 'అప్పుడప్పుడూ' అన్న మాటను సమాప్తం చేయించాలనుకుంటున్నారు. మరి పిల్లలైన మీరందరూ బాబాతో ఉన్నారు. ప్రేమ ఉంది కదా! ప్రేమలో అయితే తమను తాము కూడా బలిహారం చేసేసుకుంటారు ఇక్కడైతే కేవలం ఒక పదాన్ని బలిహారం చేసెయ్యాలి ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరినీ మాలలోని విజయి రత్నాలుగా చేయాలనుకుంటున్నారు. మరి స్వయాన్ని మాలలోని పూసగా భావిస్తున్నారా? విజయిగా భావిస్తున్నారా? 'బ్రాహ్మణుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది, మాల అయితే 108 మాత్రమే అంటే 108మందే వస్తారు కదా' అని కొంతమంది పిల్లలు అంటారు. ఒకవేళ మీరు సంపన్నంగా అయితే, విజయులుగా అయితే 108 మాలయే ఉంది కదా అని అనుకోకండి, మీ కోసం బాప్‌దాదా మధ్యలో వరుసలను జోడిస్తారు కూడా. కానీ మీరు విజయులుగా అవ్వండి. 'ఏమో తెలీదు, నంబరు లభిస్తుందో లేదో' అని భావించే పిల్లలు కూడా ఉన్నారు. మీరు ఒకవేళ సంపన్నంగా అయితే బాబా నంబర్ తప్పక ఇస్తారు ఎందుకంటే బాబాకు పిల్లలందరిపై ప్రేమ ఉంది. వినిపించి ఉన్నాము కదా, చివరి పిల్లవాడే అయినా కానీ, వారిపై కూడా బాబాకు ప్రేమ ఉంటుంది ఎందుకంటే ఆ పిల్లవాడు స్వభావానికి వశమై ఉన్నాకానీ బాబాను తెలుసుకుని 'నా బాబా' అనైతే అన్నారు కదా. ప్రపంచంలోని అతి పెద్ద పెద్ద పదవులలో ఉన్నవారు కూడా బాబాను గుర్తించలేదు కానీ ఈ చివరి పిల్లవాడైతే గుర్తించారు కదా. ఏదో ఒక బలహీనతకు వశమై ఉన్నాకానీ బాబానైతే గుర్తించారు. 'నా బాబా' అని ప్రేమతో అన్నారు కదా అందుకే బాబా ముందు కూడా వినిపించి ఉన్నారు, చివరి పిల్లవాడిపై బాబాకు ప్రేమ ఉండనే ఉంది, అంతేకాక అతడిపై ప్రత్యేకంగా కళ్యాణ దృష్టి, కళ్యాణ వృత్తి కూడా ఉంటాయి - ఈ పిల్లవాడు ఎలాగైనా ముందుకు వెళ్తూ ఉండాలి అని కోరుకుంటూ ఉంటారు. బాప్‌దాదా ఈరోజు స్పష్టంగా వినిపిస్తున్నారు- ఇది ఎలా జరుగుతుంది, ఇది ఏమిటి అంటూ మీరు మరే విషయాలనూ ఆలోచించకండి. మీరు మిమ్మల్ని యోగ్యంగా చేసుకోండి. కర్మయోగి ఆత్మగా తయారవ్వండి. అంతేకాక బాబా పిల్లలు ఎవరైతే ఈ విధంగా యోగ్యంగా అవుతారో వారికి సర్వ ప్రాప్తుల వరదానమును కూడా ఇచ్చి ముందుకు పంపుతారు, వెనుకనే ఉంచరు.

ఈరోజు బాప్‌దాదా అమృతవేళలో నలువైపులా దేశంలో, విదేశంలో చుట్టి వచ్చారు. ఇలా బాప్‌దాదా మెజారిటీ తిరిగి వస్తూనే ఉంటారు కానీ ఈరోజు తిరిగినప్పుడు, బాప్‌దాదాతోపాటు విశేషంగా మీ పూర్వీకులైన దాదీలు కూడా బాబాతో కలిసి వచ్చారు. మరి అలా తిరుగుతున్నప్పుడు ఏమి చూసారు? మీకు కూడా తెలుసు. మంచి మంచి సంకల్పాలు చేస్తారు, 'చేసే చూపిస్తాము, అయ్యి చూపిస్తాము, చేతిలో చేయి వేసే నడుస్తాము' అని అనుకుంటారు. మరి చేయి అంటే ఏమిటి? శివబాబాకైతే ఫరిశ్తా రూపం కూడా లేదు. మరి చేయి ఏమిటి? శ్రీమతము అనే చేయి. విదేశాలలో చేతిలో చేయి వేసి నడవడం ఫ్యాషన్ కదా. మరి ఇక్కడ చేయి అంటే శ్రీమతము. అందరూ చేతిలో చేయి వేసి నడిచేవారే కదా! శక్తి ఉందా? బ్రహ్మాబాబా చూడండి, అడుగడుగులో శ్రీమతంపై నడిచి మీ అందరికీ చేసి చూపించారు. ఏమి చెయ్యాలి, ఎలా చెయ్యాలి, ఉదాహరణగా నిలిచారు. సాకారంలో ఉదాహరణగా అయ్యారు. నిరాకారుని విషయం వదిలిపెట్టండి కానీ బ్రహ్మాబాబా సాకారంలో మీకు తోడుగా ఉన్నారు కదా. ఎలా అయితే బ్రహ్మాబాబా శ్రీమతం అనే చేతిలో చేయి వేసి ఫరిశ్తాగా అయిపొయ్యారో అలాగే ఫాలో ఫాదర్! ఫాలో ఫాదర్ గుర్తుంది కదా! మరి ఏమి ఫాలో చెయ్యాలి? అన్ని విషయాలూ స్పష్టం చేసి చూపించారు. బ్రహ్మాబాబా ముఖము మరియు నడవడిక అందరికీ తెలుసు కదా! మీ బుద్ధి ద్వారా అయితే బ్రహ్మాబాబాను ఇమర్జ్ చేసుకోగలరు కదా! బ్రహ్మాబాబా ఏ దినచర్య, ఎటువంటి దినచర్యను సాకర తనువులో ఉండి చేసారో, సాకారంలో కూడా అన్నీ అనుభవం చేసారు. బ్రహ్మాబాబా చరిత్ర అయితే అందరికీ తెలుసు. మరి ఫాలో ఫాదర్. మిమ్మల్ని పక్కా చెయ్యడానికే బ్రహ్మాబాబా ప్రతి అడుగు రివైజ్ చెయ్యబడ్డది. ఏమేమి చేసారు అని 8 అడుగులు చదువుతారు కదా! కేవలం వాటిని ఫాలో చెయ్యండి. ఫాలో చెయ్యడము అంటే బ్రహ్మాబాబా సమానంగా అవ్వడము. మరి ఆలోచించండి, ఇద్దరు తండ్రులపై ప్రేమ ఉంది. ప్రేమ అంటే, ముందు కూడా వినిపించి ఉన్నాము కదా, ప్రేమకు ప్రాక్టికల్ రూపము బ్రహ్మాబాబా చెప్పింది, చేసింది పిల్లలు చేసి బాబా సమానంగా అవ్వడము. సత్యమైన హృదయపూర్వక ప్రేమంటే ఇదే. కొంతమంది పిల్లలు ఏమి చేస్తారు? బ్రహ్మాబాబా సమానంగా చెయ్యాలి అని అనుకుంటారు కానీ ముందు చేసి తర్వాత ఆలోచిస్తారు అంటే బ్రహ్మాబాబా సమానంగా చేసినట్లు కాదు కదా. చేసేసారు. కానీ ఫాలో చెయ్యడమంటే ముందు ఆలోచించండి, ఆలోచించే ముందు కూడా ఆలోచించండి–ఈ సంకల్పం బ్రహ్మాబాబా సమానంగా ఉన్నదా? ఒకవేళ చేసుంటే ప్రాక్టికల్‌లో చెయ్యండి. చేసిన తర్వాత ఆలోచించకండి. ముందు ఆలోచించి తర్వాత ఫాలో చెయ్యండి. బ్రహ్మాబాబాను ఫాలో చెయ్యడమంటే బ్రహ్మాబాబా సమానంగా అవ్వడము. ధైర్యముందా? ఫాలో చేసే ధైర్యముందా? చెయ్యాల్సిందేనని భావించేవారు చేతులెత్తండి. ముందు ఆలోచించండి తర్వాత చెయ్యండి. చేసిన తర్వాత ఆలోచించడం కాదు.

ఈరోజు బాప్‌దాదా విశేషంగా సంతుష్టత శక్తిని పిల్లలందరిలో బ్రహ్మాబాబా సమానంగా చూడాలనుకుంటున్నారు. ఈ ఒక్క సంతుష్టత శక్తిలో అన్ని శక్తులూ వచ్చేస్తాయి. మరి ఈరోజు బాప్‌దాదా ఇస్తున్న విశేషమైన వరదానము - సంతుష్టత శక్తి భవ! ఏమి జరిగినా కానీ మీ సంతుష్టత శక్తిని వదిలి పెట్టకండి. కొంతమంది ఆత్మిక సంభాషణలో ఏమంటారంటే, సంతుష్టంగా అవ్వడం సహజమే కానీ సంతుష్టపరచడం చాలా కష్టము అని. ఎవరు ఏమి చేసినా కానీ, అది మంచిది కాదని మీకు అర్థమయింది. అప్పుడు మనసులో ఏమి పెట్టుకుంటారు? వీరిలా చేసారు, వీరిలా చేసారు, వీరి స్వభావమిలా ఉంది, వీరిది ఇలా ఉంది. మనసులో పెట్టుకోకండి ఎందుకంటే మీరు మీ మనసులో బాబాను పెట్టుకున్నారు. పెట్టుకున్నారు కదా? తల ఊపండి. పక్కాగా పెట్టుకున్నారా? లేక తీస్తూ పెట్టుకుంటూ ఉంటారా? ఒకవేళ మీ మనసులో బాబాను పెట్టుకుంటే, ఆ మనసులో బాబాతోపాటు విషయాన్ని కూడా పెడ్తారా! కనుక, మనసులో పెట్టుకోకండి. ఇందుకు యుక్తి కూడా బాప్‌దాదా ముందే వినిపించి ఉన్నారు, సదా అటువంటి ఆత్మల పట్ల శుభ భావన, శుభ కామన ఉంచి మీ శుభ కామనను ఉపయోగించండి. వీరు మంచిగా చెయ్యలేదు అని మీకు తెలుసు, అంటే మంచి వస్తువు కాదు అని అర్థం కదా! మీకు ఎవరైనా పాడైన వస్తువును ఇస్తే తీసుకుంటారా? మంచిది కాదని తెలిసినప్పుడు బుద్ధిలో పెట్టుకోవడము, మనసులో పెట్టుకోవడము ఎందుకు? పాడైన వస్తువును అసలెందుకు తీసుకున్నారు? ఇలా సదా మీ మనసులో బాబానే పెట్టుకుంటూ ఉంటే బాబా సమానంగా అయిపోతారు. ఈ ప్రతిజ్ఞ అయితే ఉంది కదా, బాబా సమానంగా అవ్వాలి కదా! పక్కాగా అవ్వాలా? లేక అవుతామో లేదో తెలీదు అని అంటారా? ఇలా అయితే ఆలోచించడం లేదు కదా? ప్రేమ అంటే ఫాలో ఫాదర్. బాప్‌దాదా ఇప్పుడు పిల్లలు ఒక్కొక్కరినీ శుభ భావన, శుభ కామనలతో సంపన్నంగా చూడాలనుకుంటున్నారు.

టీచర్లు తయారవుతారా? టీచర్లపై బాప్‌దాదాకు విశేషమైన ప్రేమ ఉంది. ఎందుకని ప్రేమ? ఎందుకంటే బాప్‌దాదా గద్దెపై కూర్చునే ధైర్యమును చేసారు కనుక. అంటే టీచర్లలో ధైర్యముంది కదా? ప్రతి టీచర్ నుండి బాబా ఏమి ఆశిస్తున్నారంటే ప్రతి ఒక్కరి ఫీచర్స్‌తో ఫ్యూచర్ కనిపించాలి. నిమిత్తమైన టీచర్లకు బాప్‌దాదా చెప్తున్నారు కానీ మీరు కూడా తోడుగా ఉన్నారు కదా! బాప్‌దాదా 75 సంవత్సరాల క్రితం చిన్న చిన్న పిల్లలకు బోర్డింగ్‌లో ఈ శిక్షణే ఇచ్చారు–సంతోషకర ముఖము, సంతోషకర అదృష్టము కలిగిన ఆత్మగా ప్రతి ఒక్కరి ముఖం ఉండాలి అని. ఇప్పుడు కూడా బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, 'వీరు సంతోషంగా, అదృష్టంగా ఉన్నారు అని పిల్లలందరి ముఖము ద్వారా కనిపించాలి.' మీ వాణి ద్వారా చాలా సేవను చేసారు, మంచిగా చేసినందుకు సర్టిఫికేట్ అయితే ఉంది కానీ ఇప్పుడు మీ ముఖము మరియు నడవడికతో సేవలో ముందుకు వెళ్ళండి. ఎలా అయితే ఒక పేదవాడికి లాటరీ వస్తే అతడి ముఖము మరియు నడవడిక మాట్లాడుతుంది కదా! అతడి ముఖం చూసి అందరికీ అర్థమవుతుంది ఇతడికేదో లభించిందని! ఇదే విధంగా మీ ముఖము మరియు నడవడికతో వీరికి విశేషమైన ప్రాప్తి

ఏదో లభించింది అని తెలుసుకోవాలి.

ఈరోజు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? బ్రహ్మాబాబా సమానంగా అవ్వండి. ఫాలో ఫాదర్ ఎందుకంటే సమయపు పరిస్థితులు అలజడిలోకి వస్తున్నాయి కూడా, మరింత రానున్నాయి అందుకే బాప్‌దాదా పిల్లలందరికీ ఇవ్వాలనుకుంటున్న శిక్షణ ఏమిటంటే-'సదా సంతోషంగా ఉండండి, సంతోషాన్ని పంచండి. ఎంతగా సంతోషాన్ని పంచుతారో అంతగా సంతోషము పెరుగుతుంది.' మిమ్మల్ని సంతోషంగా చూసి ఎదుటివారు 5 నిమిషాలైనా సంతోషపడనివ్వండి. దుఃఖంతో ఉన్న ఆత్మలు ఒకవేళ మిమ్మల్ని చూసి 5 నిమిషాలైనా సంతోషపడితే ఇది వారికి బాగా మనసుకు నచ్చిన విషయం అవుతుంది. ఈరోజు బాప్‌దాదా విశేషంగా, 'సంతుష్టత శక్తిని పిల్లలందరూ తమ ముఖము మరియు నడవడికలో ధారణ చేసుకుని ఇతరులకు కూడా చేయించడంలో విశేషమైన శ్రద్ధ వహించాలని చెప్తున్నారు.' అచ్ఛా.

ఈరోజు మొదటిసారి వచ్చినవారు లేవండి. చూడండి, మీకు కనిపిస్తుందా! సగం క్లాసు క్రొత్తవారే ఉన్నారు. చేతులెత్తండి. చూడండి, అందరి చేతులు చూడండి. మీ క్రొత్త సోదరసోదరీలు ఎంతమంది మీతో కలిసారో చూడండి. అభినందనలు, చాలా చాలా అభినందనలు. ఇప్పుడు ఎలా అయితే ఇక్కడవరకు చేరుకున్నారో, బాప్‌దాదాను కలుసుకునేంత వరకు చేరుకున్నారు కదా, ఇకముందు ఏమి చెయ్యాలి? ఫాలో ఫాదర్ బ్రహ్మాబాబా. బాప్‌దాదాకు కూడా పిల్లలైన మిమ్మల్ని చూసి చాలా సంతోషంగా ఉంది, వాహ్!పిల్లవాడు వచ్చేసాడు! మా సోదరసోదరీలు వచ్చేసారు, వచ్చేసారు, వచ్చేసారు అని పరివారానికంతా సంతోషంగా ఉంటుంది. ఇప్పుడు ఫాలో బ్రహ్మాబాబా. ఎప్పుడైనా ఏమైనా జరిగినా కానీ, ఏదైనా ప్రశ్న ఉన్నా, ఏదైనా సమస్య ఉన్నా, ఇది సమస్యల ప్రపంచమే కదా! వెంటనే మీ టీచర్ ద్వారా దాని పరిష్కారాన్ని పొందండి. రెండు రోజులు గడిచిపోయినా ఇలాగే సమస్య ఉంది అని అనకండి ఎందుకంటే వెనుక వచ్చారు, వెళ్ళాల్సింది ముందుకు కదా! వెనుక ఉండాలనుకుంటున్నారా? కాదు. ముందుకు వెళ్ళాలనుకుంటున్నట్లయితే ముందుకు వెళ్ళేందుకు ఈ ఒక్క విషయం చెయ్యండి-మనసులో ఎటువంటి వ్యర్థమునూ పెట్టుకోకండి. ఇందుకు అమృతవేళ బాబాతో మిలనము అయ్యాక, ఒకటైతే అమృతవేళ తప్పకుండా చెయ్యాలి. దాని తర్వాత రోజంతటి దినచర్య, అందులో మనసు బిజీగా ఉండాలి. ఏదో ఒక డ్రిల్, అనేక డ్రిల్స్ బాప్‌దాదా వినిపించి ఉన్నారు, ఏదో ఒక డ్రిల్‌ను తప్పక చెయ్యండి. మధ్య మధ్యలో సమయాన్ని కేటాయించి, క్రొత్తవారైనా పాతవారైనా కానీ పూర్తిగా అశరీరిగా అయ్యే డ్రిల్‌ను తప్పకుండా చెయ్యండి ఎందుకంటే రానున్న సమయంలో ఒక్క సెకండులో అశరీరిగా అవ్వవలసి ఉంటుంది. ఈ డ్రిల్‌కు మాకు సమయం లేదు అనంటే, ఎంత బిజీగా ఉన్నా, దప్పిక వేస్తే నీళ్ళు త్రాగడానికి లేవరా? తప్పదు అని భావించి లేస్తారు కదా. అలాగే అశరీరిగా అయ్యే ఈ ఒక్క నిమిషపు అభ్యాసాన్ని తప్పకుండా చెయ్యండి. ఆ సమయంలో ప్రాక్టీస్ చెయ్యలేరు. సమయము వచ్చినప్పుడు చేసేద్దాములే అని కొందరు అనుకుంటారు. కానీ కాదు. జన్మజన్మల నుండి ఉన్న ఈ దేహ అభిమానము ఆ సమయంలో అశరీరిగా అవ్వనివ్వదు కావున ఇప్పటినుండే సమయాన్ని కేటాయించి రోజంతటిలో పదే పదే ఏ సమయమైతే నిశ్చితం చేసుకున్నారో, ఆ సమయంలో ఒక్క క్షణంలో 'నేను అశరీరి ఆత్మను' అని ఆత్మ స్వరూపంలో స్థితులైపోండి. దేహాభిమానము తన వైపుకు ఆకర్షించకూడదు. ఈ అభ్యాసము అందరూ చెయ్యాలి. క్రొత్తవారైనా పాతవారైనా కానీ ఈ అభ్యాసం చెయ్యాల్సిందే ఎందుకంటే బాప్‌దాదా కొంత సమయం నుండి ఈ విషయాన్ని చెప్తూ వచ్చారు. తప్పకుండా చెయ్యాల్సిందే. లేకపోతే శ్రీమతము అనే చేతిలో చేయి వేసి నడవలేము. కలిసి వెళ్తాము, కలిసి రాజ్యంలోకి వస్తాము అన్నది మీ ప్రతిజ్ఞ కదా. ఈ డ్రిల్‌ను అందరూ చెయ్యాలి. ఇకపోతే వచ్చిన క్రొత్తవారు సంతోషంగా ఉండండి, సమృద్ధిగా ఉండండి, ముమ్ముందుకు వెళ్తా ఉండండి. అచ్ఛా.

**సేవ టర్న్ మహారాష్ట్ర, ఆంధ్ర మరియు ముంబయి వారిది:-** అచ్ఛా. ఈ జోన్ సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. పేరు ఉంది మహారాష్ట్ర అని మరి 'మహా'గా ఉంటారు కదా. పేరునుబట్టి సంఖ్య కూడా మహాన్‌గా ఉంది. ముంబయి మరియు ఢిల్లీ రెండు స్థానాలలో బాబాకు ఒక్క విషయం చూసి ఉల్లాస ఉత్సాహాలు ఉంటాయి. సేవ అయితే చేస్తున్నారు, అందులో చెప్పేదేమీ లేదు. మంచిగా చేస్తున్నారు, చేస్తూ ఉంటారు కానీ బాప్‌దాదా ఢిల్లీ మరియు ముంబయినుండి ఏమి కోరుకుంటున్నారంటే మీ సంబంధ సంపర్కంలోకి వచ్చిన విశేష ఆత్మలు, మైక్‌గా కూడా అవ్వగలవు, తర్వాత వారిని వారసులుగా కూడా చెయ్యవచ్చు. ఇటువంటి గ్రూప్‌ను తయారు చెయ్యండి ఎందుకంటే మెజారిటీ వర్గాలు తమ లిస్టును బాబాకు ఇచ్చేసాయి. ఆ లిస్టును చూసాము. లిస్టులో మంచి మంచివారున్నారు, వారు మంచి పేరును తీసుకురాగలరు. ఇప్పుడు వారిని ప్రత్యక్షం చెయ్యండి. మీ బదులు వారు భాషణ చెయ్యాలి. మీ అనుభవాన్ని వారు వినిపించాలి, జ్ఞానము ఏమిటి, ఇక్కడకు వచ్చాక జీవితంలో కలిగిన తేడా ఏమిటి అని వర్ణించాలి. ఫంక్షన్ జరిగినప్పుడు, ఇప్పుడు కూడా కొంతమంది తమ అనుభవాలను చక్కగా వినిపిస్తారు కానీ అదైతే ఫంక్షన్‌లో వినిపించారు, కానీ నిరంతరం జీవితంలో అనుభవించాలి. ఇలా అటెన్షన్ ఉంచితే తయారయ్యేవారున్నారు ఎందుకంటే బాప్‌దాదా ఏ లిస్టునైతే చూసారో, అందరి లిస్టు ఎంతో యోగ్యంగా ఉంది కానీ కొద్దిగా పురుషార్థం చేసి వారిని ముందుకు తీసుకురండి. ప్రతి ఒక్క వర్గంవారు వాస్తవానికి ఈ లిస్టును ప్రత్యక్ష రూపంలో పరివారము మరియు బాబా ఎదుటకు తీసుకురావాలి. వర్గాలవారు కార్యమునైతే చేసారు. కార్యమునైతే చేసారు కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే చాలాకాలం నుండి చేస్తున్నారు, ఇప్పుడు ఏదైనా నవీనతను తీసుకురండి. నవీనత ఏమిటంటే వారసులుగా చెయ్యండి. కనీసం సంపర్కంలో ఉండేవారు సంబంధంలోకి రావాలి, సంబంధం తర్వాత సేవలోకి రావాలి. సంబంధం అంటే

కేవలం వచ్చిపోయే సంబంధం కాదు. బాబా మరియు పరివారానికి తోడుగా నిలవాలి. ఇది కూడా జరిగేది ఉంది, ఇప్పుడు బాప్‌దాదా ఏమి చూసారంటే బ్రాహ్మణులు కలిసి ఏదైనా ఒక సంకల్పం చేస్తే అది జరిగి తీరవలసిందే కానీ అందరిదీ ఒకే సంకల్పము అయి ఉండాలి ఎందుకంటే ఇప్పుడు వాయుమండలం మారిపోయింది. ఎప్పటినుండైతే మీరు 75 సంవత్సరాలు జరుపుకుంటున్నారో అప్పటినుండి బ్రహ్మకుమారీలు ఏదో చేస్తున్నారు, ఏదో మంచే చెప్తున్నారు, చెయ్యగలరు అని లోకులు అర్థం చేసుకుంటున్నారు. ఇప్పుడు ఇంతవరకు ఛేంజ్ వచ్చింది. మీరు కూడా ఛేంజ్‌కు తగ్గట్లుగా కొద్దిగా కృషి చేస్తే మీ పరివారము ఎంతగా పెరిగిపోతుంది! ఇటువంటి వారి సంగఠన ఎక్కడైనా చెయ్యండని బాప్‌దాదా చెప్తున్నారు. మధువనంలో కలవడానికి రావడం వేరే విషయము కానీ పరివారానికి చెందిన వారిగా అయ్యి రావాలి ఎందుకంటే సేవలో ఏదో ఒక నవీనత అయితే కావాలి కదా! అచ్ఛా. బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే వీరు లేచారు కదా అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా ఆశ ఒకటి ఇంకా మిగిలిపోయి ఉంది. జోన్‌వారి పట్ల. అది ఏమిటి? ప్రతి సెంటరు ఈ శుభవార్తను వ్రాయాలి, మా సెంటరు నిర్విఘ్నంగా ఉంది. కలుపుగోలుగా ఉంది. బాబా పిల్లలందరూ ఎక్యురేట్‌గా, తయారు చేయబడ్డ ప్రోగ్రామ్ అనుసారంగా బిజీగా ఉన్నారు, నిర్విఘ్నంగా ఉన్నారు అని వ్రాయాలి. ఇలా ఇప్పటివరకు ఏ జోన్‌నుండి రాలేదు. మరి మహారాష్ట్ర అయితే మహాన్ కార్యాలు చేస్తుంది కదా! ఇప్పటివరకు ఏ జోన్ వారూ ఈ శుభవార్తను పంపలేదు. అవ్వాలి. అవ్వాల్సిందే. మీరే కదా, ఇంకెవరు అవుతారు! మీ తపస్సు తక్కువైనదేమీ కాదు. టీచరైనా, విద్యార్థి అయినా ప్రపంచం దృష్టిలో ప్రతి ఒక్కరూ మహాన్ ఆత్మలే. ఇప్పుడిప్పుడే మీరు ఈ నిర్విఘ్నము గురించి కొద్దిగా పురుషార్థం చేసినా కానీ, ఎలా అయితే మీ జడ చిత్రాలను ఎంతో శుభ భావనతో చూస్తారో అలాగే మిమ్మల్ని చైతన్య దేవీదేవతల రూపంలో చూస్తారు. సేవ అయితే అందరూ చాలా బాగా చేసారు. ఇందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు.

**నిజార్ లేవండి.** (బాప్‌దాదా నిజార్ సోదరుడిని లేవమన్నారు) బాప్‌దాదా సమాచారమును విన్నారు. మీరు ఏ రూపురేఖలనైతే తయారు చేసారో అది మంచిగా ఉంది ఇకముందు కూడా ఇంకా మంచిగా అవుతూ ఉంటుంది కనుక ముందుకు సాగుతూ వెళ్ళండి. బాప్‌దాదా సమాచారాన్ని విన్నారు.

**ఐ.టి. గ్రూప్:-** చిత్రాలు మరియు బోర్డును కూడా మంచిగా చేస్తారు. బాప్‌దాదా ముందు కూడా వినిపించి ఉన్నారు, బాప్‌దాదా ఏమి చూసారంటే ప్రతి వర్గంవారు ఏదో ఒక నవీనతను చేస్తున్నారు కూడా. ఇప్పుడు ప్రతి వర్గంద్వారా సందేశం కూడా బాగా వ్యాపించింది. ఎలా అయితే డాక్టర్ల సేవలో, మెడికల్ వర్గంలో హృద్రోగాలను నయం చెయ్యడానికి అఫిషియల్‌గా వేసారో, ఇలా అఫిషియల్ బుక్‌లో వెయ్యడం వలన ఇది అడ్వర్‌టైజ్ చెయ్యడానికి మంచిగా ఉపయోగపడటాన్ని బాప్‌దాదా చూసారు. ఇలాగే మిగతా జోన్‌వారు మంచివారు, నిమిత్తమై సందేశాన్ని వ్యాప్తి చెయ్యగలిగినవారితో కనెక్షన్ పెట్టుకున్నారు. దాని రిజల్టు కూడా మంచిగా ఉంది. బాప్‌దాదా ప్రతి వర్గంవారికి ఇదే చెప్తున్నారు, ఇప్పుడెలా అయితే ముందుకు సాగుతున్నారో ఇలాగే ఇంకా ముందుకు వెళ్తున్నట్లయితే అందరి దృష్టి మీపై పడుతుంది. నెమ్మది నెమ్మదిగా విశ్వంలో ప్రసిద్ధి అవుతూ ఉంటారు కావున బాప్‌దాదా ఈ వర్గం వారికి కూడా అభినందనలు తెలుపుతున్నారు. అందరూ పురుషార్థం మంచిగా చేస్తున్నారు. పురుషార్థంతో పాటు బాప్‌దాదా మీ అందరికీ తోడుగా ఉన్నారు. అచ్ఛా.

**డబుల్ విదేశీ సోదరసోదరీలు:-** డబుల్ విదేశీయులు డబుల్ నుండి డబుల్ అయిపోతున్నారు. బాప్‌దాదా ఏమి చూసారంటే వీరు స్వయంపై, స్వమానంపై మరియు తమ వృత్తిపై మంచి అటెన్షన్‌ను పెడ్తున్నారు మరియు అందరికీ అటెన్షన్ ఇప్పిస్తున్నారు కూడా. యజ్ఞ స్నేహి యొక్క పాత్ర కూడా, యజ్ఞ సహయోగి యొక్క పాత్ర కూడా మంచిగా చేస్తున్నారు కావున డబుల్ విదేశీయులకు అనేకసార్లు అభినందనలను తెలుపుతున్నాము. బాప్‌దాదా మీ కథలన్నీ వింటూ ఉంటారు. కేవలం స్నేహి కాదు, స్నేహితో పాటు సహయోగిగా ప్రతి కార్యంలోనూ అవుతూ ఉంటారు. తమ భవిష్యత్తును జమ చేసుకోవడంలో తెలివైనవారు అందుకే చూడండి ఎన్ని దేశాలనుండి వచ్చారో. బాప్‌దాదా ఈ సంగఠనను చూసి, స్నేహి సహయోగిగా అయ్యి ప్రతి కార్యంలోనూ సహాయాన్ని అందించే గ్రూపును చూసి సంతోషిస్తున్నారు. సంతోషంగా ఉన్నారు, మీరు కూడా సంతోషంగా ఉన్నారు, బాబా కూడా సంతోషంగా ఉన్నారు మరియు పరివారం కూడా సంతోషంగా ఉంది. డబుల్ విదేశీయులు మధువనానికి అలంకారము అని మధువనంవారు అంటూ ఉంటారు అంతేకాక తండ్రికున్న 'విశ్వ కళ్యాణకారి' అన్న పేరును విదేశీయులు సిద్ధి చేసారు అందుకే అందరూ తీవ్ర పురుషార్థిగా అయి ఉండండి. పురుషార్థిగా కాదు తీవ్ర పురుషార్థిగా ఉండండి. ఎందుకంటే ఇప్పటికీ అందరూ తీవ్ర పురుషార్థిలుగా అయ్యేందుకు సమయము ఉంది. పురుషార్థము చేసే సమయము ఇప్పుడు పోయింది, ఇప్పుడిది తీవ్ర పురుషార్థం చేసే సమయము. ఎప్పుడు కూడా సాధారణ పురుషార్థిగా అవ్వద్దు. తీవ్రత ఉందా అని సదా పరిశీలించుకోండి. సాధారణంగా అయిపోలేదు కదా? సమయము కూడా ఇప్పుడు సూచన ఇస్తుంది - తీవ్ర పురుషార్థిగా అవ్వమని. బాప్‌దాదా సంతోషంగా ఉన్నారు, పరివారం సంతోషంగా ఉంది. అందరికీ అభినందనలు తెలుపుతున్నాము. బాబాకు సంతోషంగా ఉంది. ఎన్ని దేశాలనుండి వచ్చారో చూడండి. అచ్ఛా.

నలువైపుల దూరంగా కూర్చుని ఉన్నాకానీ హృదయంలో ఇమిడి ఉన్న పిల్లలను బాప్‌దాదా కూడా చూస్తున్నారు. అందరి ప్రేమ నిండిన సుగంధము మధువనంలోకి చేరుకుంటుంది. ఇప్పుడు అందరూ తీవ్రగతితో నడవండి, తీవ్ర పురుషార్థం చెయ్యండి తీవ్రత ప్రపంచంలోని వారిలో సుఖాన్ని తీసుకురావాలి. దుఃఖంతో ఉన్నవారిని సంతోషంగా చెయ్యాలి. సంతోషంగా ఉండే

సందేశాన్ని అందరికీ ఇచ్చి అందరినీ సంతోషంగా చెయ్యండి, ఈ సేవలో తీవ్రత ఉంది. ఇంకా తీసుకురావాల్సి ఉంది కూడా. అచ్ఛా. అందరూ హృదయపూర్వక చాలా-చాలా ప్రియస్మృతులు స్వీకరించండి.

**మోహిని అక్కయ్యతో:-** ఇలాగే ఇమర్జెన్సీలో తీవ్ర పురుషార్థం చెయ్యండి. ఎంతగా తీవ్ర పురుషార్థం చెయ్యండంటే అందరూ చూసి ఆశ్చర్యపోవాలి. వీరు అద్భుతం చేసారు అని అనుకోవాలి. ముందు నుండే చెక్ చేయించుకుంటూ ఉండండి. వదిలిపెట్టేస్తూ ఉంటారు కదా, మధ్యమధ్యలో చెకింగ్ చేసుకుంటూ ఉండండి. అప్పుడు ఏదైనా జరగక ముందే వైద్యం మొదలవుతుంది. ప్రతి 15 రోజులు లేక నెలకొకసారి చెకింగ్ చేయించుకోండి. అప్పుడు మంచిగా ఉంటారు. చాలా మంచిది.

**నీలూ అక్కయ్యతో:-** సహజంగా ఉంది కదా యాత్ర. కష్టంగా లేదు కదా. (పాస్ అయ్యారు) పాస్(దగ్గరగానే) ఉండండి. (నీలూ అక్కయ్య మరియు మోహిని అక్కయ్య ఇద్దరికీ గుల్జార్ దాదీ చాలా మంచి సకాశ్‌ను ఇచ్చారు) అందరూ ఇచ్చారు. మధువనాన్ని ఎవ్వరూ మర్చిపోలేరు. మధువనం అయితే అందరి నరనరాలలో ఇమిడి ఉంది. అచ్ఛా.

**దాదీ జానకితో:-** లండన్ వెళ్తున్నారు కదా. వెళ్ళే విధంగా ఆరోగ్యం ఉంటే వెళ్ళండి, లేకపోతే వెళ్ళకండి. (అమెరికా వారు చాలా తయారీలు చేస్తున్నారు) ఎన్ని తయారీలు చేసినా కానీ మీరు నడిపించగలిగితేనే వెళ్ళండి. మీరు మీ ఆరోగ్యాన్ని చూసుకుని నడిపించగలిగితే నడిపించండి.

**ముగ్గురు పెద్దన్నయ్యలతో:-** బాప్‌దాదా మీ మీటింగ్ సమాచారాన్ని విన్నారు. ఏదైతే ఆలోచించారో అది మంచిగా ఉంది, దాని అనుసారంగానే నడవండి. సహాయం లభిస్తుంది. కొద్దిగా వ్యాప్తి చేస్తే సహాయం చేసేవారు కూడా వచ్చేస్తారు. ఇకపోతే ఎలా అయితే ఆలోచించారో అది మంచిగా ఉంది. (యునివర్శిటీ గురించి రమేష్ అన్నయ్య అడిగారు)

బాప్‌దాదా ఏమనుకుంటున్నారంటే ముందు భిన్న భిన్న యునివర్శిటీలలో సేవను చెయ్యండి. ఎలా అయితే ఇప్పుడు ఒక యునివర్శిటీ కన్‌క్షన్‌లో చేసారు కదా అలా ఇతర యునివర్శిటీలలో సేవను చెయ్యండి. వారి సేవను చేసి వారినీ కలుపుకోండి. ఇప్పుడింకా ఎన్ని యునివర్శిటీలు మిగిలి ఉన్నాయి, ముందు వాటి సేవను చెయ్యండి, తర్వాత ఆఫర్లు అవే మీ వద్దకు వస్తాయి. మీరింత ఖర్చు చేయనవసరం లేదని వారే అంటారు. ఒక యునివర్శిటీలో చెయ్యడం వలన ప్రసిద్ధి అయింది కదా అలా 10-12 పెద్ద పెద్ద యునివర్శిటీలలో సేవను చేసి చూడండి. అప్పుడు వారే మీకు యునివర్శిటీను తయారు చేసి ఇస్తారు, మీరు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఇలా కలుస్తూ ఉండండి, ఫైనల్ చేస్తూ ఉండండి.

(చండీగఢ్‌లో ప్లాటినమ్ జూబ్లీ కార్యక్రమం చాలా బాగా జరిగింది, పూరీలో జరుగనుంది) అన్ని స్థానాలలో తమ తమ విధి ప్రమాణంగా సంతోషంగా మరియు పెద్ద మనసుతో చేసారు. అన్ని వైపుల రిజల్టు మంచిగా ఉంది.

**సోదరుడు రామనారాయణ్ మీణా, ఉపాధ్యక్షులు-రాజస్థాన్ విధానసభ:-** ఇప్పుడు బ్రాహ్మణ కులంలో విశేషమైన పాత్రను నిర్వహించండి. (మీ పిల్లలము) అన్నిటికన్నా మంచిది పిల్లలు బాలక్ సో మాలికులు. బాలకుడు సదా యజమానిగా ఉంటాడు. అమృతవేళ లేచి, ఎన్ని గంటలకు లేవగలిగితే అన్ని గంటలకు లేచి అమృతవేళ బాబాను గుర్తు చేసి రోజూ బాబానుండి ఆశీర్వాదాలను తీసుకోండి. బాబానుండి ఆశీర్వాదాలు లభిస్తే సంతోషంగానూ ఉంటారు, నిర్విఘ్నంగానూ ఉంటారు. అంతా మంచిగా అయిపోతుంది. మీలో శక్తి నింపుకుంటే వారిలో కూడా శక్తిని నింపగలరు. అయిపోతుంది కేవలం కొద్దిగా ఉదయాన్నే లేచి బాబాను గుర్తు చేసి శక్తిని తీసుకుంటూ ఉండండి. నా బాబా అంటూ ఉండండి, శక్తిని తీసుకుంటూ ఉండండి.

మధువనం చూసారు, పరివారాన్ని చూసారు, మంచిగా అనిపిస్తుంది కదా. ఇప్పుడు ఈ పరివారానికి ఎంతగా సమీపంగా వస్తారో అంతగా లాభం కలుగుతూ ఉంటుంది.

**సురేష్ ఓబరాయ్:-** ఎలా అయితే సేవను ప్రారంభించారో అలాగే చేస్తూ ఉండండి.

**శివాని అక్కయ్యతో:-** వరదాని ఉన్నారు. బాబా నుండి మంచి వరదానము లభించింది.

## "నాది అన్న దానిని నీది లోకి పరివర్తన చేసి నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి. బాబా ప్రేమలో మరియు సేవలో మనసును ఎంతగా బిజీగా పెట్టుకోండంటే వ్యర్థము రావడానికి మార్జిన్ ఉండకూడదు."

ఈ రోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తమ నిశ్చింత చక్రవర్తులను చూస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ ఉదయమే లేచి నిశ్చింత స్థితిలో స్థితి అయ్యి ప్రతి కర్మను చేస్తారు. నిశ్చింత చక్రవర్తి జీవితం యొక్క అనుభవం పిల్లలందరికీ అనుభవమే. చక్రవర్తిత్వం కూడా మరియు నిశ్చింతత కూడా, ఎంత ప్రియంగా అనిపిస్తుంది! ఎందుకంటే మీరందరూ బాబాకు చింతలను ఇచ్చేసి సంతోషాలను తీసుకున్నారు. అది కూడా అవినాశీ సంతోషాన్ని తీసుకున్నారు. ఈ నిశ్చింత జీవితం ఎంత ప్రియమైనదో ప్రతి ఒక్కరూ అనుభవం చేస్తున్నారు. రాత్రి, పగలు ఏ విషయంలోనూ చింత లేదు, సంతోషము. ఇలా నిశ్చింతగా ఉండే జీవితాన్ని బాబా కేవలం ఈ ఒక్క జన్మకు మాత్రమే ఇవ్వలేదు, అనేక జన్మలకు నిశ్చింత చక్రవర్తులుగా చేసారని మీకు తెలుసు. నిశ్చింత జీవితం ఉంది, ఇప్పుడు అనుభవం చేస్తున్నట్లయితే సదా మస్తకంపై దివ్యమైన మెరిసే జ్యోతి కనిపిస్తూ ఉంటుంది. ఒకవేళ చింత ఉన్నట్లయితే తల మీద అనేక రకాల దుఃఖపు బుట్టలు కనిపిస్తాయి. ఈ నిశ్చింత జీవితం యొక్క విధి చాలా సహజమైనది. హద్దు యొక్క 'నాది-నాది'ని 'నీది'లోకి పరివర్తన చేసెయ్యడము. నేను మరియు నీదిలో కేవలం ఒక్కటే తేడా ఉంది. 'నే' మరియు 'నీ'. కానీ 'నాది'ని 'నీది'లోకి పరివర్తన చేసినప్పుడు జీవితం ఎంత సంతోషంగా అయిపోతుంది! అయిపోయింది కదా, తల ఊపండి. అయిపోయిందా! నిశ్చింత జీవితం అయిపోయింది.

బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరి నుండి ఏమి కోరుకుంటున్నారంటే, చింతల జీవితానికి ఆధారము వ్యర్థ సంకల్పము, మరి పిల్లలందరి లోపల ఉన్న వ్యర్థ సంకల్పాల అంశము కూడా మిగలకూడదు ఎందుకంటే ఎప్పుడైతే మీరు 'నాది'ని 'నీది'లోకి పరివర్తన చేసినప్పుడు మీరు ఏమైపోయారు? మీరు నిశ్చింత చక్రవర్తులుగా అయిపోయారు. నిశ్చింత చక్రవర్తుల జీవితం ఎంత ప్రియమైనది! ప్రతి కర్మను చేస్తూ కూడా నిశ్చింత చక్రవర్తి. ఏ చింత కూడా లేదు – ఎందుకు, ఏమిటి, ఎలా, ఎప్పటి వరకు... ఇదంతా సమాప్తమైపోయింది. బాప్‌దాదా ఇప్పుడు ఈ సీజన్ యొక్క చివరి రోజున ఇదే కోరుకుంటున్నారు – పిల్లలు ప్రతి ఒక్కరూ వ్యర్థాన్ని 'నాది' కాక 'నీది'లోకి పరివర్తన చెయ్యండి. అప్పుడు బాబాయే స్వయంగా వాటిని భస్మం చేసేస్తారు. మీరు కేవలం ఈ చిన్నని తేడాను చేసి చూడండి, ఒప్పుకున్నట్లేనా? వీలవుతుందా? వీలవుతుంది అనుకుంటే చేతులెత్తండి. చాలా మంచిది, ఎందుకంటే ఈ 5-6 నెలలు మీరు విశ్వంలోని దుఃఖిత ఆత్మలకు మీ శక్తిశాలి వృత్తి ద్వారా సుఖశాంతుల కిరణాలను ఇవ్వవలసి ఉంటుంది. ఇందులోనే మీ మనసును బిజీగా పెట్టండి. వ్యర్థ సంకల్పాలు కూడా ఎందులో వస్తాయి? మనసులో వస్తాయి కదా! కావున బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, ప్రతి ఒక్క నిశ్చింత చక్రవర్తి తమ మనసును అనగా వృత్తిని ఎంతగా బిజీగా పెట్టుకోండంటే వ్యర్థం వచ్చేందుకు మార్జిన్ ఉండకూడదు. శ్రమించవలసిన అవసరము ఉండకూడదు కానీ బాబా ప్రేమలో ఎంత బిజీగా ఉండండి అంటే, వృత్తితో చేసే సేవలో ఎంతగా మనసును బిజీగా పెట్టండంటే యుద్ధం కూడా చేయనవసరం ఉండకూడదు. 'మేము అనుకోవడం లేదు కానీ వచ్చేస్తున్నాయి' అని కొంతమంది పిల్లలు అంటారు. దీనిని ఏమని అంటారు? మనసును బాబా ప్రేమలో మరియు సేవలో బిజీగా పెట్టలేదు అని అనవచ్చు! అందరినీ అడుగుతున్నాము, మీ ప్రేమ బాబాపై ఎంత ఉంది? ఇలా అడిగితే ఏమని చెప్తారు? అనంతము అని అంటారు. మరి ఎవరి మీదైతే ప్రేమ ఉందో వారు చెప్పిన మాట వినడము కష్టమనిపించదు. మరి మీ అందరి ప్రేమ బాబాపై ఎడతెగనిది కదా! లేక అప్పుడప్పుడూ ఉన్నదా? సదా ఉందా లేక అప్పుడప్పుడూ ఉందా? సదా ప్రేమ ఉంది అనేవారు చేతులెత్తండి. సదా ప్రేమ ఉంది, చూడండి! ఆలోచించండి, సదా ప్రేమ ఉన్నట్లయితే బాబా చెప్పడము పిల్లలు చెయ్యడము ఉండాలి. ఇదైతే తెలుసు కదా!

బాప్‌దాదా ఈ సీజన్‌లో పిల్లలతో ఇదే దృఢ సంకల్పాన్ని చేయించాలనుకుంటున్నారు, తయారుగా ఉన్నారు కదా! తల ఊపండి. దృఢ సంకల్పం చెయ్యడానికి తయారుగా ఉన్నారా? వెనుక ఉన్నవారు తయారుగా ఉన్నారా? మాతలు కూడా తయారుగా ఉన్నారా? పాండవులు కూడా తయారుగా ఉన్నారా? చేతులు పొడవుగా ఎత్తండి. ఇందులో రెండు రెండు చేతులెత్తండి. ఎప్పుడూ వ్యర్థ సంకల్పాలను దగ్గరకు రానివ్వము. వాటి పని రావడము, మీ పని సమాప్తం చెయ్యడము. ఈ సీజన్‌లో బాప్‌దాదా రెండు విషయాలపై శ్రద్ధ పెట్టమని ముందుగానే చెప్పి ఉన్నారు – ఒకటి సంకల్పము, రెండు సమయము. ఈ సంగమంలోని సమయము ఒక్కొక్క నిమిషము యొక్క కనెక్షన్ 21 జన్మలతో ఉంది అని మీకు తెలుసు. ఈ సమయంలో బాప్‌దాదాకు పిల్లలపై, పిల్లలకు బాబాపై ప్రేమ ఉంది. మరి ఈ సంగమంలోని ఒక్క సెకండు, సెకండు కాదు ఎందుకంటే 21 జన్మలతో కనెక్షన్ ఉంది. ఒకవేళ ఇప్పుడు సమయాన్ని కాపాడుకోకపోతే 21

జన్మలు పోగొట్టుకున్నట్లే. బాబాపై ప్రేమ ఉంది. ప్రతి ఒక్కరూ, 'బాబాతో ఉండాలి, ఇప్పుడు కూడా ఉండాలి, కలిసి వెళ్ళాలి' అని అనుకుంటారు. మన ఇంటికి ఇక తిరిగి వెళ్ళాలి కదా. మరి ఇంట్లో కూడా కలిసి ఉండాలి మరియు రాజ్యంలో కూడా బాప్‌దాదాతో పాటు విశేషంగా బ్రహ్మాబాబాతో పాటు రాజధానిలో సమీపంగా రావాలి కావున, బ్రహ్మాబాబా అయితే ఫరిశ్తా రూపంలో ఉన్నారు. మరి మీరు కలిసి వెళ్ళాలి అంటే ఏమి చెయ్యవలసి ఉంటుంది? ఫరిశ్తా అవ్వవలసి ఉంటుంది కదా! ఫరిశ్తా అవుతారా, అవ్వవలసిందే.

బ్రహ్మాబాబా చేతిలో చేయి వేసి కలిసి వెళ్ళాలి కదా, మరి చేయి ఏమిటి? ఫరిశ్తాకు స్థూలమైన చేయి ఉండదు కదా. బ్రహ్మాబాబా చేతిలో చేయి వేయడము అంటే ఏమిటి? శ్రీమతము. బాప్‌దాదా శ్రీమతము ఇదే – ఇప్పుడు నిశ్చింత చక్రవర్తులుగా అయ్యి సదా ఎలా అయితే మీ జగదాంబ పురుషార్థం చేసారో, బాబా చెప్పడము జగదాంబ చెయ్యడము. ఇలా జగదాంబను ఫాలో చెయ్యండి. సమయము మరియు సంకల్పాన్ని సఫలం చేసుకోవలసిందే. వ్యర్థంగా పోకూడదు. వినిపించాము కదా, ఒక్కొక్క సంకల్పం యొక్క కనెక్షన్ 21 జన్మలతో ఉంది. కావున, సదా మనసును బిజీగా పెట్టుకోవాలి అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. మురళి మననంలో కావచ్చు, సేవలో కావచ్చు, ప్రతి సమయం బిజీగా ఉండండి. మీ చార్టును తయారు చేసుకోండి. ప్రతి సమయము మధ్య మధ్యలో బాప్‌దాదా వినిపించిన భిన్న భిన్న డ్రిల్స్ పాటించండి. డ్రిల్స్ తెలుసు కదా – అశరీరిగా అయ్యే డ్రిల్, మీ మూడు స్వరూపాల స్మృతి డ్రిల్. తెలుసు కదా! ఎలా అయితే బాబాకు మూడు రూపాలున్నాయో అలాగే మీకు కూడా మూడు రూపాలున్నాయి – బ్రాహ్మణ, ఫరిశ్తా మరియు దేవత. ఈ మూడు రూపాలలో డ్రిల్ చెయ్యడం ద్వారా మీ మనసును బిజీగా పెట్టుకోండి అందుకే మహా మంత్రము ఏమిటి? మన్మనాభవ.

బాప్‌దాదాకు పిల్లలు ప్రతి ఒక్కరిపై చాలా చాలా ప్రేమ ఉంది కావున పిల్లలందరూ 'విజయీ భవ' అనే వరదానీలుగా అవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. వినిపించాము కదా, 'మేము విజయులుగా అయ్యాము కానీ మాల 108 మాత్రమే ఉంది కదా, అటువంటప్పుడు విజయులుగా అయ్యి మాలలోకి రాలేము కదా' అని కొంతమంది అనుకుంటున్నారు. కానీ బాప్‌దాదాకు ఎంత ప్రేమ ఉందంటే మీరు విజయులుగా అయితే బాప్‌దాదా మాలలో కూడా వరుసలు జోడిస్తారు. మీరు కేవలం విజయులుగా అవ్వండి. మరి ఏమనుకుంటున్నారు? విజయులుగా అవ్వవలసిందే కదా! లేక కేవలం 108 మంది మాత్రమే విజయులుగా అవుతారా? కాదు. బాబా పిల్లలందరూ విజయులే. బాప్‌దాదా పిల్లలందరి మస్తకంపై ఏమి చూస్తున్నారు? విజయ తిలకము, ఎందుకంటే సాధారణ రూపంలో ఉన్న బాబాను గుర్తించారు కదా! చివరి పిల్లవాడైనా కానీ, పురుషార్థంలో ఢీలా అయినా కానీ వారిలోని విశేషత ఏమిటంటే సాధారణ రూపంలో ఉన్న బాబాను గుర్తించి 'నా బాబా' అని అనైతే అంటున్నారు కదా, అందుకే పిల్లలందరూ ధైర్యమును ఉంచి విజయాన్ని పొందాలి. కేవలం ఏమి చెయ్యాలి? శ్రమ పడే విషయం లేదు, ప్రేమ యొక్క విషయము. బాప్‌దాదాపై ప్రేమ ఉంది, పరివారంపై ప్రేమ ఉంది అంటే ప్రేమ ఉన్నవారి నుండి దూరంగా ఉండలేరు. మరి బ్రహ్మాబాబాపై ఎంత ప్రేమ ఉంది? బ్రహ్మాబాబాపై, శివబాబాపై మాకుఎడతెగని ప్రేమ ఉంది అని భావిస్తున్నారో వారు చేతులెత్తండి. ఎడతెగని ప్రేమ, ఎడతెగని ప్రేమ? చాలా మంచిది. మరి వచ్చే సీజన్‌లో బాప్‌దాదా ఏమి చూడాలని ఆశిస్తున్నారు? తెలుసు కదా. 5 నెలలు, 6 నెలలు లభించనున్నాయి మీకు, వ్యర్థం నుండి సమర్థ సంకల్పములు చెయ్యడానికి.

మరి రండి, మధువనం వారు లేవండి. క్రిందివారైనా, పైనవారైనా. చాలామంది ఉన్నారు. మధువనంవారు బాప్‌దాదాకు ప్రియమైనవారు. అంటే మిగతావారు ప్రియమైనవారు కాదని కాదు. అందరూ ప్రియమైనవారే కానీ మధువనం వారిపై ఒక విషయంలో విశేషమైన ప్రేమ ఉంది, అది ఏమిటి? మనసులో అయితే అందరూ గుర్తు చేస్తారు. అందరూ యోగీ ఆత్మలే. అందరూ జ్ఞాని ఆత్మలే కానీ మధువనం వారికి తమ భవిష్యత్తు సహజంగా తయారు చేసుకునేందుకు ఒక లిఫ్టు లభించింది. ఆ లిఫ్టు ఏమిటి? ఎవరు మధువనానికి వచ్చినా, వారి సేవకు నిమిత్తమవుతారు. భోజనం తయారుచేసేవారు కావచ్చు, ఏ డ్యూటీ చేసేవారైనా కావచ్చు, బాప్‌దాదా అంటారు, చిమ్మే సేవలో ఉన్నవారైనా భాగ్యశాలురే అని. ఎందుకని? ఎవరు వచ్చినాకానీ వారు ఈ వాతావరణాన్ని చూసి, మీ మనసులోని ప్రేమ శక్తి చూసి సంతోషిస్తారు. భోజనం తయారు చేసేవారు కావచ్చు, మరింకేదైనా డ్యూటీ కావచ్చు కానీ మధువనం వారికి ఛాన్సు ఉంది. మధువనాన్ని ప్రేమ మరియు శక్తిశాలి వాతావరణంగా తయారుచేసే అవకాశం ఉంది. అందుకే బాప్‌దాదా మధువనం వారికి చాలా–చాలా అభినందనలు తెలుపుతున్నారు. ఈ సీజన్ సమాప్తి, రాబోయే సీజన్‌కు కూడా మీ మనసులలో ఆత్మలను సంతుష్టపరచడానికి మరియు శక్తిశాలిగా అనుభవం చేయించడానికి నిమిత్తంగా అవుతూ ఉంటారు. కావున అందరూ మధువనం వారి కోసం చప్పట్లు కొట్టండి. అచ్ఛా.

బాప్‌దాదాకు ఈరోజు అమృతవేళలో మధువనం సేవాధారులు కనిపించారు. ప్రతి ఒక్కరితో బాప్‌దాదా వతనంలో

కూడా కలిసారు మరియు ప్రత్యేకంగా, మీకు ముందుగా చెప్పినట్లుగా, నాలుగు గంటల సమయంలో అడ్వాన్స్‌గా వెళ్ళిన మీ దాదీలు తప్పకుండా వస్తారు. అలాగే ఈరోజు కూడా విశేషమైన దాదీలు మరియు విశేషమైన సోదరులు చేరుకున్నారు. వారు విశేషంగా మధువనం వారిని ఇమర్జ్ చేసుకోమని చెప్పారు. విశేషంగా దీదీ మరియు దాదీ, విశేషమైన సోదరులు కూడా మధువనం వారిని గుర్తు చేసుకున్నారు. విశేషంగా దాదీ గుర్తు చేసారు. అంతే కాకుండా వతనం యొక్క మామిడిపండు, వతనం యొక్క పండ్లు ఎంత బాగుంటాయో మీకు తెలుసు కదా, ఫలాల కోసం కత్రను ఉపయోగించనవసరం లేదు. ఏ ఫలం కావాలనుకుంటే ఆ ఫలాన్ని మీ చేతులతోటే తీసుకోగలరు. ఈరోజు మధువనం వారితో మామిడిపళ్ళ పిక్‌నిక్ చేసుకుంటాము అని దాదీ అన్నారు. ఇతర దాదీలు కూడా వారితో ఉన్నారు, విశేషమైన సోదరులు కూడా ఉన్నారు. మధువనం గురించి దాదీ మనసులో ఏమని ఉందో అడగండి అని బాబా చెప్పారు. అప్పుడు దాదీ ఏమని చెప్పారో తెలుసా? తెలుసా? తెలుసు మీకు. దాదీ అయితే మీకు తెలుసు కదా! దాదీ అన్నారు, ఇప్పటివరకు కూడా నా మనసులో ఇంకా ఉన్న సంకల్పం ఏమిటంటే, మధువనంలోని ప్రతి ఒక్కరూ, పురుషార్థంలో లోటు ఉన్నా కానీ దానికి పురుషార్థం చెయ్యాలి, కానీ మేము మధువనం వారినుండి ఒకటి కోరుకుంటున్నాము. వారు ఏమనుకుంటున్నారు? ఒక్కొక్క మధువన నివాసి బాబా సమానంగా అవ్వాలి. అసలైతే అందరూ అవ్వవలసిందే కానీ విశేషంగా మధువనంవారు. మధువనం వారికి దాదీపై ప్రేమ ఉంది, ఇది దాదీకి తెలుసు అంటున్నారు. మరి ప్రేమకు రిటర్న్‌గా ఏమి కోరుకుంటున్నారంటే, ఎలా అయితే మమ్మా లక్ష్యం పెట్టుకున్నారో, బాబా చెప్పడము-మమ్మా చెయ్యడము. ఇదైతే మధువనం వారికి తెలుసు. అలాగే అమృతవేళ నుండి రాత్రి వరకు మధువనం వారు ప్రతి ఒక్కరూ, ఒకవేళ బాబాపైనే కాక మా మీద ప్రేమ ఉన్నట్లయితే, దాదీలపై కూడా ప్రేమ ఉంది, ఎలా అయితే మమ్మా బాబా చెప్పిన ప్రతి సలహాను జీవితంలో ఆచరించారో, అలా మేము కూడా చేసాము. మరి ఒకవేళ దాదీలపై ప్రేమ ఉన్నట్లయితే, ఇదే చేసి చూపించండి. ఉదయం నుండి రాత్రి వరకు దాదీలకు లేక బాబాకు లేక ఎవ్వరికీ నచ్చని సంకల్పాలు, మాటలు, కర్మలు చెయ్యవద్దు. మా ఈ సందేశాన్ని ప్రత్యేకంగా మధువనం వారికి ఇవ్వండి. అప్పుడు మేము (గుల్జార్ దాదీ) దాదీతో అన్నాము, దాదీ! మీరు ఎప్పుడైనా మధువనానికి వస్తారా? ఇప్పుడు నేను (గుల్జార్ సోదరి) వతనం యొక్క సమాచారాన్ని మధువనం వారికి వినిపిస్తున్నాను. మరి నేను (గుల్జార్ సోదరి) వారితో అన్నాను - 'దాదీ, మధువనం వారైతే మీరు ఏమి చెపితే అది చేస్తారు.' మరి నేను నిజమే చెప్పాను కదా, చేస్తారా? చేతులెత్తండి. రెండు రెండు చేతులెత్తండి. చేస్తారా? చాలా మంచిది.

మరి ఈ రోజు ఈ సీజన్ చివరిది. వతనంలో ఇంకా కూడా శోభ ఉంది. మధువనం వారైతే కలిసి మర్జ్ అయిపోయారు, కానీ దాదీలైతే డబుల్ విదేశీయులను కూడా ఇమర్జ్ చేసుకున్నారు. డబుల్ విదేశీయులు లేవండి. మరి విశేషమైన దాదీలే కాక దాదీ ఇలా అంటున్నారు, 'మాకు డబుల్ విదేశీయుల ఒక విషయం చాలా బాగా నచ్చుతుంది ఎందుకంటే మేము అక్కడ ఉన్నప్పుడు వీరి సీజన్ ప్రారంభమయింది అప్పుడు మేము చూసినదేమిటంటే మధువనానికి రావడానికి టికెట్ కోసం ఎంతో యక్తులతో డబ్బును ప్రోగు చేసేవారు. ఇలా-ఇలా యుక్తులతో డబ్బును జమ చేసుకుని మధువనానికి వచ్చారు అని వినగానే మాకు చాలా ప్రేమ కలిగేది. అంతే కాకుండా డబుల్ విదేశీయులలో చాలా మంచి ఉల్లాస ఉత్సాహాలను చూడటం చూసాము. రాగానే 'నా బాబా' అని అంటూ ఎంత సంతోషిస్తారంటే 'నాది' అన్న వెంటనే 'నావారిగా' అయిపోయేవారు. వారి ముఖము, వారి ఉత్సాహము చాలా బాగా కనిపించేవి. అందుకే డబుల్ విదేశీయులకు మేము (దాదీ) మరియు బాప్‌దాదా చెప్పేదేమిటంటే డబుల్ విదేశీయులు మధువనానికి అలంకారము అని. మరి ఇప్పుడు కూడా డబుల్ విదేశీయులు మధువన కార్యాలను ఎంతో శ్రద్ధతో చేస్తారు కావున మా వైపు నుండి కూడా డబుల్ విదేశీయులకు చాలా చాలా చాలా చాలా ప్రియస్మృతులను ఇవ్వండి మరియు ఇలా చెప్పండి, సదా బాబా హృదయంలో మీరు ఉన్నారు - మీ హృదయంలో బాబా ఉన్నారు, ఈ వరదానమునే మా తరఫునుండి ఇవ్వండి. ఇది ఈరోజు అమృతవేళ వతన సమాచారము.

నలువైపుల ఉన్న అందరూ, దూరంగా ఉన్నవారైనా దగ్గరగా ఉన్నా కానీ అందరిలోబాప్‌దాదా ఏమి చూస్తున్నారు? ప్రతి ఒక్కరి మస్తకంపై మెరుస్తున్న నక్షత్రం కనిపిస్తుంది. మేము ఎలా అవ్వాలి అన్న ప్రశ్న ప్రతి ఒక్కరి మనసులో ఉంది. ఎలా బాబా ఉన్నారో అలా మీరు అవ్వండి. ఈ ఉల్లాస ఉత్సాహాలు కూడా అందరి మనసులలో ఉన్నాయి.

బాప్‌దాదా ఈ సీజన్‌లో విశేషంగా టీచర్లను లేవమంటున్నారు. టీచర్లందరూ లేవండి. ఎంతమంది టీచర్లు ఉన్నారు! నాలుగువంతుల హాలు టీచర్లతోటే ఉంది. టీచర్లను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు ఎందుకంటే బాబా సమానమైన సీట్ లభించే భాగ్యం పొందారు. బాబా మురళిని వినిపించే సీట్ లభించింది. బాబా సదా టీచర్లను సహవాసులు అని అంటారు. ఇప్పుడు టీచర్లనుండి బాప్‌దాదా ఒక విషయాన్ని కోరుకుంటున్నారు. వినిపించమంటారా? బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే, టీచర్ ప్రతి ఒక్కరూ ముఖముతో బ్రహ్మాబాబా సమానంగా సంతోషంగా కనిపించాలి.

లోపల పురుషార్థం జరుగుతున్నప్పటికీ బయట మీ ముఖముతో బాబా ప్రత్యక్షత జరగాలి. ఎవరు చూసినా కానీ మీలో వారికి ఒక మెరుపు కనిపించాలి. ఇలా ముఖముతో సేవ చేసేవారు బాబాను ప్రత్యక్షం చేసేస్తారు. బాబాను మీ ముఖము ద్వారా ప్రత్యక్షం చేసే సమయం ఇప్పుడు వచ్చేసింది. టీచర్లకు 'నా బాబా' అని సదా, స్వతహాగా గుర్తుంటుంది. ఇప్పుడు బాబాను ముఖముతో ప్రత్యక్షం చెయ్యాలి. చెయ్యగలిగితే చెయ్యండి. చూడండి, అందరూ ఏమంటారు! రిజల్టులో ఏమి ఉంది? బ్రహ్మాకుమారీలు చాలా మంచి పని చేస్తున్నారు, బాబా ప్రత్యక్షమవ్వలేదు. వారింకా గుప్తంగానే ఉన్నారు. మరి ఇప్పుడు సమయము సమీపంగా వస్తున్నందున మీ ద్వారా, అది నిమిత్త టీచర్లు అయినా, ఇతరులైన పిల్లలు కానీ, ఇప్పుడు బాబాను ప్రత్యక్షం చెయ్యాలి. బ్రహ్మాకుమారీలు మంచి పని చేస్తున్నారు, ఇదైతే జరిగింది. ఇక్కడివరకు చేరుకున్నారు. కానీ, 'స్వయం పరమాత్మ బ్రహ్మ తనువులో ప్రత్యక్షమై బ్రహ్మాకుమారీలను ఇంతటి యోగ్యులుగా చేస్తున్నారు' అని ఇప్పుడు ప్రత్యక్షం జరగాలి. ఇప్పుడు ఈ పాయింట్ ఇంకా మిగిలి ఉంది. 'నా బాబా వచ్చేసారు' అని పాట పాడుతూ ఉంటారు, కానీ 'భగవంతుడు స్వయంగా ప్రత్యక్షమై ఈ కార్యాన్ని సోదరసోదరీల ద్వారా చేయిస్తున్నారు' అని ప్రత్యక్షం కావాలి. ఈ ప్రత్యక్షత చెయ్యాలి కదా? ఎప్పుడు చేస్తారు? ఇప్పుడు కదా! (ఇప్పుడు ప్రారంభించి వచ్చే సీజన్ లోపు చేస్తాము) మీరందరూ కూడా ఇందులో ఉన్నారు, వచ్చే సీజన్ లోపల అయిపోతుందా? అలా అనుకునేవారు చేతులెత్తండి. చేతులు కొంతమంది ఎత్తుతున్నారు. చేతులు ఎత్తని వారు చూస్తారు, మీరు చేస్తారు. టీచర్లు అయితే సంకల్పం చేసారు కదా! ఎందుకంటే చూస్తూనే ఉన్నారు, అన్నీ అకస్మాత్తుగా జరుగనున్నాయి అని బాప్‌దాదా చెప్తూనే ఉన్నారు. అకస్మాత్తుగా, అకస్మాత్తుగా అంటూ కూడా చాలా సమయమే అయిపోయింది అని కొంతమంది పిల్లలు అనుకుంటారు. కానీ అకస్మాత్తుగా కూడా ఎప్పుడు జరుగుతుందంటే పిల్లలు బాబా సమానంగా అయినప్పుడు. మీ ముఖము, మీ ఒక్కొక్క మాట బాబాను ప్రత్యక్షం చెయ్యాలి. జరిగిపోవలసిందే. జరగాల్సిందే, కేవలం నిమిత్తంగా అవ్వవలసి ఉంది. ఇప్పుడు వచ్చే సీజన్‌లో ఏమి చేస్తారు? ఒకటి, స్వయాన్ని బాబా సమానంగా చేసుకోవడము. ఏ లోపము ఉండిపోయినా కానీ దానిని సంపన్నం చెయ్యండి. బాప్‌దాదాకు ఏ విషయంలో సంతోషంగా ఉంది? పిల్లలు, చిన్న పెద్ద సెంటర్లు వాణి ద్వారా తాము ఏమి చేస్తున్నారో ప్రసిద్ధి చేసారు. వాతావరణాన్ని మార్చారు. ఇందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ఎవరు ఎక్కడ ప్రోగ్రాములు చేసినా, మంచిగా చేసారు. బ్రహ్మాకుమారీలు 75 సంవత్సరాల నుండి నిజంగానే గుప్తంగా తమ కార్యాలను చేసుకుంటూ వచ్చారు అని అందరికీ కూడా అర్థమయింది. ఇప్పుడు, 'బ్రహ్మాకుమారీల భగవంతుడు బాబా వచ్చారు' అని అందరూ అనాలి. లక్ష్యము ఉంది కదా! మరి వచ్చే సీజన్‌లోపు ఈ కార్యం ప్రారంభమవ్వాలి. ఇందుకు ప్రత్యక్ష ప్రోగ్రామును తయారుచెయ్యండి. ప్రోగ్రాము తయారుచేస్తారు కదా, మీటింగ్ చేస్తారు కదా. ఇప్పుడు పిల్లలందరికీ వారసత్వాన్ని ఇచ్చే బాబా వచ్చారన్న విషయం తెలియాలి కదా, మీటింగ్‌లో ఈ ప్రోగ్రామును తయారుచెయ్యండి. ఎవ్వరూ వంచితులుగా మిగిలిపోకూడదు. బాబాకైతే పిల్లల దుఃఖము చూసి చాలా దయ కలుగుతూ ఉంటుంది. దుఃఖంలో మొర పెట్టుకున్నప్పుడు, బాబాకు దయ కలుగుతుంది. దేవీదేవతలైన మిమ్మల్ని కూడా ఎంతగానో పిలుస్తూ ఉంటారు. మరి వచ్చే సీజన్‌లో, ఒకటి, వ్యర్థం యొక్క నామరూపాలు ఉండకూడదు, ఒప్పుకున్నట్లేనా? ఒప్పుకున్నారా! మనసు యొక్క చేతిని ఎత్తండి. వ్యర్థము అంటే ఏమిటి అన్న ఈ జ్ఞానమే మాయమైపోవాలి. ఎలా అయితే స్వర్గపు రాజకుమారులకు దుఃఖము, అశాంతి గురించి ఏమీ తెలియదో అలాగే ఇక్కడ కూడా. వ్యర్థం గురించి మాట్లాడితే ఏమంటున్నారు, అదంటే ఏమిటి అని అంటారు. అలాగే బ్రాహ్మణ పరివారంలో వ్యర్థమంటే ఏమిటో తెలియకూడదు. స్వ చింతన, స్వ చింతన. అచ్ఛా.

**సేవ టర్న్ ఢిల్లీ మరియు ఆగ్రా వారిది:-** బాగుంది, అందరూ టి.వి. లో ఈ మంచి దృశ్యాన్ని చూడండి. (నా బాబా అనే పట్టీ అందరూ ఊపుతున్నారు). చాలా మంచిది. ఇక జెండాలు దించండి. అచ్ఛా. ఢిల్లీవారు తమ మనసును పెద్దగా చేసుకోవలసి ఉంది. ఎందుకని? బ్రాహ్మణులందరూ దేవతలుగా అయ్యి ఎక్కడకు వస్తారు? ఢిల్లీలోకే వస్తారు కదా! కనుక ఢిల్లీ వారు చాలా పెద్ద మనసు చేసుకోవాలి. చూడండి, ఒకవేళ బ్రహ్మాబాబా కూడా కృష్ణుడిగా అయితే ఎక్కడకు వస్తారు? ఢిల్లీలోకే వస్తారు. కనుక, ఢిల్లీవారు ఇప్పుడు కూడా ఢిల్లీలోని బ్రాహ్మణ సంఖ్యను పెంచవలసి ఉంది. అన్ని జోన్లలోకల్లా ఢిల్లీ సంఖ్య ఎక్కువగా ఉండాలి. ఇక్కడ జెండా ఎగురవేసారు కదా, అలా దుఃఖిత ఆత్మల మనసులలో బాబా జెండాను ఎగురవేయండి. ఈ జెండాలు వ్యర్థంగా పోవద్దు, నిజమైన జెండాలు దుఃఖితుల మనసులలో ఎగురవేయండి. సేవ అయితే జరుగుతూనే ఉంది. సేవ చేస్తున్నారు కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే ఈ సంవత్సరం ఏ జోన్ కూడా సేవలో వెనుక లేదు. అందరూ పెద్ద మనసుతో సంతోషంగా ఏ ప్రోగ్రాము చేసినా కానీ చాలా సుందరంగా చేసారు. 'మీరు ఆత్మలు, శరీరం కాదు' అన్న విషయం అందరికీ స్పష్టం చేసారు. ఈ విషయాన్ని మెజారిటీ మంది ఒప్పుకున్నారు. ఇప్పుడు ఆత్మను ఎలా అయితే ప్రత్యక్షం చేసారో అలాగే పరమాత్మ ప్రత్యక్షతను కూడా పక్కా చెయ్యండి. అందులో ఎవరు

నంబర్‌వన్ తీసుకుంటారో బాప్‌దాదా చూస్తారు. ఆత్మ పాఠాన్ని చాలామందే పక్కా చేసుకున్నారు, ఇప్పుడు పరమాత్మ వారసత్వాన్ని ఇస్తున్నారు, కొందరైనా తీసుకోవాలి కదా. మీ పరివారమే కదా! వంచితులుగా ఉండిపోకూడదు. మరి ఏమి చెయ్యాలి? అది కూడా చెప్పారు. ఢిల్లీ పునాది. మంత్రి వర్గం కూడా వీరు చేస్తున్నది ఒప్పుకుని తీరవలసిందే అని అనుకునే రోజు కూడా వస్తుంది. ఈ అద్భుతాన్ని చేసి చూపించండి. నంబర్‌వన్‌ను ఢిల్లీవారు చేస్తారా, మరెవరైనా చేస్తారా, వారికి బాప్‌దాదా బహుమతిని ఇస్తారు. ఇప్పుడు మిగిలి ఉన్న విషయాన్ని పూర్తి చెయ్యండి. ఉల్లాసం ఉంది కదా? ఢిల్లీ వారికైతే ఉంది కదా! అచ్ఛా.

**డబుల్ విదేశీయులు:-** మీకు డబుల్ విదేశీయులు అని లభించినట్లుగా డబుల్ పురుషార్థీలు అన్న టైటిల్ లభించాలని బాబా కోరుకుంటున్నారు. తీవ్ర పురుషార్థి. తీవ్ర పురుషార్థి డబుల్ విదేశీయులు వచ్చారు. వీలవుతుందా? డబుల్ విదేశీయులుగా ఉన్నట్లుగా తీవ్ర పురుషార్థి. ఎవ్వరు కూడా సాధారణ పురుషార్థిగా ఉండవద్దు. ధైర్యమును ఉంచి చేరుకుంటున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. విదేశీయులు లేని టర్న్ ఏదీ లేదు. అంటే ఇది ధైర్యముతో చేస్తున్నారనే కదా! అలాగే ఇప్పుడు డబుల్ విదేశీయులు అంటే తీవ్ర పురుషార్థులు అని ఉదాహరణ చూపించండి. వీలవుతుందా? చేతులెత్తండి. మరి వచ్చే గ్రూపులో ఎవరు వచ్చినాకానీ అది తీవ్ర పురుషార్థి గ్రూపు. ఎవరైతే ముందుకు సాగుతున్నారో, వచ్చే సీజన్‌లో బాప్‌దాదా అందరినీ లేవమంటారు, కానీ తీవ్ర పురుషార్థీలు, ఏ ఆటంకము మధ్యలో లేకుండా ఉన్నవారిని బాబా లేవమంటారు. అప్పుడు డబుల్ విదేశీయులు లేస్తారు కదా. ఇంకా తీవ్ర పురుషార్థం చెయ్యండి. ఎంత తీవ్ర పురుషార్థం చెయ్యండంటే బాప్‌దాదా ఎదురుగా చేయి ఎత్తగలగాలి. సరేనా, ఒప్పుకుంటారా ఇందుకు? మొదటి లైన్‌వారు ఒప్పుకున్నారా? మధువనం వారికి ఇష్టమే కదా! ఇక్కడంతా మధువనం వారు కూర్చున్నారు. ఇష్టమేనా? మధువనం వారు మళ్ళీ లేవండి. అచ్ఛా. వీరు టి.వి. లో వస్తున్నారు. వీరు ఎవరెవరు అని బాప్‌దాదా అడిగితే ఈ టి.వి చూసి చెప్పవచ్చు. అచ్ఛా. ఎవరైతే వచ్చారో, వింటూ ఉన్నవారు కూడా ఉన్నారు కానీ మధువనం వారు తీవ్ర పురుషార్థీలలో చేతులెత్తుతారు కదా! ఎత్తుతారు కదా? ఇప్పుడు చేతులు ఎత్తండి. అచ్ఛా. మీకు పదమారెట్లు అభినందనలు. చాలా మంచిది. ప్రతి జోన్ నుండి ఎంతమంది తీవ్ర పురుషార్థీలు ఉన్నారు అని బాప్‌దాదా నోట్ చేసుకుంటారు. మీరు లిస్టును ఇవ్వండి. ప్రతి జోన్ వారు, ఇక్కడకు రాకపోయినా కానీ లిస్టును తప్పకుండా తీసుకురండి. తీవ్ర పురుషార్థం చేసేవారి లిస్టును తీసుకురండి. సరేనా! వెనుక ఉన్నవారు, సరేనా? మీకు నచ్చిందా? చాలా మంచిది. బాప్‌దాదాకు తీవ్ర పురుషార్థీలు చాలా నచ్చుతారు. ఎప్పటివరకు సాధారణ పురుషార్థం చేస్తారు? ఇక వెళ్ళాలి కదా, ఇప్పుడిక ఇంటికి వెళ్ళాలి కదా! మరి తీవ్ర పురుషార్థీగా అయ్యి వెళ్ళాలి కదా! బాప్‌దాదాకు, వినిపించాము కదా, పిల్లలు ప్రతి ఒక్కరూ విజయులుగా అవ్వడం మంచిగా అనిపిస్తుంది. ఇలా జరిగింది, ఇలా జరిగింది... ఈ సమాచారం వినడం మంచిగా అనిపించదు. కనీసం, ఏ జోన్లు అయితే ఉన్నాయో వారు ఈ 6 నెలలలో, 'అందరూ తీవ్ర పురుషార్థం చేసారు' అన్న రిజల్టును ఇవ్వగలరు. ఒకవేళ 6 నెలలు తీవ్ర పురుషార్థం చేస్తే అప్పుడు అలవాటుగా అవుతుంది. అవుతుంది కదా అలవాటు! 6 నెలలలో ఎంతమంది తీవ్ర పురుషార్థీలుగా అయ్యారో రిజల్టు తీసుకుంటాము. బాప్‌దాదా బహుమతి కూడా ఇస్తారు. ఏ జోన్‌లో అయితే ఎక్కువ తీవ్ర పురుషార్థీలు ఉంటారో వారికి కూడా బహుమతిని ఇస్తాము. సరేనా? మధువనం వారు, సరేనా? అచ్ఛా.

**మొదటిసారి వచ్చినవారు చాలామంది ఉన్నారు:-** చాలా మంచిది. మొదటిసారి వచ్చిన వారికి బాప్‌దాదా చాలా-చాలా అభినందనలు తెలుపుతున్నారు. ఎందుకని? ఎందుకంటే ఈ దుఃఖపు వాతావరణాన్ని దాటుకుని సుఖశాంతుల వైపుకు చేరుకున్నారు. వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జీవితం ద్వారా ఇతర ఆత్మలకు పరిచయాన్ని అయితే ఇవ్వగలరు కదా. వచ్చినవారికి ఇది కూడా తెలిసి ఉండాలి - లాస్ట్ సో ఫాస్ట్ వెళ్ళి మీరు కూడా పురుషార్థిగా అయ్యి ఉన్నతంగా అవ్వవచ్చు ఎందుకంటే బాబాను ఒప్పుకున్నారు కదా! మరి బాబా ద్వారా వారసత్వానికి అధికారులుగా అయినట్లే. సమయం సమాప్తం అవ్వకముందే మీ ఇంటికి చేరుకున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. తమ పరివారంలోకి వచ్చినందుకు బాబాకు కూడా చాలా సంతోషంగా ఉంది. మీ ఇంటికి చేరుకున్నారు. అది కార్యం చేసే స్థానము. ఇది ఇల్లు, ఇది పరమాత్ముని ఇల్లు అంటే మీ ఇల్లు అందుకే బాబా పదమారెట్లు సంతోషంగా ఉన్నారు. పరివారంనుండి విడిపోయిన పిల్లలు మళ్ళీ తమ పరివారంలోకి, తమ ఇంటికి చేరుకున్నారు. ఇప్పుడు లాస్ట్ సో ఫాస్ట్ అవ్వవచ్చు. మార్జిన్ ఉంది. ఒకవేళ తీవ్ర పురుషార్థం చేస్తే ఎంత ముందుకు వెళ్ళాలనుకుంటే అంత ముందుకు వెళ్ళవచ్చు. కేవలం అటెన్షన్ ఇవ్వవలసి ఉంటుంది, అంతే. వాహ్ పిల్లలు వాహ్! అని బాప్‌దాదాకైతే సంతోషంగా ఉంటుంది. రండి, ఇంకా వస్తూ ఉండండి, మిమ్మల్ని మీరు ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. తీవ్ర పురుషార్థం చేస్తూ ఉండండి. ఓం శాంతి. అచ్ఛా.

**నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా యొక్క హృదయపూర్వక ప్రియస్మృతులు మరియు దానితోపాటు బాబా పిల్లలందరినీ తమ స్వమాన నషాలో స్థితి అయి ఉండటం చూసి హర్షిస్తున్నారు. ఎప్పుడు కూడా స్వమానాన్ని వదిలి పెట్టకండి. స్వమానధారి అంటే సదా సర్వ ప్రాప్తివంతులు. స్వమానాల లిస్టు చాలా పెద్దది. రోజూ ఒక్కొక్క స్వమానాన్ని స్మృతిలో పెట్టుకుని స్వరూపంలోకి తీసుకువస్తూ తీవ్ర పురుషార్థీలుగా అయ్యి ముందుకు వెళ్తూ ఉండండి. బాప్‌దాదాను హృదయంలో కూర్చోబెట్టుకుని స్వయాన్ని బాప్‌దాదా హృదయంలో కూర్చోబెట్టుకుని నిర్భయులుగా అయ్యి మాస్టర్ సర్వశక్తిమంతులుగా అవ్వండి. ఎగురుతూ ఉండండి మరియు ఎగిరిస్తూ ఉండండి. ఓం శాంతి.**

**మోహిని అక్కయ్యతో:-** నడిపించడం వచ్చింది కదా. నడుస్తూ ఉండండి. తోడు ఉంది, చేయి ఉంది, ఇంకేమి కావాలి!

(దాదీ జానకి ఆరోగ్యం కారణంగా ఈరోజు స్టేజి మీదకు రాలేదు) బాప్‌దాదా అయితే వారిని ఎదురుగా చూస్తున్నారు. వారు ఎక్కడున్నా కానీ బాబా హృదయంలో కూర్చుని ఉంటారు. బాప్‌దాదా దాదీకి సర్వ శక్తుల కిరణాలను ఇస్తున్నారు. సేవకు నిమిత్తమైన ఆత్మ కావున అందరూ, పరివారమంతా మీకు ప్రియస్మృతులను అందజేస్తున్నారు. నిమిత్తంగా ఉన్నారు, నిమిత్తంగా అవ్వవలసిందే. ఇకపోతే ఈ లెక్కాచారాలు సమాప్తమవ్వవలసిందే. బాప్‌దాదా మరియు పరివారం యొక్క శుభ ఆశలు మీతో ఉన్నాయి మరియు సదా ఉంటాయి. అచ్ఛా.

**పర్‌దాదీతో:-** బాగున్నారా, హర్షితముఖము. చాలా బాగుంది. ఎంత కష్టమున్నా ముఖంలో కనిపించదు. సాక్షిగా అయి నడుచుకుంటున్నారు. సాక్షిగా అయ్యి నడుచుకోవడంలో తెలివైనవారు. నంబరు తీసుకుంటారు.

**ముగ్గురు అన్నయ్యలతో:-** ఇలా కలుసుకునే విధి చాలా బాగుంది. ఇప్పుడు విశేషంగా వాతావరణాన్ని మరింత శక్తిశాలిగా చెయ్యండి. ద్వారం నుండి లోపలకు వచ్చిన ప్రతి ఒక్కరూ 'నేనెక్కడకు వచ్చాను' అని అనుభవం చేసుకోవాలి. శాంతిని అనుభవం చేస్తున్నారు కానీ శక్తి కూడా అనుభూతి అవ్వాలి. ఇక్కడ ఏది కావాలంటే అది లభించగలదు అని అనుభూతి అవ్వాలి. ఇటువంటి వాతావరణం ఇంకెక్కడా చూడలేదు, విచిత్ర స్థానము అని అనుభవం చెయ్యాలి. పరస్పరంలో కలుసుకుని డిపార్టుమంటువారికి వారానికి ఒకసారి లేక రెండు సార్లు ఏదైనా అంశంపై సమయాన్ని కేటాయించి వారి స్థితిగతులను కనుక్కుని ఏమైనా కావాలంటే, సాల్వేషన్ కావాలంటే అది కూడా అడగండి. అంతే కాకుండా ఏదైనా ఒక పాయింట్‌పై హోమ్‌వర్కును ఇచ్చి తర్వాత కలిసినప్పుడు అడగండి. ప్రతి డిపార్టుమెంటులో ఇది జరగాలి. లేకపోతే కేవలం పని మాత్రమే చేస్తే అందులోనే బిజీ అయిపోతున్నారు. పరస్పరంలో కొంత ఆత్మిక సంభాషణ కూడా జరగాలి. తీవ్ర పురుషార్థి చేస్తున్నట్లుగా. వీరు అంత చెయ్యలేరు. ఒక వారం లేక రెండు వారాలలో డిపార్టుమంటులో ఈ ప్రోగ్రాముని పెట్టండి, అప్పుడు ఏముంది, ఏమి లేదన్నది తెలుస్తుంది. ఏమైనా కావాలంటే సాల్వేషన్ ఇవ్వండి, ఆలోచించి ఇవ్వండి. అంటే డిపార్టుమెంటులో కేవలం పని మాత్రమే కాక జ్ఞానం కూడా జరగాలి. ఇది వీలవుతుంది కదా. వీలవుతుందా? అయితే ఇది చెయ్యండి. సెంటరువారు రాత్రిపూట కూర్చుంటారు, ఇలా కూర్చోవాలి. వారానికి ఒకసారి కూర్చోండి లేక 15 రోజులకు ఒకసారి కూర్చోండి. పాజిటివ్ చేస్తే నెగెటివ్ అణిగిపోతూ ఉంటుంది. అందరూ ఆలోచించి, జరగబోయే మీటింగ్‌లో సలహా తీసుకోండి.

('హూ ఏమ్ ఐ' అనే వీడియో ఫిల్మ్ ఎడ్యుకేషనల్ ఫిల్మ్ రూపంలో ప్రభుత్వం ఒప్పుకుంది.) అందరికీ ఈ సమాచారాన్ని అందించండి. ఏదో ఒక సమాచారాన్ని అందిస్తూ ఉండండి. ఇప్పుడేంటంటే వాతావరణం అనుకూలంగా ఉంది. ఇప్పుడు ఏమి చేసినా కానీ దాని ప్రభావం పడుతుంది.

(ఇప్పుడు 6 నెలలు అయితే కలవరు) కలుస్తూనే ఉంటాము, అమృతవేళలో కలుస్తాము కదా.

## "సంతుష్టమణుల భాగ్యము, మనసు పాడే పాట - పొందాల్సినది పొందేసాము"

ఈ రోజు పిల్లల స్మృతి మరియు ప్రేమ బాప్‌దాదాను ఈ సాకార ప్రపంచంలోకి తమ ఆకర్షణతో పిలిపించాయి. బాప్‌దాదా కూడా పిల్లలను సాకార ప్రపంచంలో సాకార రూపంలో చూస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలు కూడా బాబాను చూస్తున్నారు మరియు బాబా కూడా సాకార స్వరూపంలో చూస్తున్నారు. మనసులో నలువైపల ఉన్న పిల్లల పట్ల వాహ్! పిల్లలు, కల్ప కల్పానికీ పాత్రులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖములో మెరుస్తున్న భాగ్యము కనిపిస్తుంది. మస్తకంపై లైట్ యొక్క ప్రాప్తి మెరుస్తుంది. హస్తములో జ్ఞాన భాండాగారము కనిపిస్తుంది. హృదయములో హృదయాభిరాముడు కనిపిస్తున్నాడు. పాదాలలో అడుగులో పదమాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి భాగ్యమును చూసి ప్రతి ఒక్కరి ముఖము ప్రకాశముతో మెరుస్తుంది. నలువైపుల ఉన్న పిల్లలందరూ సంతుష్ట స్వరూపులుగా కనిపిస్తున్నారు. ఇటువంటి మెరుస్తున్న ముఖాలను చూసి ఇతర ఆత్మలు కూడా 'వీరికేమి లభించింది' అని ఆలోచిస్తారు. అప్పుడు మీరు ఏమని జవాబు ఇస్తారు? పొందాల్సినది పొందేసాము... అందరూ సంతుష్టమణుల రూపంలో మెరుస్తున్నారు. ఈ విధంగా మీరు కూడా మీ మూర్తిని చూసుకుంటున్నారు కదా! బాప్‌దాదా కూడా ఇటువంటి సంతుష్టమణులైన ఆత్మలను చూసి ఏ పాటను పాడుతారు? వాహ్ నా సంతుష్ట ఆత్మలూ వాహ్!

మరి ఈ రోజు కేవలం పిల్లల అభ్యర్థనను పూర్తి చెయ్యడానికి మాత్రమే వచ్చాము. మీ అందరి అభ్యర్థన పూర్తయింది కదా! మున్ముందు ఎలా డ్రామా నిమిత్తం చేస్తుందో అలా కలుస్తూ ఉంటాము. ఈరోజు డ్రామాలో ఇంతే కలయిక ఉంది.

పిల్లలందరూ చాలా మంచిగా రథం యొక్క సేవను చేసారు. సేవకు నిమిత్తమైన వారందరికీ బాప్‌దాదా విశేషమైన అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు కేవలం పిల్లల అభ్యర్థనను పూర్తి చెయ్యడానికి వచ్చాము. మరి అందరూ మంచిగా ఉన్నారా! మంచిగా ఉంటే చేతులెత్తండి. రథానికి సేవ చేసిన వారికి కూడా హృదయపూర్వక అభినందనలు. రథం ఎక్కడ ఉండవలసి వచ్చినా కానీ, బాప్‌దాదా ఏమి చూసారంటే గుజరాత్ కూడా తక్కువేమీ కాదు. గుజరాత్ వారెక్కడ ఉన్నారు! బాప్‌దాదా మరియు వారితో పాటు నిమిత్తంగా అయిన పాండవ్ నిర్వైర్ బచ్చా చాలా సహకరించారు. రండి. (సరళ అక్కయ్యతో) చాలా మంచిగా చేసారు. నిమిత్తంగా అయ్యి దాదీలందరినీ సంభాళించినందుకు మీకు మరియు మీ తోటివారికి చాలా-చాలా అభినందనలు.

(దాదీ జానకి గురించి) :- అవును, విన్నాము, అంతా మంచిగా అయిపోయేదే ఉంది.

**దాదీ జానకితో :-** అందరూ కలిసి మంచి పాత్రను వహించారు. దాదీ మాటలు కూడా వినిపిస్తున్నాయి.

ఈరోజు కేవలం కలవడానికి మాత్రమే వచ్చాము. ఇక వస్తూ ఉంటాము మరియు కలుస్తూ ఉంటాము. అచ్ఛా.

**ముగ్గురు పెద్దన్నయ్యలతో :-** ఇప్పుడు బాప్‌దాదా అద్భుతాన్ని చూడాలనుకుంటున్నారు, ఎటువంటి అద్భుతాన్ని చూడాలనుకుంటున్నారు? పరివారానికి మీ ముగ్గురిపై ఎన్నో ఆశలున్నాయి. వేర్వేరు ఆలోచనలు ఉంటాయని బాప్‌దాదా కూడా అర్థం చేసుకుంటారు కానీ ఆలోచనలను కలపడము మన చేతిలో ఉంటుంది. మరి బాప్‌దాదా కూడా నిమిత్తమైన మీ పాండవులలో ఈ అద్భుతాన్ని చూడాలనుకుంటున్నారు. ఆలోచనలు భిన్న భిన్నంగా ఉంటాయి కానీ కలపవలసి కూడా ఉంటుంది. మరి ఇప్పుడు ముగ్గరూ ఈ అద్భుతాన్ని చేసి చూపించండి. ముగ్గురు కాదు ముగ్గురు ఒక్కరిగా ఉండాలి, ఇకపోతే అంతా మంచిగా ఉన్నారు. నిమిత్తమై అంతా నడిపిస్తున్నారు. అచ్ఛా.

దేశ విదేశాలలోని సోదరసోదరీలకు చాలా-చాలా అభినందనలు, ఎందుకంటే నిమిత్తమైన ఇద్దరు దాదీలను చాలా మంచిగా సంభాళించారు. అందుకు విశేషమైన అభినందనలు. అన్ని వైపుల ఉన్న సోదరసోదరీలకు విశేషమైన ప్రియస్మృతులను ఇస్తున్నాము మరియు సదా మనసులో ఇమిడి ఉంటారు కావున సదా స్మృతిలో ఉండండి మరియు స్మృతిని కలిగించండి. అచ్ఛా.

ఈరోజు కేవలం, అందరి సంకల్పం ఉంది కలవాలి, కలవాలి, కలవాలి అని అది శరీర లెక్కతో పూర్తయింది. ఇక మున్ముందు డ్రామాలో ఎలా ఉంటే అలా కలుస్తూ ఉంటాము. బాప్‌దాదా ఎప్పుడూ పిల్లలనుండి దూరంగా ఉండలేరు.

ఎలా అయితే పిల్లలు బాబా నుండి దూరంగా ఉండలేరో అలాగే బాబా కూడా పిల్లలనుండి దూరంగా ఉండలేరు. బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు, అభినందనలు కూడా ఇస్తున్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇలా భావించండి – నేను ఈ అనంతమైన కార్యం కోసం, కేవలం స్వయం కోసం మాత్రమే కాదు, స్వయంతోపాటు సేవ కోసం కూడా నిమిత్తంగా ఉన్నాను. ఇప్పుడు ఇటువంటి అద్భుతాన్ని చేసి చూపించండి. ప్రపంచంలో అలజడి ఉంది, అలజడిని అచలంగా మార్చేందుకు నిమిత్తులు మీరు. వారు తమ కార్యాన్ని విడిచిపెట్టరు కావున మీరు కూడా స్వయాన్ని నిమిత్తంగా భావించండి. వారు అలజడి, మీరు అచలము, ఇద్దరూ ఒకేసారి పాత్రను అభినయించండి. అచ్చా. ఈరోజు కేవలం కలవడానికి వచ్చాము.

**మహారాష్ట్ర, ముంబయి, ఆంధ్రప్రదేశ్ సోదరసోదరీల సేవ టర్న్ :–** అందరూ చేయి ఊపుతున్నారు. ప్రతి ఒక్క జోన్‌కు నిమిత్తంగా అయ్యే పాత్ర లభించింది. ప్రతి ఒక్కరూ పాత్రను నిర్వహించారు, ఇక మీదట కూడా నిర్వహిస్తారు అన్నది కూడా బాప్‌దాదా చూసారు.

**నాలుగు వింగ్స్ – ఎడ్యుకేషన్, ధార్మిక, సైన్సు ఇంజినీర్, కల్చరల్ మరియు క్యాడ్** గ్రూపులు కూడా వచ్చాయి. వింగ్స్ వారు ఎవరెవరు ఉన్నారో, ప్రతి ఒక్క వింగ్ మరొకదానికన్నా ముందు ఉంది, అటెన్షన్ ఇచ్చి కార్యాన్ని ముందుకు కూడా నడిపిస్తున్నారు, అందుకు అభినందనలు, అభినందనలు.

నలువైపుల ఉన్న పిల్లలకు తమ తమ కార్యాలను చేస్తున్నందుకు అభినందనలు, ఇక ముందు కూడా ప్రతి వింగ్ మరియు ప్రతి జోన్ ముమ్ముందుకు వెళ్తూ ఉంటుంది, ఇందుకు బాప్‌దాదా అభినందనలు.

**డబుల్ విదేశీయులు** ఎవరైతే వచ్చారో వారు నిల్చోండి. బాప్‌దాదా ఇక డబుల్ విదేశీయులు అని అనరు, డబుల్ పురుషార్థి. ఎందుకంటే డబుల్ పురుషార్థీలు ఇంకా నలువైపుల పెరుగుతున్నారు. చిన్న చిన్న స్థానాలలో కూడా అటెన్షన్ పెడ్తున్నారు కావున సేవకు కూడా అభినందనలు మరియు డబుల్ పురుషార్థానికి కూడా అభినందనలు. ఇప్పుడు డబుల్ విదేశి అని అనకండి, డబుల్ తీవ్ర పురుషార్థి అని అనండి. సరేనా. డబుల్ పురుషార్థి, డబుల్ అంటే తీవ్ర పురుషార్థి. మరి డబుల్ పురుషార్థీలు ఎక్కడెక్కడి నుండి వచ్చారో బాబాకు గుర్తుంది, కానీ అందరికంటే దూరంగా ఉన్నది ఎవరు? అందరికంటే దూరంగా ఉన్నది ఎవరు? అమెరికా వారా! వారు కూడా ఈ ప్రపంచంవారే కదా. కానీ బాప్‌దాదా ఎక్కడినుండి వచ్చారు? పిల్లలు పిలిచారు బాబా హాజరు. శరీరం ఎలా ఉన్నాకానీ పిల్లలు పిల్లలే. బాబా సదా జీ హాజరు అని అంటారు. అచ్చా, నలువైపుల చాలా చాలా మంచిగా తమ పాత్రను చేసేవారు, బాబా చెప్పారు–పిల్లలు చేసారు అన్నట్లుగా ఉండే పిల్లలు బాబా హృదయంలో ఉంటారు. నలువైపుల ఉన్న ఇటువంటి పిల్లలకు పదమారెట్ల ప్రియస్మృతులు. అచ్చా.

(దాదీ జానకి తలకు దెబ్బ తగిలింది) ఇవి జరుగుతూనే ఉంటాయి, ఏమీ ఫర్వాలేదు. ఇంకా సుందరంగా అయ్యారు. (దాదీ జానకి తల మీద కప్పుకుని ఉన్నారు) దాదీ, దాదీ అని అంటారు, మరి దాదీ రూపాన్ని కూడా చూడాలి కదా. (జయంతి అక్కయ్యతో) వీరు మంచిగా ఉన్నారా? (హంసా అక్కయ్య మరియు ప్రవీణ అక్కయ్యతో) అలసిపోవడం లేదు కదా. మంచిది. (హంసా అక్కయ్యతో) సేవ మంచిగా చేస్తున్నారు. మీరు చేసే సేవ చూసి వారికి కూడా ఉల్లాసం వస్తుంది కావున వారి అభినందనలు కూడా లభిస్తూ ఉంటాయి, నిమిత్తంగా అయినవారివి. డాక్టర్లకు కూడా స్మృతిని పంపండి.

(ఇలా ఇద్దరు దాదీలకూ ఎందుకు జరిగింది) ఇందుకు జవాబు డ్రామా ఇస్తుంది. డ్రామా. ఇంతకు మించి ఎవ్వరూ ఏమీ చెప్పలేరు. డ్రామా, డ్రామాయే. (నీలూ అక్కయ్య ఫిర్యాదు చేస్తున్నారు) ఏమి అనాలనుకుంటే అది అనండి.

అచ్చా, అందరూ బిందు రూపంలో స్థితులవ్వండి.

## "నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చేసి ద్వికిరీటధారులుగా, నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి"

ఈరోజు సభ అంతా నిశ్చింత చక్రవర్తులదిగా కనిపిస్తుంది ఎందుకంటే చింత బాబాకు ఇచ్చేసి నషాను తీసేసుకున్నారు. మీరందరు కూడా ఉదయం నుండి రాత్రి వరకు నిశ్చింత చక్రవర్తులుగా ఉంటున్నారు ఎందుకంటే స్వరాజ్యము లభించింది. మరి పరిశీలించుకుంటున్నారా ఎందుకంటే నిశ్చింత చక్రవర్తుల గుర్తు – వారి మస్తకము ప్రకాశముతో మెరుస్తూ ఉంటుంది మరియు నిశ్చింత చక్రవర్తులుగా ఉన్నట్లయితే ద్వికిరీటధారులుగా ఉన్నట్లు అర్థము. ద్వికిరీటధారులే నిశ్చింత చక్రవర్తులు. మరి మీరందరూ స్వయాన్ని నిశ్చింతులుగా మరియు చక్రవర్తులుగా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ ద్వికిరీటధారులుగా లేకపోతే అంటే నిశ్చింతగా లేకపోతే శిరస్సుపైకి ఏమి వస్తుంది? చెత్త బుట్ట. మరి ఏది మంచిగా లభిస్తుంది? బాప్‌దాదా ఈ రోజు పిల్లలందరినీ ద్వికిరీటధారులుగా, నిశ్చింత చక్రవర్తులుగా చూసి ఆనందిస్తున్నారు. మీరందరూ, భగవంతుని సహచరులు, స్వయాన్ని అలాగే అనుభవం చేసుకుంటున్నారా లేక ఒకసారి చేసుకుంటూ మరోసారి చేసుకోవడం లేదా? ఈ ద్వికిరీటము పూర్తి కల్పములో కేవలం పిల్లలైన మీకు మాత్రమే లభిస్తుంది. రాజులుగా అయితే చాలామందే అవుతారు, ద్వాపరంనుండి రాజులుగా అయితే అవుతారు కానీ ద్వికిరీటుము మాత్రం కేవలం మీకే లభిస్తుంది.

బాప్‌దాదా ఇటువంటి నిశ్చింత చక్రవర్తులైన పిల్లలను కలవడానికి వచ్చారు. చింత ఇచ్చేసారు కదా లేక ఇంకా కొంచెం ఉందా? చింతను ఇచ్చేయండి, బాబాకు చింత ఇవ్వడం వచ్చు కదా! నిశ్చింతగా అయ్యే విధి చాలా సహజమైనది, నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చెయ్యండి. ఎంత సహజము – నాది మరియు నీది. నా–నీ, ఇది తేడా. మరి అందరూ ఇచ్చేసారా, నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చేసేసారా? ఎవరైతే స్వయాన్ని నిశ్చింత చక్రవర్తులుగా భావిస్తున్నారో వారు చేతులెత్తండి. చేతులు పెద్దగా ఎత్తండి. ఎత్తండి, చేతులెత్తండి, బాప్‌దాదా చూస్తారు. ఇంకెప్పుడూ మళ్ళీ నీది అన్నదాన్ని నాదిలోకి మార్చరు కదా? ఒకవేళ ఇప్పటికీ ఇంకా ఏదైనా మీ వద్ద మిగిలి ఉంటే ఆ చింతలన్నీ ఇచ్చేసి నషాను తీసేసుకోండి ఎందుకంటే రోజురోజుకూ విశ్వంలో భయము పెరగనుంది కానీ బాబా పిల్లలైన మీరందరూ నిశ్చింత చక్రవర్తులుగా అయ్యి ఇతరులను కూడా చింతల నుండి దూరం చేస్తారు. ఇందుకు సహజ సాధనము – అమృతవేళ నుండి రాత్రి వరకు ఫాలో బ్రహ్మా బాబా ఎందుకంటే బ్రహ్మా బాబా కూడా సాకార తనువులో ప్రతి బాధ్యతను నిర్వర్తిస్తూ కూడా నిశ్చింత చక్రవర్తిగా ఉన్నారు. కొంతమంది పిల్లలు బ్రహ్మా బాబాను సాకరంలో చూడకపోయినా కానీ వారి చరిత్ర, వారి ప్రాక్టికల్ జీవితము మీరు సాకారంలో ఉన్నట్లుగానే ఉండేది కానీ ఇంత పెద్ద బాధ్యత ఉన్నప్పటికీ నిశ్చింత చక్రవర్తిగా ఉన్నారు. అంతిమము వరకు కూడా వారి ముఖములో నిశ్చింతత చిహ్నాలే కనిపించాయి. అంతిమము వరకు కూడా ఎటువంటి ఆధారము లేకుండానే చివరి క్లాస్ చేయించారు. ఇటువంటి హెల్దీ (ఆరోగ్యవంతులు) మరియు నషాలో వెల్దీ (సంపన్నులు). మరి మీరందరూ కూడా నిశ్చింత చక్రవర్తులుగా అయ్యారు కదా! శారీరక లెక్కాచారాలు ఉన్నప్పటికీ స్థితి సదా నిశ్చింత చక్రవర్తి.

బాప్‌దాదా ఈరోజు పిల్లలందరినీ ఇలా బ్రహ్మా సమానంగా చూడాలని ఆశిస్తున్నారు. కావున పరిశీలించుకోండి, శరీరం ఎలా ఉన్నాకానీ మనసు సదా నిశ్చింత చక్రవర్తిగా ఉండాలి. నోట్ చేసుకోండి, ఉదయం లేవగానే పరిశీలించుకోండి, సబ్‌కాన్షస్‌లో కూడా ఎటువంటి చింత ఉండకూడదు. మధ్య–మధ్యలో పరిశీలించుకుంటూ ఉండండి. మరి నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చేస్తారు కదా ఎందుకంటే పూర్తి కల్పంలో పిల్లలైన మీరు తప్ప ద్వికిరీటధారులుగా, నిశ్చింత చక్రవర్తులుగా మరెవ్వరూ అవ్వలేదు. మీ చిత్రాలలో సదా ద్వికిరీటాలు ఉంటాయి. ద్వాపరంలో అనేకమంది రాజులుగా అయ్యారు కానీ ద్వికిరీటధారులుగా మరియు స్వరాజ్యము పొందిన రాజులుగా మరెవ్వరూ అవ్వలేదు. ఈనాటి మీ టైటిల్ 'నిశ్చింత చక్రవర్తి', సదా గుర్తుంచుకోండి.

ఈరోజు కూడా చాలామంది వచ్చారు, పిల్లలందరినీ విశేషంగా బాప్‌దాదా కలవడానికి వచ్చారు. ఇక ఇప్పుడు ఫిర్యాదు అయితే చెయ్యరు కదా ఎందుకంటే పిల్లలంటే తండ్రికి ఎంత ప్రేమంటే పిల్లలు లేకుండా బాబా ఉండలేరు. మరి మీ టైటిల్‌ను అమృతవేళ నుండి రాత్రి వరకు గుర్తుంచుకోండి నేను ఎవరిని అని? నిశ్చింత చక్రవర్తి. అచ్ఛా.

వచ్చిన పిల్లలందరితో మిలనము జరుపుకున్నాము, బాబా కూడా సంతోషిస్తున్నారు మరియు పిల్లలు కూడా సంతోషిస్తున్నారు. కానీ మీ ఈ వరదానాన్ని ఎప్పుడూ మర్చిపోకండి. ఎలా ఉన్నా కానీ, శరీర లెక్కాచారాలు శరీరానికి తెలుసు, కానీ మనసు సదా నిశ్చింత చక్రవర్తిగా ఉండాలి. ఎటువంటి పేపర్(పరీక్ష) అయినా కానీ పేపర్ మరింత అనుభవిగా చేసి ఇంకా ముందుకు తీసుకువెళ్ళేది, భయపడద్దు. ఎప్పుడూ పేపర్‌ను చూసి భయపడద్దు. అచ్ఛా.

ఈరోజు గుజరాత్ టర్న్ జరుగుతుంది. గుజరాత్‌వారు కూడా బాప్‌దాదాకు ఇష్టమైనవారు. అన్ని జోన్లవారూ ఇష్టమే, కానీ టర్న్ గుజరాత్‌ది, చేయి ఇలా అనండి. చాలా మంచిది. ఏమేమి పురుషార్థము చేస్తున్నారన్నది బాబా సమాచారమంతా విన్నారు, పిల్లలు కూడా మంచిగా లెక్క చూపించారు. పిల్లలు ప్రతి ఒక్కరూ సదా బ్రహ్మా బాబా సమానంగా మాస్టర్ బ్రహ్మాగా అవ్వాలన్నదే బాప్‌దాదా ఆశిస్తున్నారు. ప్రతి జోన్‌వారు నిండు మనసుతో వస్తారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, ఇటువంటి పిల్లలు పూర్తి

కల్పంలో ఇప్పుడు సంగమంలోనే లభిస్తారు. సత్యయుగంలో కలిసి ఉన్నాకానీ ఇప్పుడు ఏ గుర్తింపుతో ఉన్నారో అక్కడ అది మారిపోతుంది.

నలువైపుల ఉన్న పిల్లలకు, నిమిత్తంగా గుజరాత్ ఉంది కానీ బాప్‌దాదా ఎదురుగా ఫారెన్‌వారు కూడా ఉన్నారు, చిన్న చిన్న గ్రామాలనుండి వచ్చిన పిల్లలు కూడా ఉన్నారు. పిల్లలు ఒక్కొక్కరికీ బాప్‌దాదా, ఇద్దరు తండ్రులు సదా ముందుకు వెళ్తూ ఉండండి, ముందుకు తీసుకువెళ్తూ ఉండండి, తమ రాజ్యాన్ని సమీపంగా తీసుకురండి, నలు వైపుల ఉన్న పిల్లలు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. సాకారంలో మీరు ఉన్నారు కానీ హృదయంలో నలువైపుల దేశవిదేశాలు, గ్రామాలలో ఉన్నవారు అందరూ బాబా హృదయంలో ఇమిడి ఉన్నారు. అచ్ఛా.

**రెండు వింగ్స్ వచ్చాయి, మెడికల్ వింగ్ మరియు సెక్యూరిటీ వింగ్:-** మెడికల్‌వారు ఇప్పుడు ఎటువంటి తయారీలు చేయించండి మరియు చేయండి అంటే అందరూ, బాప్‌దాదా చెప్పినట్లుగా నిశ్చింత చక్రవర్తులుగా కావాలి, చింత లేకపోతే అనారోగ్యం లేదు. కావున ఇటువంటి ప్లాన్‌ను ఆలోచించండి. ఇక్కడ కూర్చుని కూడా అందరూ సంతోషంగా ఉండాలి, సంతోషాన్ని పోగొట్టుకోకూడదు. ఇప్పుడు ఎటువంటి మందును కనుగొనండి అంటే కొంచెం తనువుతోగానీ మనసుతోగానీ అసంతోషంగా ఉంటే ఆ మందును తల్చుకోగానే సంతోషం కలగాలి. ఆ మందు ఏమిటి? 'నా బాబా'. కావున అందరి మనసులలో 'నా బాబా' అన్నది కూర్చోపెట్టండి అప్పుడు ఇది మందుగా అవుతుంది. అచ్ఛా. చాలా మంచిది. సేవ చేస్తున్నారు, చేస్తూ ఉండండి, విజయము మీకు తోడుగా ఉండనే ఉంది.

**సెక్యూరిటి వింగ్:-** సెక్యూరిటి వారు పురుషార్థం చేసి, కృషి అయితే చేస్తున్నారు, కానీ పురుషార్థం చేసి సహజంగా సఫలతను ఇచ్చే మందును అనగా మంత్రాన్ని కనుక్కోండి. రోజురోజుకూ దుఃఖమైతే పెరగనుంది, అలజడి అయితే జరగనుంది కానీ అలజడిలో కూడా స్వయాన్ని నిశ్చలంగా చేసుకోగలగాలి, అటువంటి సహజమైన విషయాన్ని కనుగొనండి. ఆ విషయము ఎదురుగా రాగానే మనసుకు సంతోషం కలగాలి అప్పుడు తనువు యొక్క అనారోగ్యం కూడా ఫీల్ అవ్వదు. ఇటువంటి సెక్యూరిటీతో కూడిన వైద్యాన్ని షార్ట్‌లో కనుగొనండి, బ్రాహ్మణులు వరదానాలు చదివి సంతోషించినట్లుగా ఇది ఆలోచించండి. ఎటువంటి వారైనా అధ్యయనం చెయ్యగానే పరివర్తన అయ్యేలా సొల్యూషన్ ఆలోచించండి. సెక్యూరిటీ కోసం చిన్న చిన్న సాధనాలు తయారు చెయ్యండి ఎందుకంటే సమయము ఇప్పుడు సున్నితంగా మారుతూ ఉంది, అటువంటి సమయంలో ఇటువంటివి ఉపయోగపడాలి.

మీరైతే ఎవరెడీగా ఉన్నారు కదా? ఎటువంటి సమయం వచ్చినా, ఎలాంటి సమయము వచ్చినా కానీ ఎవరెడీగా ఉండండి. బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మాకుమారీలు ప్రతి ఒక్కరూ ప్రతి సమయంలోనూ సదా సంతోషంగా ఉండాలి. బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మాకుమారీల సంతోషం మాయం కాకూడదు, ఇలా వీలవుతుందా? వీలవుతుంది అని అంటే చేతులెత్తండి. అచ్ఛా. బాప్‌దాదా అందరి చేతులు చూసారు, మీరు చేతులెత్తండి. సమయమైతే వస్తూ ఉంటుంది, బాప్‌దాదా రిజల్టును చూస్తారు, అందరూ చేతులెత్తారు కావున సమయం వచ్చినప్పుడు కూడా ఎవరెడీగా ఉండి నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. నిశ్చింతగా కూడా మరియు చక్రవర్తిగా కూడా ఉండాలి. చిన్న విషయాలు, పెద్ద విషయాలు వచ్చేదే ఉంది, కానీ బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మా కుమారీలకు ఏదీ పెద్ద విషయము కాదు, కల్పకల్పము చూసి ఉన్నారు. కల్పకల్పము పాస్ అయ్యారు. ఇటువంటి అనుభవిగా అయ్యి ఇప్పుడు కూడా ఒక ఆటలా పాస్ అయిపోతారు. ఇంతటి ధైర్యము ఉంది కదా! ధైర్యము ఉంది కదా! రెండు రెండు చేతులెత్తండి. వెనుకవారు ఎత్తుతున్నారు.

**డబుల్ విదేశీయులు:-** డబుల్ విదేశీయులకు తమ టైటిల్ గుర్తుంది కదా? మీరు ఎవరు? డబుల్ పురుషార్థి. మంచి ధైర్యాన్ని ఉంచడాన్ని బాప్‌దాదా చూసారు. మెజారిటీమంది సమయానికి పాస్ కూడా అవుతున్నారు. బాప్‌దాదా వద్దకు సమాచారము కూడా వస్తుంది మరియు మీకు నిమిత్తమైన దాదీ కూడా వినిపిస్తూ ఉంటారు. అందరిలో శక్తిని నింపుతూ ఉంటారు. అచ్ఛా. మీరు సదా ఒక్క విషయాన్ని గుర్తుంచుకోండి – మేము విజయులుగా అవ్వవలసిందే. ఎటువంటి పరిస్థితులైనా కానీ మా పేరు విజయులు. విజయము మా జీవితానికి ఆధారము. విజయము జరిగి ఉంది. అచ్ఛా. బాప్‌దాదా వద్దకు సమాచారము వస్తూ ఉంటుంది, విదేశీయుల రిజల్టు కూడా మంచిగా ఉంది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా.

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలతో మిలనము జరుపుకుంటున్నాము. అందరి మనసులలో బాబా, బాబా మరియు బాబా, ఈ అనుభవము బాబాకు కూడా కలుగుతుంది. కానీ శరీరము లెక్క శరీరానికి తెలుసు. ఇకపోతే మీ అందరూ మరియు బాప్‌దాదా ఏమి చూసారంటే బాప్‌దాదా స్మృతి మరింతగా వస్తూ ఉంది, ఎప్పుడు కలుస్తారు, ఎప్పుడు కలుస్తారు, ఎప్పుడు కలుస్తారు... ఇందులో మరుపు తక్కువగా ఉంది. కానీ సంగమ సమయము కలుసుకునే సమయము కాబట్టి కలుసుకుంటూ ఉంటాము.

***నలువైపుల ఉన్న పిల్లల ప్రియస్మృతులు చేరుకుంటూ ఉంటాయి, ఎంతగా పిల్లలు గుర్తు చేసుకుంటూ ఉంటారో అంతకంటే 100 రెట్లు ఎక్కువగా బాబా కూడా పిల్లలను గుర్తు చేస్తారు. ఎలా అయితే పిల్లలు సదా వాహ్ బాబా, వాహ్ బాబా అంటూ ఉంటారో అలాగే బాబా కూడా అన్ని వైపుల ఉన్న పిల్లలను వాహ్ పిల్లలు! వాహ్ పిల్లలు! అని అంటూ ఉంటారు మరియు సంకల్పంలో ప్రియస్మృతులను ఇస్తూ ఉంటారు. అచ్ఛా. ఇక మీదట డ్రామాలో ఏది ఉంటే అదే జరుగుతుంది.***

**మోహిని అక్కయ్య చాలా చాలా స్మృతులను పంపారు:-** మంచి స్మృతి మరియు లెక్కాచారాల సమాప్తము రెండూ చేసుకుంటున్నారు. బాప్‌దాదా కూడా శక్తి ఇస్తూ ఉంటారు. బాబా వద్దకు స్మృతి చేరుకుంటుంది.

**దాదీ జానకితో:-** (కౌగిలించుకున్నారు) ఒక్కరిని తీసుకుంటే అందరినీ దగ్గరకు తీసుకున్నట్లే. బాప్‌దాదా అయితే కలుస్తూ ఉంటారు. సంగమయుగము ఉన్నదే తండ్రి మరియు పిల్లలు కలుసుకోవడానికి, యుగమే ఇదైనప్పుడు కలుసుకుంటూ ఉంటాము.

(నిర్వైర్ అన్నయ్య కొంతమంది సోదరుల స్మృతులను అందించారు) ఎవరైతే స్మృతిని పంపారో వారికి పదమారెట్ల ప్రియస్మృతులు.

రుక్మిణి దాదీ కూడా స్మృతిని పంపారు, వారికి కూడా పదమారెట్ల ప్రియస్మృతులను తెలపండి.

(3-4 రోజులలో కొంతమంది సోదరసోదరీలకు ఆక్సిడెంట్లు జరిగాయి)

అందరికీ, ఎవరెవరికైతే కొంచెం అలజడి జరిగిందో వారికి స్మృతి అందించండి కానీ ఇక ముందు కోసం డ్రైవర్ ఎవరైతే ఉన్నారో వారికి విడిగా అర్థం చేయించండి. కొంచెం తొందరపడ్తారు, తొందరపడకూడదు. ముందుగా చేరుకోవాలి అని అనుకుంటారు, ముందే చేరుకుంటారు కానీ రిజల్టు ఏమిటి? కావున ముఖ్యంగా ఇప్పుడు డ్రైవర్లకు ప్రత్యేకంగా సూచనను ఇవ్వండి. మంచిది.

**గీతా భగవంతుడి గురించి:-** అహింస గురించి చేసింది బాగుంది, ఇందులో కొంతమంది కలుస్తారు, కొంతమంది హింసను ఒప్పుకోరు కూడా, అటువంటి వారిని దగ్గరకు తీసుకురండి అప్పుడు గీతా భగవంతుడు సహజంగానే నిరూపింపబడతాడు.

**ఓం శాంతి 12-12-12 మధువనం**

అబూ పావన భూమి నుండి 12-12-12 ప్రత్యేక దినం సందర్భంగా ప్రేమ నిండిన స్మృతులతో పాటు శక్తిశాలి శుభకామనలను స్వీకరించండి.

మీ అందరికీ తెలిసినట్లుగా, ఇక్కడ శాంతివన్‌లో బాబా ఒడిలో ఎంతో సౌకర్యంగా కూర్చుని ఉన్న మీరందరూ భారతదేశము మరియు సంపూర్ణ విశ్వము యొక్క ఆశలకు మెరుస్తూ ఉన్న సఫలతామూర్తులైన రత్నాలను గుర్తు చేసుకుంటున్నాము. ఈ పూర్తి చక్రంలో 12-12-12 అయిన ఈరోజు ఈ సమయము కల్పము తర్వాతనే మళ్ళీ వస్తుంది కానీ సంగమయుగములోని ప్రతిరోజూ విలువైనది మరియు మనందిరనీ సర్వ శక్తులతో సంపన్నంగా చేసేది అని మనందరికీ తెలుసు. ఇటువంటి సందర్భంలో మధురమైన లోతైన శాంతిలోకి వెళ్ళేందుకు సమయాన్ని కేటాయించండి మరియు త్యాగము, తపస్సు మరియు సేవతో గట్టి కోటను తయారు చెయ్యండి.

వరదాని ఆత్మలైన మనమందరమూ సదా సర్వశక్తిమంతుడైన పరమాత్ముని ఆధారము మరియు సహాయమును అనుభవం చేస్తూ ఉంటాము. ఇక శారీరక పేపర్లు మనముందుకు వచ్చినాకానీ, విశ్వపు పరిస్థితుల అనుసారంగా ఎటువంటి దృశ్యాలు కనిపించినా కానీ, అందులో బాప్‌దాదా నుండి పొందిన ఈశ్వరీయ గుణాలు, శక్తులు మరియు ప్రాప్తుల ఆధారంతో మనమందరమూ అచలమైన, నిశ్చలమైన స్థితిని అనుభవం చేసుకుంటూ ఉంటాము. విశ్వమంతటిలో వేలాది, లక్షలాది బ్రాహ్మణులు విస్తరించి ఉన్నారు, వారిందరి జీవిత ఆధారము-మధురమైన ప్రియమైన బాబా. మన బాబా కళ్యాణకారి, డ్రామాలో ప్రతి సీన్ కళ్యాణకారియే మరియు మనమందరమూ విశ్వ కళ్యాణకారులము. ఇంతకు మించి ఇంకేమి కావాలి!

ఇప్పుడు మనము సెలవుల సమయము మరియు సంవత్సర అంతిమంలోకి అడుగు పెడ్తున్నాము, అందరూ తీవ్ర పురుషార్థము చేస్తూ లోతైన దైవీ సంబంధము యొక్క ఆధారముతో ఎంతో మంచిగా సమయాన్ని గడపాలని మా శుభకామన.

ప్రేమ నిండిన బాప్‌దాదా స్మృతులతో,

**ఈశ్వరీయ సేవలో**

**బి.కె.జానకి**

31-12-12 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

# "ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతుష్టమణులుగా అయ్యి సంతుష్టత శక్తి ద్వారా సమస్యా ప్రూఫ్‌గా, సమాధాన స్వరూపులుగా అవ్వండి"

ఈరోజు బాప్‌దాదా తమ నలు వైపుల ఉన్న సంతుష్టమణులను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి లైట్ చాలా చక్కగా ప్రకాశిస్తుంది ఎందుకంటే సంతుష్టత శక్తి చాలా శ్రేష్ఠమైనది. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడకు ఇతర శక్తులు కూడా వచ్చేస్తాయి. సంతుష్టత శక్తి ఎటువంటి సమస్యనైనా సహజంగా సమాప్తం చెయ్యగలదు. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ అప్రాప్త శక్తి అంటూ ఉండదు. సంతుష్టత శక్తి ఎటువంటి వాతావరణమునైనా, ఎటువంటి పరిస్థితినైనా సహజంగా పరివర్తన చెయ్యగలదు. సంతుష్టత మాయ మరియు ప్రకృతిల అలజడులను పరివర్తన చేసేస్తుంది. కావున, 'నేను సంతుష్టమణిగా ఉన్నానా? ఎటువంటి మనుష్యాత్మ పరిస్థితినైనా పరివర్తన చేసి వాతావరణాన్ని పరివర్తన చెయ్యగలనా?' అని ప్రతి ఒక్కరూ పరిశీలించుకోండి.

బాప్‌దాదా కూడా ఈరోజు తమ సంతుష్టమణి ఆత్మలను చూసి చాలా సంతోషిస్తున్నారు. ఇక్కడ సేవలో, తోటివారిలో ఉన్న సంతుష్టత శక్తి వాతావరణాన్ని పరివర్తన చేసెయ్యడాన్ని బాప్‌దాదా చూసారు. మరి స్వయాన్ని ఇటువంటి సంతుష్టమణిగా అనుభవం చేసుకుంటున్నారా? ఎవరిలో అయితే స్వయంలో సంతుష్టత శక్తి ఉంది అని భావిస్తూ దానిని సమయానికి కార్యంలో వినియోగిస్తూ సఫలతను అనుభవం చేసుకుంటున్నాము అని భావిస్తున్నారో వారు చేతులెత్తండి. అచ్ఛా. చేతులు బాగా పైకి ఎత్తండి. చేతులైతే చాలా బాగా ఎత్తుతారు. బాప్‌దాదా కూడా అందరి చేతులను చూసి చాలా సంతోషిస్తారు. కానీ, మీ తోటివారిలో అలజడి కలిగినప్పుడు ఈ శక్తి పరివర్తన చేస్తుందా అని స్వయాన్ని పరిశీలించుకోండి. దాని రిజల్టుగా ముందు తమ తమ స్థానాలను శక్తిశాలిగా చేసేందులో సక్సెస్ (విజయవంతం) అయ్యారా?

బాప్‌దాదా ఏమి చూసారంటే కొన్ని స్థానాలలో ఇప్పటికీ సహనశక్తితో స్థానాలను సదా నిర్విఘ్నంగా చేసే ఆవశ్యకత యొక్క అవసరం ఉన్నది! ప్రతి ఒక్క స్థానము అనగా సేవాకేంద్రము, జోన్ నిర్విఘ్నంగా ఉన్న రిపోర్టును ఇవ్వండి అని బాప్‌దాదా కార్యమును ఇచ్చారు. గుర్తుందా? గుర్తుందా? ఆ లెక్కతో సమయపు ఆవశ్యకత అనుసారంగా ఇప్పుడు ప్రతి స్థానము నిర్విఘ్నంగా అయ్యే ఆవశ్యకత ఉంది. సేవాస్థనము కావచ్చు, ప్రవృత్తి కావచ్చు, ప్రతి స్థానము నిర్విఘ్నంగా, సంతుష్టత శక్తితో సంపన్నంగా అవ్వాలి. సమయపు వేగాన్ని చూస్తున్నారు. కావున సంతుష్ట శక్తిపై స్వయంలో కావచ్చు, సంగఠనలో కావచ్చు ఇప్పుడు అటెన్షన్ ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది.

బ్రహ్మా బాబా నలు వైపుల చుట్టి వస్తారు. సంపూర్ణంగా అవ్వడానికి అన్నిటికన్నా సహజ సాధనమేంటో తెలుసా? ఫాలో ఫాదర్. ఆది నుండి అంతిమం వరకు బ్రహ్మా బాబా తమ సంతుష్టత శక్తితో ప్రతి పరిస్థితిపై విజయాన్ని పొందారు. కావున బాప్‌దాదా ఈరోజు అందరికీ విశేషమైన సూచనను ఇస్తున్నారు, ప్రతి ఒక్కరూ సంతుష్టమణిగా అయ్యి సంతుష్టత శక్తిని విశేషంగా కార్యంలో వినియోగిస్తూ ఉండండి.

ఇప్పుడు నూతన సంవత్సరం రాబోతుంది, ఇందులో ప్రతి ఒక్కరూ ఇది పరిశీలించుకోండి – సంతుష్టత శక్తితో స్వయం కూడా సంతుష్టము, తోటివారు కూడా సంతుష్టము, బాప్‌దాదా కోరుకుంటున్న విధంగా సంతుష్టంగా ఉన్నానా? ఏ సమస్య అయినా సంతుష్టతతో సమాప్తమయిందా? ఎందుకంటే ప్రపంచంలో రోజురోజుకీ అసంతుష్టత పెరగనుంది, అందుకోసం స్వయాన్ని చూసుకోండి, నేను రోజంతా సంతుష్టమణిగా ఉన్నానా? ఇందుకు సహజమైన సాధనము – ఫాలో ఫాదర్ ఎందుకంటే ఈరోజుల్లో అసంతుష్టత పెరగవలసిందే.

ఇకపోతే బాప్‌దాదా పిల్లలందరికీ నూతన సంవత్సరం కోసం విశేషంగా అమృతవేళ సహజ వరదాన రూపంలో వరదానాలను ఇచ్చే ప్లాన్‌ను తయారు చేసుకున్నారు. క్రొత్త సంవత్సరంలో ఏమవుతుంది అని అందరూ అడుగుతారు కదా. దృఢ సంకల్పం ఉన్న వారికి విశేషంగా బాప్‌దాదా సహయోగము లభిస్తుంది, మరి క్రొత్త సంవత్సర బహుమతి సహజమైపోతుంది. అమృతవేళలో ఇచ్చే ఈ బహుమతి నచ్చిందా? నచ్చిందా! చేస్తూనే ఉన్నారు కానీ బాప్‌దాదా వైపునుండి విశేషంగా సహయోగము, స్నేహము, శక్తి ప్రాప్తిస్తాయి. సరేనా! సరేనా? ఎందుకంటే అందరిలో లగనము మంచిగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఏదో ఒకటి చెయ్యాలి అన్న లగనము బాగుంది కానీ మధ్యలో ఏదో ఒక పరిస్థితి వచ్చేస్తుంది, అందుకోసం ఈ సంవత్సరంలో సంతుష్టత శక్తిని విశేషంగా కార్యంలోకి తీసుకురండి. పరిశీలించుకుంటూ ఉండండి ముందుకు స్వతహాగానే సాగుతూ ఉంటారు. అచ్ఛా.

అందరూ అనేక స్థానాల నుండి వచ్చారు. నలువైపుల కూడా మధువనంలో లగనముతో గుర్తు చేస్తూ ఉంటారు. మరి మీరు ఏమవుతారు? సంతుష్టమణి. నచ్చిందా! సంతుష్టమణిగా అవ్వడం ఇష్టమయితే చేయి ఊపండి. ఒకవేళ ప్రతి ఒక్కరూ సంతుష్టంగా ఉంటే నలువైపుల ఏమి జరుగుతుంది? వాహ్ వాహ్! అన్న పాట మ్రోగుతుంది. మరి మీరందరూ ఎవరు? ఎవరు మీరు? అందరూ సంతుష్టమణులు! సంతుష్టమణులేనా లేక కొంచెం కొంచెమా? చెప్పండి, మేము అవ్వకపోతే ఇంకెవరు అవుతారు! బాప్‌దాదా

భ్రమణకు వెళ్ళినప్పుడు ఏమి చూడాలి? ప్రతి స్థానంలో సంతుష్టమణుల లైట్ ప్రకాశిస్తూ ఉండాలి ఎందుకంటే బాప్‌దాదా నలువైపులకు భ్రమణము చెయ్యడానికి ఎక్కువ సమయము పట్టదు. మరి ఈ సంవత్సరం నలువైపుల సంతుష్టమణుల లైట్ ఎంత ప్రకాశిస్తుంది అన్న రిజల్టును చూస్తాము.

ఈ సంవత్సరము స్వయంలో సమస్యా ప్రూఫ్, సమాధాన స్వరూపమును విశేషంగా రిజల్టులో చూడాలి. నలువైపుల ఉన్న పిల్లలు మెజారిటీ మనసుతో మధువనానికి చేరుకున్నారు. నలువైపుల ఉన్న పిల్లలు ఎంత లగనముతో మనసు ద్వారా మధువనానికి చేరుకున్నారో బాప్‌దాదా చూస్తున్నారు. మీరు సాకారంలో చేరుకున్నారు, నలువైపుల ఉన్న పిల్లలకు కూడా బాప్‌దాదా విశేషమైన ప్రియస్మృతులను ఇస్తున్నారు. మరియు విశేషంగా సంతుష్టత శక్తి యొక్క వరదానాన్ని నలువైపుల ఉన్న పిల్లలకు ఇస్తున్నారు. సంతుష్టంగా ఉండండి, సంతుష్టం చెయ్యండి మరియు సంతుష్టత శక్తితో విశ్వంలో కూడా సంతుష్టత వైబ్రేషన్లను వ్యాప్తి చెయ్యండి. అచ్ఛా. అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నట్లయితే రెండు-రెండు చేతులెత్తండి. బాప్‌దాదా కూడా పిల్లలను మధువనంలో చూసి సంతోషిస్తున్నారు. ఏమి జరిగినా కానీ, ఏదైనా చిన్న పెద్ద సమస్యలు వచ్చినా కానీ మీరు మధువనానికి చేరుకోండి, మనసుతో, తనవుతో కాదు మనసుతో. బాప్‌దాదా పిల్లల మనసులో ఎక్స్‌ట్రా సంతోష ఔషధాన్ని నింపుతారు. బాగుంది, మధుబనానికి రావడము అంటే పురుషార్థంలో అడుగులు ముందుకు వేయడము. ఇప్పుడు కూడా పరిశీలించుకోండి, మధువనానికి వచ్చారంటే ముందుకు వెళ్ళేందుకు స్వయం ఎంత సహయోగమును పొందారు? మధువనంలో సహజంగానే రోజంతా ఏమి గుర్తుంటుంది? బాబా, బాబా, బాబా... విన్నా బాబా విషయాలే, నడిచినా అది మధువన పావన స్థానంలో, తింటే బ్రహ్మా భోజనము, పవర్‌ఫుల్ ఎందుకంటే ఇక్కడ విశేషంగా డ్యూటీవారికి గుర్తు తెప్పించడం జరుగుతుంది కావున మధుబనానికి రావడము అంటే స్వయంలో జ్ఞానము, యోగము, ధారణ మరియు సేవలో అడుగును ముందుకు వెయ్యడము. మరి అందరూ మధువనం యొక్క ఈ లాభాన్ని పొందారా? లాభం పొందారా! లాభం పొందారా? ఎందుకంటే ఇక్కడైతే ఎటువంటి బాధ్యత లేదు. స్వయాన్ని ముందుకు తీసుకువెళ్ళే బాధ్యత ఉంది. అచ్ఛా.

**సేవ టర్న్ ఢిల్లీ, ఆగ్రా వారిది:-** ఢిల్లీవారు లేవండి. (అందరి చేతుల్లో కొవ్వొత్తులు ఉన్నాయి). ఢిల్లీవారు లైట్-మైట్ రూపులై వచ్చారు. హాల్‌లో మంచి శోభ వచ్చింది. అచ్ఛా. ఢిల్లీవారైతే రాజధానిని తయారు చెయ్యాల్సి ఉంది ఎందుకంటే అందరూ రాజ్యం చెయ్యవలసిందే కదా. సింహాసనంపై కూర్చోకపోయినా కానీ రాజ్యాధికారులుగా అయితే అవుతారు కదా. బాగుంది, ఢిల్లీవారికి సేవా ఉత్సాహం బాగుంది. ఇప్పుడు ఢిల్లీవారు నంబర్‌వన్ నిర్విఘ్న జోన్ యొక్క రిజల్టు ఇవ్వాలి. ఉత్సాహం బాగుంది కానీ ఇప్పుడు ఋజువు ఇవ్వాలి. ఢిల్లీవారు చేస్తారు కదా! చేతులెత్తండి ఎందుకంటే ఇప్పటివరకు బాప్‌దాదాకు ఏ జోన్ నుండి కూడా రిజల్టు రాలేదు. మరి ఇందులో కూడా ఢిల్లీ నంబర్‌వన్ తీసుకుంటుంది కదా. చెప్పండి టీచర్లు, చేతులెత్తండి. మరి తీసుకుంటారా? కొంచెం ఢీలాగా ఎత్తారు. సోదరులు ఎత్తారు. అచ్ఛా. భిన్న భిన్న స్థానాలలో కూర్చున్నారు. బాగుంది, సేవా ఉత్సాహము అన్ని జోన్‌లలో ఉండటాన్ని బాప్‌దాదా చూసారు మరియు ఈ సంవత్సరం నలువైపుల అందరూ తమ యథా శక్తి ప్రోగ్రాములు కూడా బాగా చేసారు. సేవ యొక్క ఉల్లాస ఉత్సాహాలు నలువైపుల ఉన్నాయి. ఈ సేవా ఉత్సాహాన్ని పెంచుకుంటూ వెళ్తే ఏమవుతుంది? భారతదేశము మహాన్‌గా అయిపోతుంది. అచ్ఛా. ఢిల్లీవారికి అభినందనలు.

**డబుల్ విదేశీయులు:-** చేతులెత్తండి. చాలా బాగుంది. మధువనం యొక్క లాభాన్ని విదేశీయులు మంచిగా పొందడాన్ని బాప్‌దాదా చూసారు. రిట్రీట్ చేసుకున్నా, ప్రోగ్రాము చేసుకున్నా కానీ సంగఠనలో పరస్పరం లభించిన సహకారం మరియు ధైర్యానికి రిజల్టు మంచిగా ఉంది అందుకే బాప్‌దాదా డబుల్ విదేశీయులకు 100సార్లు లాభాన్ని పొందినంత అభినందనలు తెలుపుతున్నారు. డబుల్ విదేశీయులకు బాప్‌దాదా ఏ టైటిల్‌ను ఇచ్చారు? డబుల్ పురుషార్థి. డబుల్ ఫారెనర్ కాదు, డబుల్ పురుషార్థి. ఎప్పుడైనా ఎవరైనా డబుల్ అంటే డబుల్ ఫారెనర్స్ మాత్రమే కాదు, డబుల్ పురుషార్థులము కూడా అని చెప్పండి. మరియు స్వయాన్ని పరిశీలించుకోండి. అటెన్షన్ ఉంది, అది బాప్‌దాదాకు తెలుసు, విశేషమైన అటెన్షన్‌ను ఇప్పించడం కూడా జరుగుతుంది అందుకే బాప్‌దాదాకు మంచిగా అనిపిస్తుంది. ఆలస్యంగా వచ్చినాకానీ పురుషార్థంలో వెనుక లేరు. ముందుకు వెళ్తున్నారు మరియు ముందుకు వెళ్తూ ఉంటారు. ఇది కూడా బాప్‌దాదా చూస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఇందుకు చప్పట్లు కొట్టండి.

**జ్యూరిస్ట్ మరియు ఐ.టి. వారి మీటింగ్:-** బాప్‌దాదా ముందు కూడా చెప్పి ఉన్నారు, అన్ని వర్గాలవారు సేవ మంచిగా చేస్తున్నారు. జ్యూరిస్టు అయినా మరింకేదైనా కావచ్చు, కానీ ఎప్పటినుండైతే వర్గాలు తయారయ్యాయో, బాధ్యత లభించిందో, బాధ్యతలు వేరువేరుగా లభించిన కారణంగా పురుషార్థం కూడా బాగా చేస్తున్నారు మరియు ప్రోగ్రాముల గురించి కూడా బాప్‌దాదా వింటూ ఉన్నారు. ప్రతి వర్గంవారు చేసే ప్రోగ్రామ్ రిజల్టు కూడా బాగా వస్తుంది. అలాగే జ్యూరిస్టుల సేవ కూడా బాగా జరుగుతుంది. ప్రతి ఒక్కరి అటెన్షన్ సేవ వైపు మంచిగా ఉంది, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఏదో చెయ్యాలి-ఏదో చెయ్యాలి అని అనుకుంటూ చేస్తున్నారు కూడా. జూరిస్టు సేవ కూడా అనేక స్థానాలలో జరుగుతుంది, జరుగుతూ ఉంటుంది. చాలా మంచిది. అచ్ఛా.

ఇప్పుడు సేవకోసమైతే బాప్‌దాదా అందరికీ అభినందనలు తెలిపారు, ఏ వర్గం వారైనా కావచ్చు. ఇప్పుడు బాప్‌దాదా ప్రతి ఒక్కరి పురుషార్థంలో ప్రోగ్రెస్ చూడాలనుకుంటున్నారు. అందుకోసం బాప్‌దాదా వినిపించి ఉన్నట్లుగా ప్రతి జోన్‌వారు తమ జోన్‌ను నిర్విఘ్నంగా తయారు చెయ్యండి. ఇప్పుడు ఈ రిజల్టు రాలేదు. కేవలం తమ సెంటరు కాదు, జోన్ నిర్విఘ్నంగా అవ్వాలి. ప్రతి జోన్‌లోనూ ఎవ్వరూ పురుషార్థంలో బలహీనంగా ఉండకుండా ఉండేట్లుగా ప్లాన్‌ను తయారు చెయ్యండి. ఇప్పుడు ఎలా అయితే కలిసి ఉన్నారో అలా పురుషార్థంలో కూడా ఎంతో మంచి సహచరులుగా అయ్యి నడుచుకోండి ఎందుకంటే మీరు నిర్విఘ్నంగా అయితే ఆ వాతావరణం విశ్వంలో వ్యాపిస్తుంది. పూర్తి విశ్వము పరివర్తన అవుతుంది. అచ్ఛా.

నలువైపుల ఉన్నవారికి బాప్‌దాదా ప్రియస్మృతులనైతే ఇచ్చేసారు కానీ ఈ సంవత్సరంలో పురుషార్థంలో నలు వైపుల అందరూ నంబర్‌వన్‌గా అవ్వాలి, అలా అందరూ పరస్పరం సహయోగిగా అయ్యి ఇటువంటి రిజల్టును తీసుకురండి. ఏ జోన్ చూసినా కానీ నంబర్‌వన్ అవ్వాలి. ఇది వీలవుతుందా? వీలవుతుందా? దాదీలు వినిపించండి, వీలవుతుందా? చెప్పండి, వీలవుతుందా? (మేము చెయ్యకపోతే ఇంకెవరు చేస్తారు, మేమే కదా చేస్తాము) చేతులెత్తండి, డబుల్ పురుషార్థీలుగా అవుతాము! ఎక్కడనుండి ఎవరు వింటున్నా కానీ, చూస్తున్నా కానీ అందరూ ఈ సంకల్పం చెయ్యండి – చెయ్యాల్సిందే. ధైర్యవంతులైతే, 'బాబా, ఇదేమంత పెద్ద విషయము, జరిగే ఉంది' అని అంటారు. (పవర్ ఆఫ్ ఫ్యూచర్ సేవ కూడా నిజార్ అన్నయ్య మరియు వారి పార్టీ బాగా చేస్తున్నారు) భారతదేశము కూడా చేస్తుంది, ఫారెన్ కూడా చేస్తుంది. ఉల్లాసము అందరికీ ఉంది కానీ 'నిర్విఘ్నము' అన్న రిపోర్టు రావాలి, ప్రతి జోన్ నిర్విఘ్నము, నంబర్‌వన్ పురుషార్థీలు ఎందుకంటే మీ వైబ్రేషన్ ప్రపంచంవరకు వెళ్ళాలి. మీరు పురుషార్థంలో ఒకవేళ ముందుకు వెళ్తే ఆ వైబ్రేషన్లు ప్రపంచంలోని దుఃఖిత ప్రజల వరకు చేరుకుంటాయి. ఈరోజుల్లో దుఃఖము ఎంత పెరుగుతుంది! అతి దుఃఖాన్ని తీసుకువచ్చే కారణాలు తయారువుతున్నాయి. అచ్ఛా –

అందరికీ స్మృతి, వచ్చే సంవత్సరం ఏమి చెయ్యాలి? మరి ఇటువంటి పురుషార్థము చేసి ముందుకు సాగండి మరియు ముందుకు తీసుకువెళ్ళండి. అచ్ఛా.

(ఈశ్వరీయ సేవ కోసం ఏదైనా క్రొత్త ప్లాను) అది చెప్తాము, సరేనా. బాగుంది. అచ్ఛా.

**దాదీలతో:–** (ఈసారి టీచర్ల సంగఠనలో కూడా సంగఠనను ఎలా పవర్‌ఫుల్‌గా చెయ్యాలి అన్న చర్చ జరిగింది)

**మోహిని అక్కయ్యతో:–** ఇప్పుడు కూడా వీరి పాత్ర ఉంది మరియు సహయోగము కూడా ఉంది. ఇప్పుడు మంచిగా ఉన్నారా? మంచిగా అయిపోతారు. ఏమీ చింతించకండి, మంచిగా అయిపోతుంది. కొంచెం మధ్యలో అవుతుంది కదా. ఇప్పుడు సరైన డైరెక్షన్ లభించింది కాబట్టి మంచిగా అయిపోతారు. సంతోషంగా ఉన్నారు కదా. కొంచెం అలజడి జరిగింది అందుకే జరుగుతుంది, మంచిగా అయిపోతుంది. రోగం పెరిగింది కదా అప్పుడు కొంచెం అటూ ఇటూ అవుతుంది. ఇప్పుడు నిరంతరం ఒక్కొక్కటి సరి చేసుకుంటూ వెళ్ళండి, అంతే, అయిపోతుంది. అయినా కానీ బాగున్నారు. తయారైతే అప్పుడిక పరిగెడ్తారు. (రేపు వీరి జన్మదినము, 72 సంత్సరాలు)

**ముగ్గురు అన్నయ్యలు:–** మధువనం సదా నిర్విఘ్నంగా అవ్వడానికి ముగ్గురూ కలిసి ప్రోగ్రామును తయారు చెయ్యండి. అందరూ సంతుష్టంగా కూడా ఉండాలి, త్యాగిగా కూడా ఉండాలి, సంతుష్టంగా కూడా ఉండాలి, రెండూ ఉండాలి. శ్రద్ధ వహిస్తున్నారు, మరింత ఇస్తూ ఉండండి. ముగ్గురూ కలిసి పరస్పరంలో సంప్రదించుకుని ఒక్క ఆలోచన కలవారిగా అవ్వండి. ముగ్గురిలో ఒకే అల ఉండాలి. ఆలోచనలు భిన్న భిన్నంగా ఉంటాయి, కానీ ఆలోచనలను కూడా కలుపుకోవలసి ఉంటుంది. ముగ్గురిదీ ఒకే ఆలోచన ఉండాలి, ఒకరికొకరు కలుసుకుని ఒకే విధమైన సంకల్పము చెయ్యండి. బాగుంది. ఎలా అయితే సోదరీలు పరస్పరం కలుసుకుంటారో అలాగే సోదరులు కూడా ఏకమతంతో ఉండాలి. ఎవరి ఆలోచన ఏమిటో తెలుసుకోండి కానీ ఒకటిగా నడుచుకోండి.

### బాప్‌దాదా పిల్లలందరికీ నూతన సంవత్సరం 2013కు శుభాకాంక్షలను ఇచ్చారు:

నలువైపుల ఉన్న పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరంలో ఏదో ఒక నవీనతను స్వయంలో తీసుకురావాలి. ఇప్పటివరకు ఏదైతే పరివర్తన చేసుకోలేదో, కష్టమనిపిస్తుందో అది ఈ నూతన సంవత్సరంలో చేసి సమాచారాన్ని వ్రాయండి. స్వయాన్ని నిర్విఘ్నంగా చేసుకుని ఇతరులను కూడా నిర్విఘ్నులుగా చెయ్యడంలో సహయోగులుగా అవ్వండి. సంతుష్టమణులందరూ మెరుస్తూ ఉండాలి, అలా బాప్‌దాదా చూడాలని ఆశిస్తున్నారు.

అచ్ఛా – నలువైపుల ఉన్న పిల్లలకు చాలా–చాలా–చాలా ప్రియస్మృతులు మరియు పరివర్తన జరుపుకుంటున్నందుకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.